RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 07.11.2024 | సంపుటి : 11 సంచిక : 116 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

# రిపబ్లికన్ల ఘనవిజయం

## 131 ఏళ్ల చరిత్ర తిరగరాసిన ట్రంప్

## రెండోసారి అమెరికా అధ్యక్షపీఠం కైవసం

- ప్రత్యర్థి కమలా హ్యారిస్‌పై భారీమెజార్టీతో గెలుపు
- నాలుగేళ్ల విరామం తరవాత మళ్లీ వైట్‌హౌజ్‌కు రాక
- డోనాల్డ్ ట్రంప్‌కు కలిసి వచ్చిన బైడెన్ వైఫల్యాలు
- అగ్రరాజ్య ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు
- ఏకంగా ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నిక

**న్యూయార్క్(జనంసాక్షి):** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికయ్యారు. ఎన్నికల పోరులో ఎదురీది విజయం సాధించారు. అమెనికన్లను ఆకట్టుకుని విజేతగా నిలిచారు. అమెరికాలోని పత్రికలు జరిపిన సర్వేలన్నీ ఆయనకు వ్యతిరేకమని తేల్చినా.. ప్రజలు మాత్రం అండగా నిలిచారు. కొంత విరామంతో ఒక అభ్యర్థి అమెరికా అధ్యక్ష స్థానంపై తిరిగి కూర్చోవడం 131 ఏళ్ల తర్వాత ఇదే తొలి సారి కావడం విశేషం. అంతేకాదు.. ఎన్నికలకు ముందు కోర్టు కేసులు ఇబ్బంది పెట్టినా ఏమాత్రం వెనక్కి తగ్గకుండా చివరి వరకూ పోరాడారు. 2016 నాటి ఫలితాలకు భిన్నంగా ఈసారి పాపులర్ ఓటు కూడా ట్రంప్‌నకే లభించింది. ఆయనకు దాదాపు 51 శాతానికి పైగా ఓట్లు లభించగా.. ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ 47 శాతం వద్దే ఆగిపోయారు. సంప్రదాయ రిపబ్లికన్ రాష్ట్రాలను నిలబెట్టుకోవడంతో పాటు.. గంపగుత్తగా స్వింగ్ స్టేట్స్ ఏడింటా ట్రంప్ హవా నడిచింది. ముఖ్యంగా

మిగతా 2లో..

ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు 2లో

- అమెరికాతో బంధం మరింత బలోపేతం కానుందని ఆశాభావం
- అమెరికాతో కలసి పనిచేస్తూనే ఉంటాం
- ట్రంప్ విజయంపై చైనా స్పందన
- పెద్దగా స్పందించని రష్యా

ఉపాధ్యక్షుడిగా వాన్స్ ప్రకటించిన ట్రంప్ 2లో

# సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే

## దేశ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

## నైపుణ్య శిక్షణ అందించేందుకు స్కిల్స్‌వర్సిటీ

## విద్యార్థులతో ముఖాముఖిలో ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్(జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు స్కిల్స్ కూడా అవసరమని అన్నారు. అందుకే యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ పెట్టమాని అన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా నాణ్యమైన భోజనం కోసం డైట్ ఛార్జీలు పెంచామని అన్నారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరికి విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అందుకే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. 21వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు చెప్పుకొచ్చారు. 11,062 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. దేశ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులకు సూచిం చారు. సామాజిక న్యాయం అందించేందుకు ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహిస్తోందని.. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు.

మిగతా 2లో..

### గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటి

10లో

కులగణనలో

# నో కాస్ట్.. నో రిలీజియన్‌కు ప్రత్యేక కాలమ్

## ప్రభుత్వానికి హైకోర్టు సూచన

**హైదరాబాద్(జనంసాక్షి):** సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా వినియోగించే ఫారాల్లో కులం, మతం వెల్లడించని వారి వివరాల నమోదుకు ఎస్‌సీ, ఎస్‌ఆర్ (నో కాస్ట్, నో రిలిజియన్) కాలమ్‌లను పెట్టాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని పరిశీలించాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రాజ్యాంగంలోని అధికరణ 25(1) ప్రకారం మనస్సాక్షికి నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛ ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని పిటిషనర్ విజ్ఞప్తిని పరిశీలించి, చట్టప్రకారం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఏం నిర్ణయం తీసుకున్నారో పిటిషనర్‌కు సమాచారం అందించాలంది. కులం, మతం వెల్లడించని వారి వివరాలను ప్రత్యేకంగా సేకరించడానికి ఉన్న

మిగతా 2లో..

# విద్యాధికులే సైబర్ ఉచ్చులో పడుతున్నారు

### ఏడాదిలో సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయి

### సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్‌లో సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్(జనంసాక్షి):** ఈ ఏడాది సైబర్ నేరాలు 24 శాతం పెరిగాయని హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. రాష్ట్రంలో 36 రకాల సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులే నేరస్థుల ఉచ్చులో చిక్కుకుని మోసపోతున్నారన్నారు. ఇటీవలే 28 మంది సైబర్ నేరగాళ్లను రాజస్థాన్‌లో అరెస్టు చేశారని గుర్తుచేశారు. వారంతా దేశ వ్యాప్తంగా 243 కేసుల్లో నిందితులుగా ఉన్నారని చెప్పారు.. 28 కేసులు తెలంగాణలోనే ఉన్నాయన్నారు. సుదూర ప్రాంతాల్లో కూర్చుని సైబర్ నేరస్థులు నేరాలకు పాల్పడుతున్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి వారిని అరెస్టు చేయడం సవాళ్లతో కూడుకున్న పని. అరెస్టు చేయడానికి వెళ్లిన

మిగతా 2లో..

# నోటీసు లేకుండా ఇళ్లు కూల్చే అధికారం ఎవరిచ్చారు?

## యూపీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం

## రూ.25లక్షల నష్టపరిహారం చెల్లించాలి ఆదేశాలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటిని కూల్చివేయడమేంటని సంబంధిత అధికారులను ప్రశ్నించింది. బాధితుడికి రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. 2019లో రోడ్డు విస్తరణలో భాగంగా మహారాజ్‌గంజ్ నివాసి మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఇంటిని ఖాళీ చేయమంటూ అతడికి ఎలాంటి నోటీసులను పంపించకుండానే ఈ చర్యలకు ఉపక్రమించారు. తనకు న్యాయం చేయమని కోరుతూ బాధితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. నాడు దాఖలైన పిటిషన్‌పై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం

విచారణ చేపట్టింది. అధికారుల చర్యపై ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు ఇవ్వకుండా సౌండ్ స్పీకర్ ద్వారా ఇంటిని ఖాళీ చేయమని చెప్పడం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. అధికారుల చర్య

మిగతా 2లో..

### ఎల్ఎంవీ లైసెన్స్‌తో కమర్షియల్ వాహనాలు నడపొచ్చు

త్రిసభ్య ధర్మాసనం తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు వార్త 2లో

# రాష్ట్రంలో వచ్చేది మళ్లీ మా ప్రభుత్వమే

### అధికారులు ఆడించినట్లు ఆడితే చర్యలు : కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** ఈ ప్రభుత్వం అశాశ్వతం.. మేమే శాశ్వతం..మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే.. అధికారులు ఒళ్లు ద్దర పెట్టుకుని పని చేయాలి. సిఎం రేవంత్ పదవి ఊడడం ఖాయం. ఆయన ఆడించినట్లు ఆడితే తరవాత మూల్యం చెల్లంఇచుకోక తప్పదు.. అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆడించినట్లు ఆడితే ఉన్నతాధికారుల ఉద్యోగాలు ఊడగొడుతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హెచ్చరించారు. తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, సీఎం రేవంత్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,మెగా కృష్ణారెడ్డిలు తెలంగాణను దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.. నీటి ప్రాజక్టుల పేరుతో ముఖ్యమంత్రి భారీ స్కాంలకు తెర తీశారని, మంత్రి పొంగులేటి

మిగతా 2లో..

# హైడ్రాపై బ్యాంకర్లు ఆందోళన చెందొద్దు

## స్వయం సహాయక సంఘాలకు రుణాలు పెంచాలి

## బ్యాంకర్లతో భేటీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్(జనంసాక్షి):** బ్యాంకర్లు హైడ్రా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. హైడ్రా భవనాల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం ప్రజా భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలు పరిశీలించి నిర్మాణాలకు అనుమతులు ఇస్తాయని, ఏ ప్రభుత్వమైనా వీటిని కొనసాగిస్తాయని వివరించారు. హైడ్రా సెక్యూరిటీ, ట్రాఫిక్ నియంత్రణ, అక్రమార్కులు పార్కులు, సంస్థలు ఆక్రమించుకోకుండా చూస్తుందని తెలిపారు. ప్రభుత్వంలోని కొన్ని శాఖలకు బ్యాంకింగ్ రంగం ద్వారా చేయూతను అందించాలని ఉద్దేశంతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనేదే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వెనుక ఉన్న ఉద్దేశమన్నారు. స్వయం సహాయక

మిగతా 2లో..

# విపక్షాల దుష్ప్రచారాలు నమ్మొద్దు

- కులగణన సర్వేతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది
- జీహెచ్ఎంసీలో ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన తెలంగాణ వ్యాప్తంగా ప్రారంభమైంది. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేను ప్రారంభించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారుకానున్నాయి. కుల గణన అనంతరం పంచాయితీ ఎన్నికలకు వెళ్లే ఆలోచనలో రేవంత్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ఉదయం జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి ప్రారంభించారు. ఎన్యుమరేటర్లకు సర్వే కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

### జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో ఆర్టికల్ 370పై తీర్మానం

ఆమోదించిన సభ్యులు

వార్త 2లో

# గండిపేట, హిమాయత్ సాగర్‌లకు గోదావరి జలాల తరలింపు

### కేశవాపూర్ రిజర్వాయర్ టెండర్ రద్దు .. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**హైదరాబాద్(జనంసాక్షి):** గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ. 2 వేల

మిగతా 2లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07.11.2024

## సిఎం సహాయనిధికి అపెక్స్ బ్యాంకు కోటిన్నర విరాళం

**కొడుకు వివాహానికి ఆహ్వానించిన కాసాని జ్ఞానేశ్వర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ పాలకవర్గం ముఖ్యమంత్రి సహాయనిధికి కోటిన్నర(రూ.1,51,01,116 ) విరాళం అందించింది. బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లను టీజీ కాబ్ పాలవర్గం సభ్యులు కలిశారు. ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సీఎంను కలిసిన వారిలో ఎం రవీందర్ రావు, వైస్ చైర్మన్ కే. సత్తయ్య, పలువులు డైరెక్టర్లు ఉన్నారు. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత కాసాని జ్ఞానేశ్వర్ కుటుంబసమేతంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి ఆహ్వానించారు.

## బాలల హక్కులు పరిరక్షణ పోస్టర్‌ను ఆవిష్కరించిన 'ఉప్పల'

**హైదరాబాద్(జనంసాక్షి):** ఫ్రైడ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆధ్వర్యంలో బాలల హక్కులు పరిరక్షణ పోస్టర్‌ను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆవిష్కరించి మాట్లాడుతూ చిన్నారులు ఎదగడానికి వారికి హక్కులు ఎంతో ముఖ్యమైనవి అని చదువు,స్వేచ్ఛ,భావ వ్యక్తీకరణ హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలి అని,వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి అని ఆయన అన్నారు.డ్రగ్స్, గంజాయి, కొకైన్ లాంటి మత్తు పదార్థాల మూలంగా యువత భవిష్యత్ అంధకారం అవుతుందని, అందరం కలిసి యువతను కాపాడుకుందాం అని ఆయన అన్నారు.యువతకు విచ్చలవిడిగా మద్యం అలవాటు, మద్యం మత్తులో ఉన్న యువత గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు అలవాటు, చదువు, సంస్కారం కోల్పోవడం, ఇలాంటి దుర్ఘటనలు కావడం మనం మన సమాజాన్ని ఒక హీన సమాజం గా చేస్తున్నాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సేవ అధ్యక్షుడు చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు అండగా 'ఉప్పల'

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కిభగవతి భగవాన్ ఆలయంలో పేదంటి ఇద్దరు ఆడపిల్లల పెళ్లిల కోసం ఉప్పల శ్రీనివాస్ గుప్త అందజేసిన పుస్తె,మట్టేలను లను గుర్రాల సుజాత స్వామి ల కుమార్తె కళ్యాణికి,లింగంపల్లి పుష్ప శివకుమార్ ల కుమార్తె శివాని లకు ఆలయ దాసాజీ ప్రణయజి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల కుటుంబ సభ్యులు వారి పెళ్లిళ్ల కోసం పుస్తే,మట్టేలు కావాలని అడగడంతో ఈ విషయాన్ని ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు తెలియజేయడంతో వెంటనే స్పందించి పుస్తే,మట్టేలను అందజేయడం జరిగిందని అన్నారు.ఇప్పటివరకు 7000 మంది ఆడపిల్లల పెళ్లిలకు పుస్తె,మట్టేలను అందజేయడం సాధారణ విషయం కాదన్నారు. ఆలయ దాసాజీ ప్రణయజి,కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు భాస్కర్ గుప్త లు పాల్గొన్నారు.

## నో కాస్ట్.. నో రిలిజియన్‌కు ప్రత్యేక కాలమ్

ఇబ్బందులేమిటో తెలియజేయాలంటూ సాధారణ పరిపాలన, సామాజిక సంక్షేమ, వెనుకబడినవర్గాల సంక్షేమ శాఖల ముఖ్యకార్యదర్శులకు, బీసీ కమిషన్‌లకు నోటీసులు జారీ చేసింది. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర కుటుంబ) సర్వేలో కులం, మతం వివరాలు వెల్లడించవద్దనుకునేవారి వివరాల సేకరణకు ప్రత్యేక కాలమ్ పెట్టాలంటూ ఇచ్చిన వినతిపత్రాలను పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ కుల నిర్మూలన సంఘం ప్రధాన కార్యదర్శి డీఎల్ కృష్ణతో పాటు మహమ్మద్ వహీద్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సూరేపల్లి నంద మంగళవారం విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది డి.సురేష్‌కుమార్ వాదనలు వినిపిస్తూ కులం, మతం వివరాలను వెల్లడించనివారి వివరాల సేకరణకు ప్రత్యేక కాలమ్ పెట్టాలంటూ గత నెల 29న, ఈ నెల 1న అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి ఇటీవల ఇదే హైకోర్టు డివిజన్ బెంచ్ విచారణ చేపట్టిందన్నారు.కులం, మతం వివరాలు తప్పనిసరిగా వెల్లడించాల్సిన అవసరం లేదని జనాభా గణాంక కమిషన్ చెప్పిందని.. కులం, మతం వద్దనుకునేవారి గణాంకాలు స్పష్టంగా లేనందువల్ల ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని డివిజన్ బెంచ్ పేర్కొందని తెలిపారు. కులం, మతం వెల్లడించనివారి పిల్లలకు పాఠశాలల్లో ప్రవేశాలు నిరాకరించరాదంటూ గతంలో ఇదే హైకోర్టు తీర్పు వెలువరించిందన్నారు.

## గండిపేట, హిమాయత్ సాగర్‌లకు గోదావరి జలాల తరలింపు

కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు.

## విపక్షాల దుష్ప్రచారాలు నమ్మొద్దు

మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని.. 150 ఇండ్లకు ఒక ఎన్యుమరెటర్ సర్వే వివరాలు తీసుకుంటున్నారని తెలిపారు. మొదటి మూడు రోజులు ఇండ్లకు స్టిక్కెర్ అంటిస్తారన్నారు. ఆ తర్వాత ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ సర్వేకు ప్రజలంతా సహకరించాలని కోరారు. రాష్ట్రవ్యప్తంగా కోటి 17 లక్షల 44 వేల ఇళ్లు ఉన్నాయని.. సర్వే కోసం 87 వేల 900 ఎన్యుమరెటర్లు నియమించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 28 లక్షల ఇండ్లు ఉండగా 19 వేలకుపైగా ఎన్యుమరేటర్లు నియమించామని తెలిపారు. ఈ సర్వే ద్వారా వచ్చే డేటాతో అన్ని వర్గాల వారికి భవిష్యత్‌లో న్యాయం జరిగేలా చేస్తామన్నారు.

# రిపబ్లికన్ల ఘన విజయం

అమెరికాలో ద్రవ్యోల్బణం, ఉద్యోగాలు, వేతనాలు, అక్రమ చొరబాట్లు వంటి అంశాలు ఈ ఎన్నికల్లో తిరుగులేని విధంగా ప్రభావాన్ని చూపాయి.అరబ్, ముస్లింలు అధికంగా ఉన్న జార్జియాలో ఈసారి మొదటి నుంచి కమలా హారిస్ వెనుకంజ లోనే ఉన్నారు. గతంలో ఇక్కడ బైడెన్ హవా నడిచింది. కానీ, గాజా యుద్ధం విషయంలో డెమోక్రాట్ల వైఖరిపై వీరు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరిని బుజ్జగించేందుకు కమలా హారిస్ ప్రచారం చివరిలో కూడా తాను గాజాలో శాంతిని నెలకొల్పేందుకు వీలైనంతగా యత్నిస్తానని హామీ ఇచ్చారు. అదేమీ పెద్దగా ఫలితం చూపలేదు. మరో వైపు ట్రంప్ తాను అధికారంలోకి వస్తే వారం రోజుల్లో యుద్దాన్ని ఆపేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఆయన హయాంలో అఫ్గాన్ యుద్దాన్ని ఆపడం, మరే కొత్త యుద్ధంలోనూ అమెరికా తలదూర్చకుండా ఉండటం కూడా సానుకూలంగా మారింది. ట్రంప్ మద్దతుదారులు వలస అంశానికే అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఈ విషయాన్ని ఏపీ ఓట్ కాస్ట్ ప్రజాభిప్రాయ సేకరణ కూడా వెల్లడించింది. వాస్తవానికి ఉత్తర అమెరికాలో అక్రమ వలసదారులు పెద్ద సమస్యగా మారారు. ఈ విషయాన్ని ట్రంప్ బలంగా వాడుకొన్నారు. జార్జియాలోని ప్రచారంలో మాట్లాడుతూ ఏకంగా 1798 నాటి ఎలియన్ ఎనిమీస్ యాక్ట్‌ను తాను మళ్లీ తెరపైకి తెస్తానని హామీ ఇచ్చారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్, జర్మనీ, ఇటలీ వాసులను కట్టడి చేయడానికి దీనిని వాడేవారు. దీని ప్రకారం అక్రమ వలసదారులు అమెరికన్లను హత్య చేస్తే .. వారికి మరణదండన విధిస్తారు. ట్రంప్ విదేశాంగ విధానంలో యుద్దాలకు పెద్దగా ప్రాధాన్యం లేకపోవడం ఓటర్లను ఆకర్షించిన అంశం. ఇప్పటికే ఉక్రెయిన్, గాజా యుద్దాల్లో ఆ దేశం పాత్ర ఎక్కువగానే ఉంది. ముఖ్యంగా కీవ్‌ను కాపాడేందుకు బిలియన్ల డాలర్ల సొమ్ము ఇవ్వడం సగటు అమెరికా వాసికి నచ్చలేదు. ట్రంప్ అధికారంలో ఉంటే రష్యాతో సరిగ్గా డీల్ చేసేవారని స్వింగ్ స్టేట్స్‌లో నిర్వహించిన సర్వేల్లో ఓటర్లు అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో బైడెన్ అత్యంత బలహీనంగా కనిపించారు. మరోవైపు గతంలో ఏ నిర్ణయాన్ని అయినా రెండో ఆలోచన లేకుండా స్థిరంగా తీసుకోవడం ట్రంప్‌నకు స్ట్రాంగ్ మ్యాన్ ఇమేజ్ తీసుకొచ్చింది. ట్రంప్‌ను విజయతీరాలకు చేర్చిన బలమైన అంశాల్లో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ కూడా ఒకటి. 2020లో బైడెన్ అధికారం చేపట్టాక తీసుకొన్న నిర్ణయాలతో అమెరికా చాలా కాలం ద్రవ్యోల్బణం కారణంగా ధరల పెరుగుదలతో అవస్థపడింది. అప్పట్లో బైడెనామిక్స్ అంటూ డెమోక్రాట్ల విధానాలను హేళన చేసే పరిస్థితి తలెత్తింది. బైడెన్ పాలసీల కారణంగా తాము అవస్థలు పడ్డామని చాలా మంది ఓటర్లు వెల్లడించారు. ట్రంప్‌నకు అమెరికాలోని గ్రామీణ ఓటర్ల నుంచి బలమైన మద్దతు ఉంది. సర్వేలు ఎన్ని చెప్పినా అయోవా వంటి రాష్ట్రాల్లో ఆయనే విజయం సాధించడానికి ఇదే కారణంగా నిలిచింది. ఇక జార్జియా, కెంటకీ, నార్త్ కరోలినాల్లో ఇదే ఆయనకు ఆధిక్యం తీసుకొచ్చింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేసిన డొనాల్డ్ ట్రంప్ భారీ విజయం దిశగా దూసుకెల్లారు. ఇప్పటికే ఆయన 300కుపైగా ఎలక్టోర్స్‌లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రస్తుతానికి 277 ఎలక్టోర్స్‌లో విజయం సాధించారు. గట్టి పోటీ ఇస్తారు అనుకున్న డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కేవలం 226 ఎలక్టోర్స్ వద్ద ఉండిపోవాల్సి వచ్చింది. ఇంకా ఫలితం రావాల్సిన 35 ఎలక్టోర్స్‌లో కూడా ట్రంప్ హవా కొనసాగుతోంది. అమెరికా ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పార్లమెంట్‌లో భారీ మెజారిటీ వచ్చింది. సెనేట్‌లో మెజార్టీ రిపబ్లికన్ అభ్యర్థులు విజయం సాధించారు. రిపబ్లికన్ పార్టీకి చెందిన 51 మంది, డెమోక్రటిక్ పార్టీకి చెందిన 42 మంది అభ్యర్థులు విజయం సాధించారు. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ 270 ఎలక్టోరల్ ఓట్ల మెజారిటీ మార్కును అధిగమించారు. యునైటెడ్ స్టేట్స్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. మెరికాలోని ఏడు స్వింగ్ రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆధిక్యం చూపారు. ఏపీ ట్రెండ్స్ ప్రకారం పెన్సిల్వేనియా, మిచిగాన్, విస్కాన్సిన్, జార్జియా, నెవాడా, అరిజోనా, నార్త్ కరోలినాలలో ట్రంప్ పైచేయి సాధించారు. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఇప్పటి వరకు 24 రాష్ట్రాల్లో విజయం సాధించారు. ఇంకా 5 రాష్ట్రాల్లో ఆధిక్యంలో ఉన్నారు. ఆయన ప్రత్యర్థి డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ 17 రాష్ట్రాల్లో విజయం సాధించారు. డొనాల్డ్ ట్రంప్‌కు మెజారిటీ వచ్చిన వెంటనే ప్రపంచవ్యాప్తంగా వివిద దేశాల అధినేతల శుభాకాంక్షలు చెబుతున్నారు. ఎల్ సాల్వడార్ అధ్యక్షుడు నయీబ్ బుకెలే శుభాకాంక్షలు తెలిపారు. 'అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌కు అభినందనలు. దేవుడు మిమ్మల్ని ఆశీర్వదించి, మార్గదర్శకత్వం చేస్తాడు' అని అన్నారు. 130 ఏళ్ల తరవాత మూసారి పోటీలో విజయం రెండోసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టబోతున్న ట్రంప్.. ఓ సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్షుడు వరుసగా రెండోసారి విజయం సాధించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే, ఒక నేత

అధ్యక్ష పదవి చేపట్టి.. మళ్లీ రెండోసారి ఎన్నికల బరిలో దిగి పరాజయం పాలై మూడోసారి పోటీ చేసి గెలుపొందిన సందర్భాలు చాలా తక్కువ. గత 130 ఏళ్ల అమెరికా చరిత్రలో అలాంటి పరిణామం ఇప్పటి వరకూ చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ఆ రికార్డును ట్రంప్ సాధించబోతున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 538 ఎలక్టోరల్ ఓట్లలో మెజారిటీ మార్కు 270. ట్రంప్ మెజారిటీ సీట్లను సాధించినట్లు అమెరికా మీడియా పేర్కొంది. కమలా హారిస్ కేవలం 224 ఓట్ల వద్దే కొనసాగుతున్నారు. దీంతో రెండోసారి ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టేందుకు అడుగు దూరంలో ఉన్నారు. ఈ పరిణామాలతో దాదాపు 132 ఏళ్ల తర్వాత సరికొత్త చరిత్ర లిఖించబోతున్నారు. అంతకుముందు గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ 1884 ఎన్నికల్లో గెలుపొంది అధ్యక్ష పదవి చేపట్టారు. ఆ తర్వాత నాలుగేళ్లకు అంటే 1888 మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. అయితే, ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 1992లో మళ్లీ అధ్యక్ష పదవి కోసం పోటీ పడ్డారు. ఆ ఎన్నికల్లో గెలుపొంది రెండోసారి అధ్యక్షుడిగా శ్వేతసౌధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఇలాంటి పరిణామం చోటు చేసుకోలేదు. తాజా ఎన్నికల్లో ట్రంప్ ఆ ఘనత సాధించబోతున్నారు. గ్రోవెర్ క్లీవ్‌ల్యాండ్ తర్వాత యూఎస్ ఎన్నికల్లో ఈ విధంగా గెలుస్తున్న రెండో వ్యక్తిగా ట్రంప్ నిలవనున్నారు.

**ఎన్నికల్లో ఇండియన్ అమెరికన్ల జోరు**

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఫలితాల్లో ఇండియన్ అమెరికన్లు జోరు చూపించారు. ప్రతినిధుల సభకు ఆరుగురు ఎన్నికయ్యారు. గతంలో ఆ సంఖ్య ఐదుగాఉండేది. శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి విజయం దక్కించుకున్నారు. వారితో పాటు న్యాయవాది అయిన సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమోక్రటిక్ పార్టీ తరఫున గెలుపొందారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి మైక్ క్లాన్సీపై విజయం సాధించారు. ఈ సరికొత్త విజయంతో సమోసా కాకస్ అంటే ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్‌లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరింది. కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డాక్టర్ అమిబెరా మరోసారి బరిలో నిలిచి, ఏడోసారి విజయం సాధించారు. 59 ఏళ్ల అమి 2013 నుంచి ఈ స్థానంలో విజయం సాధిస్తున్నారు.

## ఉపాధ్యక్షుడిగా వాన్స్

న్యూయార్క్(జనంసాక్షి):అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్‌ను ప్రకటించిన విషయం విదితమే. తాజాగా విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందినవారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. నిరుటి వరకు విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీనితో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు. 90 ఏళ్ల వయస్సులోను విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పని చేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్య శాస్త్రి కొన్ని సంవత్సరాల క్రితం కాలం చేశారు. సుబ్రహ్మణ్య శాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తె ఉషా చిలుకూరి. ఉష తల్లిదండ్రులు ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని, ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థిత్వం, తమ బంధుత్వం గురించి తెలిసిన తరువాత పలువురు ఫోన్ చేసి అభినందించినట్లు శాంతమ్మ చెప్పారు. అమెరికా ఉపాధ్యక్షునిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పుడు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

## ట్రంప్‌కు మోదీ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రంప్ చరిత్రాత్మక విజయం సాధించారని ఎక్స్ లో ట్విట్ చేశారు. తమ మైత్రి వల్ల భారత్-అమెరికా బంధం బలోపేతం అవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల జీవితాలు మెరుగుపరుద్దమని, ప్రపంచ శాంతి, సుస్థితర, శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయ దుందుభి మోగిస్తున్నారు. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ 270 దాటేశాడు.. స్వింగ్ స్టేట్స్‌లో ట్రంప్ సత్తా చాటారు. ఈ ఫలితాలపై ట్రంప్ కూడా స్పందించాడు. తన జీవితంలో ఇలాంటి క్షణం ఎప్పుడూ చూడలేదని, అమెరికా ప్రజల కష్టాలు తీరబోతున్నాయని చెప్పారు.

**అమెరికాతో కలసి పనిచేస్తూనే ఉంటాం: చైనా**

అమెరికా అధ్యక్ష ఎన్నికలఫలితాలపై చైనా, రష్యాలు స్పందించాయి. అమెరికా ప్రజల ఎంపికను గౌరవిస్తామని చైనా వెల్లడించింది. అమెరికాతో శాంతియుత సంబంధాలు కొనసాగించడంపై ఆశాభావం వ్యక్తం చేసింది. పరస్పర గౌరవం, సహకార సూత్రాల ఆధారంగా చైనా-అమెరికా సంబంధాలను కొనసాగించే విధానాన్ని కొనసాగిస్తామని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ పేర్కొన్నారు.ట్రంప్‌నకు రష్యా అధ్యక్షుడు పుతిన్ శుభాకాంక్షలు చెప్పకపోవడం వల్ల సంబంధాలు దెబ్బతింటాయని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. రష్యా-అమెరికా సంబంధాలు ఇప్పటికే చరిత్రలోనే అత్యంత క్షీణ దశలో ఉన్నాయన్నారు. ఈ పరిస్థితులను మార్చడం అమెరికా నూతన నాయకత్వంలోనే ఉందన్నారు.

## హైడ్రాపై బ్యాంకర్లు ఆందోళన చెందొద్దు

సంఘాలకు ఈ ఏడాది 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు భట్టి విక్రమార్క.. కార్పొరేట్ కమర్షియల్ బ్యాంకులు తొమ్మిది నుంచి.. 13 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నాయి. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో పనిచేయాలి. రుణాలు ఇచ్చే ముందు ఉన్న నిబంధనలు సరళ తరం చేయాలి. ప్రైవేటు విభాగాల్లో బ్యాంకర్లు ఇచ్చిన రుణాల రికవరీ శాతం తక్కువగా ఉంటుంది. అదే స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన రుణాల రికవరీ శాతం చూస్తే 98 శాతానికి పైగా ఉంది. హైదరాబాదులో 3000 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇవ్వాలని నిర్ణయించాం. వాటిని ఐదు వేల కోట్లకు తీసుకువెళ్లాలి. అని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.

## నోటీసు లేకుండా ఇళ్లు కూల్చే అధికారం ఎవరిచ్చారు?

అన్యా యమంటూ మండిపడింది. బాధితుడికి నష్టపరిహారంగా రూ. 25 లక్షలను అందిం చాలంటూ సంబంధిత అధికారులను ఆదే శించింది. కూల్చివేతకు కారణమైన అధి కారులు, కాంట్రాక్టర్లపై విచారణ జరపడంతో పాటు వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

## ఎల్ఎంవీ లైసెన్స్‌తో కమర్షియల్ వాహనాలు నడపొచ్చు

న్యూఢిల్లీ(జనంసాక్షి):లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీంకోర్టు ఓ కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టంచేసింది. వ్యాపారం చేసుకొనే వ్యక్తులు, ఆటోలు, క్యాబ్‌లు నడిపేవారు ఎల్ఎంవీ లైసెన్స్‌తో 7,500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ఠ బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం(ఎల్ఎంవీ) పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని, దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలు త్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో 75 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై తాజాగా దర్యాప్తు చేసిన జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టేసింది.మోటారు వాహనాల చట్టం కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7,500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహనాలను నడపాలనుకొనే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. అంతకంటే ఎక్కువ బరువున్న వాహనాలు ఈ పరిధిలోకి రావని స్పష్టం చేసింది.

## సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే

ప్రతీ నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే అకడమిక్ ఇయర్ లోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. చదువుతో పాటు స్కిల్ ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అందుకే విద్యార్థి, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని పేర్కొ న్నారు. టాటా ఇనిస్టిట్యూట్ సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా మారుస్తు న్నామని.. సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రభుత్వం ఉద్యోగ భద్రతను కల్పిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి.. విద్యార్థులు క్రీడల్లో రాణించాలని వారిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం. ఇవాళ్టి విద్యార్థులు రేపటి పౌరులుగా మారి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. సచివాలయం రాష్ట్రానికి గుండెకాయ లాంటిది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్ లో మీరు సచివాలయ

## కొనుగోలు కేంద్రంలో మంత్రి పొన్నం, ఎమ్మెల్యే కవ్వంపల్లి తనిఖీ

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 06 (జనంసాక్షి) :** తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. కొనుగోళ్లు జరుపుతున్న తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు తావుండకూడదని తాలు, తరుగు పేరుతో కోతలు విధించడం తగదన్నారు. కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలన్నారు. కొనుగోళ్ల విషయంలో రైతులు సంతోషంగా ఉన్నారని రైతులకు అసౌకర్యం కలిగించకుండా చూడాలన్నారు. గురువారం రోజు మరికొన్ని కొనుగోలు కేంద్రానికి వచ్చి పరిశీలిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

## బదిలీ అయిన జీఎంకు సన్మానం

**భూపాలపల్లి, నవంబర్ 6 (జనంసాక్షి) :** భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ గా భాధ్యతలు నిర్వహించి బదిలీ పై కార్పొరేట్ హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ జనరల్ మేనేజర్ గా వెళుతున్న సయ్యద్ హబీబ్ హుస్సేన్‌ను స్థానిక జి.యం కార్యాలయమునందు అన్నీ గనులు, డిపార్ట్మెంట్ ల అ ధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు జనరల్ మేనేజర్ గా సయ్యద్ హబీబ్ హుస్సేన్ తో తమకు ఉన్న అనుబందాన్ని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమం లో ఎస్ ఓ 2 జి ఎం కవీంద్ర, అధికారులు జోతి, డాక్టర్ పద్మజ , ప్రెసిడెంట్ వెంకటరామారెడ్డి మరియు అన్నీ గనులు విభాగాల అధిపతులు పాల్గొన్నారని అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి తెలియజేశారు.

# వెంచర్ల పేరున వంచన

- మాయగాళ్ల వలలో అమాయకులు
- ఆఫర్ల పేరుతో కస్టమర్లకు ఆశల వల




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6(జనంసాక్షి) :** తక్కువ ధర.. మంచి సౌకర్యాలు అంటూ మాయచేస్తున్నారు. వారి మాటలు విన్నామా ఇక అంతే సంగతి శరగోపం పెట్టేస్తారు. మంచి ఆకర్షణలు ఏర్పాటు చేస్తూ అది ఇది అంటూ మనల్నివారి మాటలతో మాయ చేస్తారు.

2018, ఫిబ్రవరి 7న సంగారెడ్డి పట్టణం మంజీరానగర్‌లో లార్వేన్ హైట్స్ కంపెనీని స్థాపించారు. ఈ కంపెనీలో చంద్రశేఖర్ రావు తొర్రూరి, నిర్జప్లా అనంత్ రెడ్డి, వీరేందర్ పురం, ఎల్లింతల రాజు, కురుబా, పూల చంద్రయ్యలు డైరెక్టర్లుగా పని చేస్తున్నారని కొంతమంది 'ఫ్లాట్ యజమానులు తెలియచేసారు. సంగారెడ్డి ఎస్ఆర్ఓ, దస్తావేజు నం.10852/2018, డిజిపిఏ ద్వారా తేదీ.22-03-2018 రిజిస్ట్రేషన్ చేసుకొన్నారు. గాయత్రి శ్రీనివాసం పేరిట ప్రాజెక్టుకు నామకరణం చేసారు. కంపెనీ లావాదేవీలు దృష్ట్యా సంతకం అధికార బాధ్యతలను నిర్జప్లా అనంత్ రెడ్డి, పూల చంద్రయ్యలు తీసుకొన్నారు. ఆగస్టు నెల 2019 హెచ్ఎండీఏ అనుమతులు లభించడంతో ఆ తరువాత నుండి అపార్ట్మెంట్ నిర్మాణ పనులు మొదలుపెట్టారు. వెంటనే 'కోవిడ్ మహమ్మారి' మొదలవడంతో పూర్తి పనులకు తాత్కాలికంగా విరామం పెట్టి 2022 సవత్సరంలో మళ్ళీ కొద్ది కొద్దిగా పునః ప్రారంభం పనులు సాగించారు. ఒకవైపు నిర్మాణం పనులు జరిగే క్రమంలోనే ఇంకొకవైపు ఫ్లాట్ల అమ్మకాలు ప్రారంభించారు. ఆ దిశగా కొనసాగుతున్న వ్యవహార క్రమంలో 40 ఫ్లాట్‌లను ఒక్కొకటి అమ్ముకొంటూ చివరి ఫ్లాట్ తేదీ.31-05-2024 నాడు ఫ్లాట్ అమ్మకం పూర్తిచేసుకొన్నారని కొంతమంది 'ఫ్లాట్ యజమానులు' తెలియచేశారు.

అప్పటి వరకు హెచ్ఎండీఏ నియమ నిబంధనలకు అనుగుణంగా ఒక క్రమంలో పూర్తి చేసుకొంటూ వస్తున్నా బిల్డింగ్ నిర్మాణ పనులను ఒక్కసారిగా ఆపివేశారని, బిల్డింగ్ 'ఆమెనీటిఎస్' అనే పేరిట సౌకర్యాలు సమకూర్చుటకొరకై ప్రతి ఒక ఫ్లాట్ నుండి 2,50,000 వసూలు చేశారు. తద్వారా అట్టి వసులు చేసిన డబ్బును ఎక్కడ 'రికార్డులలో' చూపించకుండా జాగ్రత్తపడ్డారని, 'ఫ్లాట్ యజమానులను బిల్డర్స్ నమ్మించి' చివరిగా అరకొర పనులు చేసి, మిగితా పనులు చెయ్యకుండా గాలికొదిలేసి 40 మంది ఫ్లాట్ యజమానులకు శరగోపం పెట్టారని వారు బాధను వ్యక్తం చేసారు. ఫ్లాట్లు అమ్మకాలు అవుతున్న క్రమంలో బిల్డర్లు నిరంతరం ఏదో ఒక నిర్మాణ పనులు జరిగే విధంగా పరిస్థితులను కొనసాగిచడంతో ఫ్లాట్ కొనుగోలు చేసిన యజమానులు అమాయకంగా బిల్డర్లను నమ్మడం జరిగిందని, ఈ రకంగా అందరిని నమ్మించి మిగితా పనులు కూడా పూర్తి చేస్తామనే హామీలను తుంగలో తొక్కి ఒక్కసారిగా బిల్డర్ పనులు ఆపివేశారని ఆ ఘటనతో ఫ్లాట్ యజమానులందరు విస్మయానికి గురయ్యారని "ఏరు దాటే దాకా 'ఓడ మల్లన్న'.. ఏరు దాటాక 'బోడి మల్లన్న' అనే చందంగా" వ్యవహరించి 'బిల్డర్లు' మోసం చేసారని కొందరు ఫ్లాట్ యజమానులు దుఃఖించారు.

### తాయిలాలు మత్తులో అధికారులు

తేదీ.8-11-2022 నాటికి హెచ్ఎండీఏ నియమ నిబంధనలలో పొందుపర్చిన, వాటి నిర్ధేశాల ప్రాకారం పూర్తి పనులు జరగలేదు. ఐనప్పటికీ హెచ్ఎండీఏ అధికారులను సరియిన రీతిలో బిల్డింగ్ ఇన్స్పెక్షన్ చెయ్యకుండా వుండే విధంగా వారిని అడ్డదారిలో 'లంచాలను' సమర్పించి ప్రభావితం చేసి హెచ్ఎండీఏ అథారిటీ టిఎస్ బి-పాస్ ద్వారా ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌ను మంజూరును పొందారు. ఈ రోజుకు కూడా హెచ్ఏండీఏ ఆక్కుపెన్సీ సర్టిఫికెట్ పొందే పరిస్థితులు లేని ఈ నిర్మాణం ఒక్కసారి సందర్శిస్తే తేటతెల్లమైపోతుందని, బిల్డర్ల ద్వారా ప్రభావితం కాబడ్డ అధికారులు 'తాయిలాలు మత్తులో చిత్తై' కండ్లు ఉండి కూడా చూడలేని గుడ్డివారిగా వ్యవహరించినారు. 40 ఫ్లాట్లు వున్నా ఈ అపార్ట్మెంట్ లో ఫైర్ సేఫ్టీ సిస్టంకు సంబంధించి ఏ ఒక్క పరికరం కానీ వాటికీ సంబంధించిన పనులు కానీ ఇప్పటివరకు బిల్డర్ చెయ్యలేదని అయినప్పటికీ ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు మాత్రం అవినీతి 'చితి'లో దహనమై ఏ రకంగా అనుమతులు ఇచ్చారో చెప్పవలసిన బాధ్యత వారిపై వున్నదని ఫ్లాట్ యజమానులు ఫైర్ డిపార్ట్మెంట్ అధికారుల నిజాయితీని అవినీతి 'చితి' లో దహనమైయిందని విమర్శించారు.

40 మంది ఫ్లాట్ యజమానులల్లో ఒక నలుగురు ఫ్లాట్ యజమానులు ఈ 'బిల్డర్' ద్వారా 'ఎంగిలి మెతుకులకు' ఆశపడి వారిని ప్రశ్నించడానికి ప్రయత్నించినా ప్రతిసారి ఏదో ఒక కారణం చూపించి ఇతర ఫ్లాట్ యజమానులతో పరోక్షంగా కుటిలనీతి ప్రయోగిస్తూ అందుబాటులో లేకుండా వుండే ప్రయత్నం చేస్తుంటారని తద్వారా 'బిల్డర్స్' చేసే 'కుట్ర కుతంత్రాల ప్రణాళికలు' విభజించి పాలించు విధానాలు అమలు పరుచుకొంటూ తప్పించుకొంటున్నారని ఫ్లాట్ యజమానులు తెలియచేసారు. ఈ అపార్ట్మెంట్‌లోని చివరి ఫ్లాట్ అమ్ముడుపోకముందు బిల్డర్ మాట్లాడే విధానం పాజిటివ్‌గా ఉండేదని చివరి ఫ్లాట్ అమ్ముడు పోయిన తరువాత ఒక్కసారిగా ఊసరవెల్లిలా వారి మాట తీరు మారిందని ఆరోపించారు. కనీస సదుపాయాలు సమకూర్చకుండా తప్పించుకోని తిరుగుతున్నా ఈ 'మహా మోసగాళ్లాని' ఏంచెయ్యాలో అర్థం అవ్వక విచిత్ర పరిస్థితిని ఎదురుకొంటున్నామని కొంత మంది 'ఫ్లాట్ యజమానులు' అసహనం వ్యక్తపరిచారు. ఈ గాయత్రీ శ్రీనివాసం ప్రాజెక్ట్ లో ఫ్లాట్ కొన్న 40 యజమానులని మోసం చేసిన ఈ కంపెనీ డైరెక్టర్స్ వివిధ ప్రాంతాలలో క్రొత్త క్రొత్త ప్రోజెక్టుల పేరిట వ్యాపారాలు చేస్తూ అమాయకమైన కస్టమర్లకు బుట్టలో వేసుకొనే ప్రయత్నం చేస్తున్నారని, ఇతరులకు మోసం జరుగకుండా జాగ్రత్తగా ఉండాలని ఈ మోసగాళ్లా'సంస్థ' మాటలు నమ్మి వారు మోసపోయామని, ఈ సమస్య ఎదుర్కొంటున్న గాయత్రీ శ్రీనివాసం ఫ్లాట్ యజమానులకు చర్చల ద్వారా 'సామరస్యంగా పరిష్కారం' లభిస్తుందా.? అని అయోమయంలో వున్నారు.

# బీసీ కులగణన దేశానికి ఆదర్శం

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రజల కుల,ఆర్థిక, ఉపాధి,రాజకీయ స్థితిగతులపై అంచనా
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఆర్థిక స్థితిగతుల సేకరణతో ఉపాధి అవకాశాలు : నీలం మధు

**పటాన్‌చెరు, నవంబర్ 6 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే-బీసీ కులగణన దేశానికే ఆదర్శమని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల్ చిట్కుల్ గ్రామంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మెదక్ పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసిన నీలం మధు తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చిట్కుల్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ సర్వే తో కులాల వారిగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలో భాగంగా బీసీ రిజర్వేషన్లను పెంచడానికి బీసీ కులగణన దోహదపడుతుందన్నారు.



బీసీ కులగణనతో బీసీలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సర్వే ఆర్థిక స్థితిగతుల అంచనాతో ఆయా వర్గాల వారికి ఉపాధి ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. బ్రిటిష్ కాలంలో 1931 వ సంవత్సరంలో జరిగిన కులగణన తర్వాత దేశంలో మళ్ళీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇంటింటి సమగ్ర సర్వే చేపట్టామని వివరించారు. బీసీలకు అన్ని రకాల ప్రాధాన్యత పెంచే ఉద్దేశంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఛాలెంజ్ గా తీసుకొని ఈ కార్యక్రమాన్ని మొదలయ్యేలా సూచనలు ఇచ్చారని తెలిపారు. ఈ సర్వే నిర్వహణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 85 వేలకు మంది పైగా ఎమ్యునరేటర్లను నియమించామని ఒక్కొక్క ఎమ్యునరేటర్ 150 కుటుంబాలకు సంబంధించిన వివరాలు సేకరిస్తారన్నారు. ఒక్కొక్క కుటుంబ సర్వే పూర్తి చేయడానికి అరగంటకు పైగా సమయం పడుతుందని తెలిపారు. ప్రజలు ఎమ్యూనరేటర్లకు పూర్తిగా సహకరించి తమ సమగ్ర వివరాలను అందించాలని కోరారు. మన కుటుంబాల ఆర్థిక స్థితిగతుల వివరాల్ని ప్రభుత్వానికి అందజేసేందుకు కష్టపడుతున్న సిబ్బందికి కాంగ్రెస్ కార్యకర్తలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ జనగణన దేశానికే రోల్ మోడల్ అని కొనియాడారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో బీసీ కులాల లెక్క తేలడంతో పాటు బీసీ వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లలో అవకాశాలు పెరుగుతాయి అన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులపై అంచనాకు వచ్చి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించడానికి వీలు పడుతుందన్నారు. ముఖ్యంగా కులవృత్తుల లెక్క తేలడంతో పాటు వారికి ఆయా కులవృత్తుల్లో ప్రోత్సాహం అందించి ఆర్థిక సహాయం అందించడానికి మార్గం సులువవుతుందని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా బీసీ కులగణన చేపట్టి బీసీ వర్గాలకు సామాజిక న్యాయం అందించే విధంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, డీఫీఓ శ్రీధర్ రావు,పటాన్ చెరు తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి,ఎంపీవో హరి శంకర్ గౌడ్, చిట్కుల్ ఈఓ కవితతో పాటు జిల్లా, మండల అధికారులు,కాంగ్రెస్ పార్టీ వివిధ మండల, బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జీవిత ఖైదీ భాను కిరణ్‌కు బెయిల్

- చెంచల్‌గూడ జైలునుంచి విడుదల

**హైదరాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) :** మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదలయ్యాడు. దాదాపు 12 ఏళ్ల తర్వాత భానుకిరణ్ చంచల్‌గూడా జైలు నుంచి విడుదలై బయటకు వచ్చాడు. సూరి హత్య కేసులో 12 ఏళ్ల పాటు జైలులో ఉన్న భానుకు ఇటీవల న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన జైలు నుంచి రిలీజ్ అయ్యాడు. సీఐడీ ఆమ్స్ ఆక్ట్ కేసులో నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. సూరి మర్డర్ కేసులో న్యాయస్థానం జీవిత ఖైదు విధించగా.. 12 సంవత్సరాలు గా భానుకిరణ్ చంచల్ గూడ జైలులోనే ఉంటున్నారు. గత 12 ఏళ్లుగా జైలులోనే ఉన్నానని తనకు బెయిల్ మంజూరు చేయాల్సిందిగా భాను కిరణ్ సుప్రీం కోర్టు, హైకోర్టును ఆశ్రయించాడు. అయితే బెయిల్‌పై స్థానిక కోర్టులో తేల్చుకోవాలని సుప్రీం న్యాయస్థానం తెలిపింది. ఈనెల 11న ఈ కేసు కూడా విచారణకు రానుంది. 2011 సంవత్సరంలో జరిగిన మ్దదెల చెరువు సూరి హత్య కేసులో భాను కిరణ్ ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. 2018 డిసెంబర్‌లో ఆయనకు నాంపల్లి కోర్టు శిక్ష ఖరారు చేసింది. 2011 జనవరి 4న మద్దెల చెరువు సూరిని హత్య చేశాడు. అప్పట్లో ఈ వార్త పెను సంచలనంగా మారింది. దివంగత నేత, టీడీపీ ఎమ్మెల్యే పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి నిందితుడు. జనవరి 4న హైదరాబాద్ సనత్‌నగర్ నవోదయ కాలనీలో సూరిని భాను కిరణ్ కాల్చిచంపాడు. పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు. తన కుటుంబంలో ఉన్న అందరినీ హత్య చేశాడనే కోపంతో పరిటాల రవిని 2005లో సూరి కాల్చి చంపాడు. ఆపై పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. ఇక పరిటాల రవిని హత్య చేసిన కేసులో జైలు జీవితం గడిపి బెయిల్ మీద బయటకు వచ్చిన సూరిని 2011 జనవరి 4న భాను కిరణ్ కాల్చి చంపాడు. ఈ కేసును విచారించిన నాంపల్లి కోర్టు 2018లో భాను కిరణ్‌కు జీవిత ఖైదు విధించింది. దీంతో అప్పటి నుంచి భాను కిరణ్ చంచల్‌గూడ జైలులోనే ఉన్నాడు.

# మున్సిపాలిటీలో కులగణనలో ఎన్యూమరేటర్లకు గందరగోళం

- రూట్ మ్యాప్ వేసుకోవాలంటూ ఆదేశాలు..
- అర్థం కాక అవస్థలు పడుతున్న ఏన్యువరేటర్లు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) చేపడుతుంది. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, మెప్మా ఆర్పీలు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ఎన్యుమారేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. హౌస్ హెూల్డ్ లిస్టింగ్ సర్వే పూర్తికాగా ఇంటింటి సర్వే ప్రారంభించాల్సి ఉంది. ఇందులో ఎన్యుమారేటర్లు రూట్ మ్యాప్ తయారు చేసుకోవాలంటూ అధికారులు ఆదేశాలు ఇవ్వడంతో ఎన్యుమరేటర్లకు గందరగోలంగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడలో మున్సిపాలిటీలు ఉన్నాయి. పట్టణం అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఇంటి నెంబర్ల కేటాయింపు వరుస క్రమంలో లేకుండపోయింది.ఒక్కో ఇంటి నెంబరు ప్రక్కన సీరియల్ గా మరో ఇంటి నెంబర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి నెంబర్లు సులువుగా గుర్తించడంతో పాటు వార్డులు సులువుగా గుర్తించడానికి వీలుంటుంది. పట్టణాల్లో ఇంటి నెంబర్లు వార్డుల గుర్తింపు కాస్త ఇబ్బందికరంగా మారుతుంది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఎన్యుమారైటర్లుగా ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, మెప్మా ఆర్పీలు, బిల్ కలెక్టర్లు, వార్డ్ అధికారులను నియమించారు. కుటుంబాల సంఖ్య తేల్చడంలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వేను గత నెలలో మూడు రోజులపాటు నిర్వహించారు.ఎన్యుమరేటర్లకు ఇచ్చిన ఇండ్ల ఇంటి నెంబర్లు క్రమ సంఖ్యలో సీరియల్గా లేకపోవడంతో వాటిని గుర్తించడం కష్టతరంగా మారింది. ఎలాగొల హౌస్ హెూల్డ్ లిస్టింగ్ సర్వే పూర్తి చేసి కుటుంబాల సంఖ్యను గుర్తించిన వీరికి తాజాగా మరో తలనొప్పి వచ్చి పడింది. కుటుంబ సర్వేలో భాగంగా రూట్ మ్యాప్ వీరిని వేసుకోవాలంటూ అధికారులు ఆదేశాలు ఇచ్చారు. రూట్ మ్యాప్ వేయడంపై వీరికి అవగాహన లేపడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. టౌన్ ప్లానింగ్ అధికారులు లేదా అనుభవం ఉన్నవారితో రూట్ మ్యాప్ వేయించి వీరికి అప్పగించి అవగాహన కల్పించాల్సిన అధికారులు వీరిపైనే నెట్టి వేయడంతో సర్వేలో పొరపాటు జరుగుతే వీరిని బాధితులు చేసే అవకాశం ఉందనీ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కొలిక్కిరాని రెమ్యూనరేషన్..

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఏన్యుమురేటర్లకు, సూపర్వైజర్లకు ఇప్పటివరకు రెమ్యూనరేషన్ ఎంత ఇస్తామనేది అధికారికంగా ప్రకటించలేదు.ఇంటింటి కుటుంబ సర్వే అనంతరం వాటిని కంప్యూటర్ చేయించాల్సిన బాధ్యత కూడ ఉండడంతో అది కూడ వారికి ఇబ్బందికరంగా మారింది. ఎన్యుమారేటర్లకు ఇబ్బందులు లేకుండా జిల్లా అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# సర్వేతో ఏ కార్డులూ పోవు

- ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు యధాతథం
- శంకర్‌పల్లిలో సర్వేకు శ్రీధర్ బాబు శ్రీకారం

**రంగారెడ్డి, నవంబర్6 (జనంసాక్షి) :** తెలంగాణ వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది. వివిధ జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు సర్వేను ప్రారంభించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సామాజిక, ఆర్థిక వివరాలను సేకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకరపల్లిలో సమగ్ర కుటుంబ సర్వేను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. విద్య, ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు. రేషన్‌కార్డులు, ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు. ఇంటింటి సర్వేకు ప్రజలందరూ సహకరించాలని శ్రీధర్‌బాబు కోరారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే పేరుతో మహత్తర కార్యక్రమం చేపట్టిందని మంత్రి తెలిపారు. ప్రజల సహకారం ఉంటే కార్యక్రమాలు విజయవంతమవుతాయని చెప్పారు. ప్రజలు స్వచ్ఛందంగా సమాచారం ఇచ్చి సహకరించాల్నన్నారు. అందరి సలహాల మేరకు ప్రశ్నలు రూపొందించినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేతో రాష్ట్రం రోల్‌మోడల్‌గా మారబోతుందని చెప్పారు. సర్వే సమయంలో ఎలాంటి పత్రాలు స్వీకరించరన్నారు. ఉన్న ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించి నట్లు తెలుస్తోంది.

# రాజకీయ లబ్ది కోసమే కులగణన

- ఇచ్చిన హామీలను అమలు చేయరెందుకు
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఏలేటి

**హైదరాబాద్, నవంబర్6 (జనంసాక్షి) :** భాజపా కులగణనకు వ్యతిరేకం కాదని ఆ పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. కేవలం కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసమే కులగణన చేస్తున్నారని ఆయన విమర్శించారు. దీనిపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీశారు. వాటిని నెరవేర్చకుండా కులగణన పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అది ఏమయ్యిందో ఎందుకు నిలదీయడంలేదన్నారు. 42శాతం శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు ఎందుకు అమలుచేయడం లేదన్నారు. ప్రభుత్వం కోర్టుల పేరు మీద తప్పించుకునే ప్రయత్నం చేస్తోంది. మంత్రి పదవుల్లో ఎంతమంది బీసీలున్నారని నిలదీసారు. ప్రభుత్వానికి రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదు. కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలి. స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కులగణన చేపడుతున్నారా? రూ.20 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలి. సమగ్ర సర్వే పేరుతో గతంలో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో రేవంత్ సర్కార్ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తోంది. ఇటీవల రాష్ట్రానికి రాహుల్ గాంధీ వచ్చారు. ఆయనకు కులగణన గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? కుల గణనపై ఓపెన్ డిబేట్‌కు ముఖ్యమంత్రి సిద్ధమా అంటూ ప్రశ్నించారు. అందులో పాల్గొనేందుకు ఎక్కడికి రమ్మంటారో ఆయన చెప్పాలని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సవాల్ విసిరారు. కాగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా డైవర్షన్ స్కీములపై ఆధారపడుతోందని అన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07 నవంబర్ 2024

# బీహార్ కోకిల శారదా సిన్హా!

ప్రపంచ వ్యాప్తంగా ఛత్ పూజ పాటలు అంటేనే ఇంటింటికి, కుటుంబాలలో గుర్తుకు వచ్చే పద్మ భూషణ్ పురస్కారం ను కూడ అందుకున్న శారదా సిన్హా అనారోగ్యం తో కన్ను మూసారు. భర్త చనిపోయిన 44 రోజులకు అమె మరణించారు. భోజ్పూరి కి చెందిన శారదా భోజ్పూరి, హిందీ, మైథిలి అందరికీ చెందింది.అమె పాడిన ఛత్ పూజ పాటల రికార్డు, క్యాసెట్ ను 1978 లో మొదటిసారి హెచ్ఎంవి విడుదల చేసింది.

**లతాతో శారద పోలికలు :** అమె గొంతును కొందరు ప్రముఖ గాయని లతామంగేష్కర్ తో కూడ పోల్చవారు. సల్మాన్ ఖాన్ నటించిన మైనే ప్యార్ కియా సినిమాలో అమె పాడిన 'కహే తోహెసే సజనా ' హమ్ సాత్ సాత్ హై సినిమాలో 'బాబుల్ జో తుంనే సిఖాయా' గ్యాంగ్స్ అఫ్ వాసే-2, సినిమా లో 'తార్ బిజిలిసే పత్లే హమ్రే పియా' అనే అద్భుతమైన పాటలు శారదా సిన్హా నే పాడారు.బెంగాల్ దుర్గా పూజ లో 1931 నుంచి మహాలయా, చండి పాటను వినిపించే వీరేంద్ర కృష్ణ భద్ర తో శారదా ను పోల్చవచ్చు, ఎందుకంటే ఆయన పాట లేకుండా బెంగాల్ లో దుర్గా పూజ జరుగదు, శారదా పాట లేకుండా ఛత్ పూజ ఉండదు!

అమె భోజ్ పూరి సమాజంకు ఆత్మ లాంటిది.చాలా గొంతులు ఆమెను పిలుస్తూ ఉంటాయి. క్రిక్కిరిసి పోయి పాసెంజర్ రైళ్ళ లో స్థలం లేక, గేట్ లలో వేలాడుతూ, ఒకరిని ఒకరు పట్టుకుని కూలికోసం వలస వెళ్లే బీహారీలు, ఒక్క ఫ్యాన్, ఒకేఒక్క బల్బ్ వెలుగులో, ఎన్నటికీ బాగుపడని జీవితాలతో బతుకు బండి లాగే వారంతా ఛత్ పండుగకు వచ్చి వెళుతుంటారు.ఆ కష్టాల బోగి లాంటి వే వారి బతుకులు అంటే అతిషయోక్తి కాదు.ఒక వీరి జీవితాలే కాదు, బీహార్ నుంచి గతం నుంచి బ్రిటిష్ సైన్యం లోకి వెళ్లి తిరిగి వస్తారో లేదో కూడ తెలియక పోయేది!సైన్యం లోకి వెళ్లిన వారికోసం ఎదురు చూసే వారి పైన కూడ శారదా సిన్హా పాటలు ఉన్నాయి, అంటారు. అనుకరణ, అనుసరణ మీద శారదా కు మంచి అవగాహన ఉండేది, అమె ఎప్పుతూ పాట ఆత్మ తో రాజీ పడలేదు. భోజ్పూరి కళాకారులు ఎందరో అశ్లీల పాటలు పాడి, ఎంపీలు అయిన వారు ఉన్నారు. పేరు, డబ్బుకోసం కక్కుర్తి పడిన వారు ఉన్నారు.మనోజ్ తివారి, రవికిషన్, పవన్, కిషోరి లాల్ లను చూస్తే వారు ఎలా కళను అమ్ముకున్నారో, ఎలా దానితో ఆడుకున్నారో, మనకు స్పష్టంగా కనిపిస్తుంది. శారద సృజనాత్మకత ను కొత్త రచనల్లోను వీడలేదు!శాస్త్రియత విషయం లోనూ రాజీ పడలేదు.ప్రపంచ వ్యాపితంగా, దేశంలోని ఛత్ పూజ సందర్భంగా శారద బౌతికంగా మనకు దూరం అయినా అమె గొంతు పాటల రూపంలో మనకు వినిపిస్తూనే ఉంటుంది. అప్ని ఆవాజ్ మే శారద సిన్హా అభి జిందా హై! అమె గొంతు తో పాడిన పాటలు బతికే ఉంటాయి!శారద సిన్హా జిందాబాద్.

**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు. 9951865223**

# రేవంత్ జీ.. ఇథనాల్ హఠావో..!

**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు**
**9951865223**

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం ధన్వడా లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ ని నిలిపి వేయాలని జిల్లా ప్రజలు అంతా ప్రారంభించిన ఆందోళన రోజు రోజు కు ఉద్యమ రూపాన్నిసంతరించుకుంటున్నది. ఈ ఫ్యాక్టరీ వల్ల మొత్తం ప్రాంతం కాలుష్యమయం అయిపోతుంది. తుంగభద్ర అంతా కలుషితమయం అయిపోతున్నది. తాగు, సాగునీరు మొత్తం విషం చిమ్ముతాయి.వ్యవసాయ భూములుదెబ్బతింటాయి.భూములు మొత్తం బీడు పడి పోయి భవిష్యత్తు లో ఏ పంటకూడ పండని పరిస్థితి అయిపోతుంది. పంట పొలాలు అన్నీ సర్వనాశనం అయిపోతాయి.

**జీవన హింసకు దారి**

ఈ ఫ్యాక్టరీ ఏర్పాటుకు పెద్ద ఎత్తున జీవన విధ్వంసం సంభవిస్తుంది. అందుకోసం పెద్ద ఎత్తున ఈ ఫ్యాక్టరీ ద్వారా జీవన విధ్వంసం కు దారి వేసినట్లు అవుతుంది.కంటి, పంటి, కడుపు, గుండె, ఊపిరి తిత్తుల, సమస్యలు వస్తాయి. కాళ్ళు వాపులు ఎక్కుతాయి. కడుపుబ్బుతుంది. ఆకలి చనిపోతుంది.క్యాన్సర్, టీబీ లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి.అందుకే ధన్వాడ అంతా ఒక్కటై ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తున్నారు. సింగరేణి లో ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ప్రమాదకరమైన కాలుష్య కణాలు ఈ ఫ్యాక్టరీ వల్ల వెలువడుతాయి.ఇథనాల్ ఇందనం కూడ సూక్ష్మ జీవుల కాలుష్యం తో సంబంధం కలిగి ఉంటుంది.ఇథనాల్ మిశ్రమాలను ఉపయోగించడం, నిల్వ చేయడం వలన నియంత్రి త కాలుష్య కారకాలు, విష రసాయనాలు, గ్రీన్ హౌస్ వాయువుల ( జిహెచ్ జి లు )ఉద్గారాకు దారి తీయవచ్చు,మొత్తంగా ఇథనాల్ ఫ్యాక్టరీ ని వ్యతికించడం లో ఆ ప్రాంతం మాత్రమే కాదు, మొత్తంగా జోగులాంబ గద్వాల జిల్లా కు ప్రయోజనం కలిగించే ఉద్దేశం ఉన్నది.జీవించే హక్కు కోసం ప్రశ్నించే ఆరాటం దాగి ఉన్నది. ప్రభుత్వం ఇప్పటికైనా పెద్ద ఎత్తున ధన్వడా ను మింగి, సర్వనాశనం చేసే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును రద్దు చేయాలి. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయం లో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలి. ఆ ప్రాంత ప్రజల విజ్ఞప్తిని ఆమోదించాలి. ఇథనాల్ ఫ్యాక్టరీ ని రద్దు చేయాలి. అక్కడి పంట పొలాలను, భూములను కాపాడాలి.తుంగభద్రను కాలుష్యం బారిన పడకుండా కాపాడాలి!రోగాల బారిన, భయంకర జబ్బుల పాలు కాకుండా ప్రజలను కాపాడాలి!ఒక్క సారి ఫ్యాక్టరీ ఏర్పాటు జరిగితే, అక్కడి ప్రజలు ఏమీ చేయలేరు. ప్రజల అభిప్రాయం కు భిన్నంగా నిర్ణయాలు మంచిది కాదు. ప్రజల అభిప్రాయం ను గౌరవించాలి. ఫ్యాక్టరీ వద్దంటే, వద్దు అని మూకుమ్మడిగా ప్రజలు, అక్కడి ప్రజా సంఘాలు, ఒక్కటి అయి ఆందోళనలు చేస్తున్నప్పుడు వారి మాటకు విలువ ఇవ్వాలి. వారి అభిప్రాయం కు గౌరవం ఇవ్వాలి.రేవంత్ జీ ఇథనాల్ ఫ్యాక్టరీ హటావో!రాజోలు మండలం ధన్వడా బచావో! ఆజ్ నహీ తో ఫిర్ కభీ నహీ!పర్యావరణ పరిరక్షణ ప్రేమికులు, కాలుష్య వ్యతిరేకులు, నిపుణులు, మేధావులు ఒక్కటై ధన్వడా ప్రజలకు అండగా మద్దతు గా నిలబడాలి!వాళ్ళ గొంతులో గొంతు కావాలి.

# బుద్ధుని మాటను పాటించు

నాణానికి
బొమ్మ ఉంటుంది
బొరుసు ఉంటుంది
బొమ్మ చెరిగిపోయినా
బొరుసు చెరిగిపోయినా
ఆ నాణెం
చెల్లదుగాక చెల్లదు
శాస్త్రీయ దృక్పథం
సామాజిక స్పృహ
ఒకదానికొకటి
బొమ్మ బొరుసు లాంటివే
ఏ ఒక్కటి లోపించినా
నీవు ఎంత విజ్ఞానవంతుడివైనా
నీ జ్ఞానం అసంపూర్ణమే
నీలో రెండూ కరువైతే
కళ్ళున్న అంధుడివే
అందుకే
సత్యాన్ని సత్యంగాను
అసత్యాన్ని అసత్యంగాను
తెలుసుకోజి
అప్పుడే పరిపూర్ణ
మానవుడవవుతావనిజి
చెప్పిన బుద్ధుని
మాటను పాటించు

**డా. మార్క శంకర్ నారాయణ**
**9908416664**

# చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్స్‌తోనే రాజ్యాధికారం




దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సం"రాలౌతున్నప్పటికి జనాభాలో 50శాతం వున్న బి 'సి లకు రాజ్యాధికారంలో వాటా పొందక పోవడం వల్ల బి 'సి లకు సామాజిక 'ఆర్థిక రాజకీయ 'పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. కొంత మంది స్వార్థ పూరిత నాయకులు బి'సిలను ఓటు బ్యాంకుగా వాడుకోవడం వల్ల బి'సిలు సామాజికంగా రాజకీయంగా 'విధ్య 'ఉద్యోగ రంగాల్లో వెనుకబడి పోయారు. ప్రజాస్వామ్య లౌకిక భారత్ లో సమాన అవకాశాలు అందుకోలేక పోయారు.

బి'సిలకు రాజ్యాధికారం' బి'సిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు' బీ'సీల వాటా బి' 'సీలకే బీ'సీ కులగణన అనే పదాలు వాటిపై చర్చలు సర్వ సాధారణ మైనాయి. జాతీయ రాజకీయ పార్టీలు మేధావులు మీడియా రచయితలు సామాజిక వేత్తలు బీ'సీ సంఘాల నాయకులు ప్రైవేటు 'ప్రభుత్వ రంగ సంస్థ ల్లో పనిచేసే వారు 78 సం " రాలుగా చర్చిస్తూనే వున్నారు. వికసిత భారత్ అంటూ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మనదేశ ప్రతిపక్ష నాయకులు రాజీవ్ గాంధీ బీ'సీ డిక్లరేషన్ తో భవిష్యత్తు భారత దేశంలో' బీ'సీ సమాజం కీలక పాత్ర వహిస్తుందని పేర్కొనడం గమనార్హం.

**ఆశల పల్లకిలో బిసీలు**

ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బి' సి లకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకి లోకి తోచి అయోమయ విషవలయంలోకి నెట్టి వేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. బిసిల పట్ల ప్రభుత్వాలు సంతుస్టీకరణ జిమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది.రాజకీయ పార్టీలు ఎన్నికలప్పుడే బి 'సి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్ట సభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బి'సిల పట్ల వివక్ష పాటించడం వల్ల ఎం 'బి 'సి లు 'కులవృత్తి' చేతి వృత్తి దారులు ( కుమ్మర" కమ్మరి' ఉప్పరి 'సగర లాంటి కులాలు చట్ట సభల్లో ప్రవేశించలేదు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బి'సి సాధికారితపై ఇచ్చినమాటలు నీటిమూటలైనాయి. "బి'సిలకు టిక్కెట్లు నిరాకరించడం రాజకీయ విధానమైంది. సార్వత్రిక ఎన్నికల్లో లోకసభ' అసెంబ్లీ అభ్యర్థులుగా బి'సిలకు టికెట్లు నిరాకరించడం పాలక పార్టీ 'ప్రతి పక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ'ప్రాంతీయ'ఉపప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు' స్కాం వీరులకు'మాఫియా' డాన్లకు 'రియల్ వ్యాపారులకు 'పెట్టుబడి దారులకు ' వ్యాపార 'వాణిజ్య వేత్తలకు 'కార్పొరేట్ వేత్తలకు నేరచరితులకు టికెట్ల కెటాయింపులో పోటీ పడటం వల్ల రాజకీయ రంగం అవినీతి మయమైంది. రాజకీయాల్లో బి 'సి లు అంటరాని వారుగ పరిగణించే ధోరణులు ప్రభలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాను.

**ఎన్నికలు-ధన ప్రభావం**

ఎన్నికల్లో విజయం సాధించటానికి ధన ప్రభావం అగ్రవర్ణ కుల ప్రభావం గీటు రాయికావడం బిసిల రాజ్యాధికార ప్రవేశానికి నిరోధకంగా పరిణమించడం గమనార్హం. దేశ జనాభాలో10 శాతాని కంటె తక్కువ వున్న అగ్రకులాల వారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు. జనాభాలో దాదాపు 56 శాతం వున్న బి 'సిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. చట్టసభల్లో ' స్థానిక సంస్థల్లో బి'సి'లకు రేజర్వేషన్స్ సామాజిక అనివార్యత. బీ'సీ హక్కుల కోసం బి'సిల పోరాటం ప్రారంభమైంది. బీ'సీ గర్జన పేరుతో బి'సిల రాజ్యాధికార అవసరాన్ని గుర్తించే చైతన్యాత్మక ఉద్యమాలు పురుడు పోసుకున్నాయి.

**స్థానిక సంస్థల్లో బి'సిలకు రిజర్వేషన్లు**

స్థానిక సంస్థల్లో ప్రస్తుతమున్న రిజర్వేషన్లు 23% నుండి42 శాతానికి పెంచాలన్న డిమాండ్ ఊపందుకుంది. బీ'సీలు రాజ్యాధికారం ద్వారా మాత్రమే ప్రజల జీవితాలలో మార్పులు వస్తుందని. మేధావుల అభిప్రాయం. దేశంలో కొన్ని దశాబ్దాలుగా రాజ్యాధికారం కొన్ని వర్గాల చేతిలో వుండటం వల్ల ఆర్థిక అసమానతలు రాజ్యమేలుతు న్నాయి.బి'సీల స్థితిబి బీసీ కమిషన్లు కాకా కాలేకేర్ కమిటీ 'మండల కమిటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనంతరామన్ కమిషన్' మురళీధర్ రావు కమిషన్' తెలంగాణ తొలి బీ'సీ కమిషన్ చైర్మన్ 'బి 'ఎస్' రాములు కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో.బీసీ ల వెనుకబడిన తనం విధ్య' ఉద్యోగ 'ఉపాధి రాజకీయరంగాల్లో బి'సిలు వెనకబడి వున్నారని తెలియజేశాయి. నేడు దేశంలో బీ'సీ ల చైతన్యం కొత్త మలుపు తిరిగింది.బీ'సీ లు ఇన్నాళ్లు పనివాళ్ళుగానే వున్నారు. పాలించే వారీగా ఎదుగలేక పొయ్యారు. బీ'సీలు అడుక్కునే స్థాయి నుండి అడగడం వరకు ఎదిగారు. బీ'సీ ల్లో ఎన్ని కులాలు ఉన్న బీ'సీ ఎజెండాగా బీ'సీలు ఓటుబ్యాంకుగా మరాలి.బి'సి లు సంఘటిత శక్తిగా ఎదుగాలి. బి'సిల ఐక్యత ఓటుబ్యాంకు రూపంలో బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమై నిశ్శబ్ద విప్లవంగా మారాలి. జనాభాలో 56 శాతంపైగా వున్న బి 'సిలు ఎం'పి ఎమ్మెల్యే 'ఎమ్మెల్సీ ' ముఖ్య మంత్రి 'ప్రధాన మంత్రి గా ఉన్నపుడు మాత్రమే బి'సిల జీవితాలలో వెలుగులు వస్తాయి. రాజ్యాధికారం లో అందరికి సమాన అవకాశాలు కల్పించాలి. ప్రతిభ ఆధారంగా బి'సిలను ప్రొతాహిస్తే వికసిత భారత్ లక్ష్యం నెరవేరి భారత్ ప్రపంచానికి దిక్సూచి అవుతుంది.

**ప్రజాస్వామ్యం - సమాన వాటా**

ప్రజాస్వామ్య దేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా' సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం' సామాజిక సమానత్వం 'సమైక్యత సమగ్రత ' ఆర్థిక సమానత్వం సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు ' 'బి' సి ల ప్రాతినిధ్యం దేశంలో బి'సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు రాజకీయ హక్కులు భద్రత రక్షణ కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 78 ఏళ్ల స్వాతంత్ర భారత్‌లో రాజకీయ రంగంలో బి'సి ల ప్రాతినిధ్యం14 శాతం దాట లేదని వెల్లడించింది.

కేంద్రమంత్రి వర్గంలో'రాష్ట్ర మంత్రివర్గంలో లోకసభ రాజ్యసభ రాష్ట్ర అసెంబ్లీలో కౌన్సిల్ ల్లో ' బి' సి ల ప్రాతినిధ్యంపై జరిగిన సర్వేలో ఆసక్తి కరమైన అంశాలు వెళ్ళడైనాయి. దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించక పోవటం వల్ల బి' సిల సంక్షేమం అభివృధి ఆశించిన మేరకు జరుగలేదు.78 యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక 'ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం బి 'సిలకు జరుగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు .అన్ని రంగాల్లో బి' సి లకు అన్యాయం జరిగడం శోచనీయం. బి 'సి'లు అన్నిరంగాల్లో నిర్లక్ష్యం రాజ్యాంగంలో చట్ట సభలకు ఎస్సీ' ఎస్టీ లకు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టి దేశ జనాభాలో 56 శాతం వున్న బి'సి లకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్ ప్రవేశ పెట్టక అణిచివేశారు.

**ఉద్యోగ రంగంలో బిసిల శాతం తక్కువ**

దేశంలో ఉద్యోగ రంగంలో బిసిల వాటా 9 శాతం' పారిశ్రామిక రంగంలో బిసిల వాటా 1 శాతం మాత్రమే వుంది. ప్రైవేట్ రంగం ఉద్యోగాల్లో బిసిల వాటా 5 శాతం దాటలేదు.

**పీడిత కులాల సంక్షేమం :** ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత తాడిత దళిత ఉపేక్షిత వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ 'వైద్య:విద్య రంగాలలో సమగ్ర వికాసం కోసం కృషి చేస్తూ వుంటే మన దేశంలో పీడిత కులాలను అణిచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉంచడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన "అందరికీ విధ్య" "అందరికీ వైద్యం" "అందరికీ "ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బి'సి సాధికారిత అధ్యయన కమిటీ కేంద్ర ప్రభుత్వం 78 ఏళ్ల స్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం వున్న బి' సి ల సామాజిక 'ఆర్థిక' రాజకీయ. విధ్య' వైద్యరంగాలలో శాస్త్ర సాంకేతిక 'వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్ని రంగాలలో బి'సిలు ఎదుర్కొంటున్న సమస్యల మీద బిసిల అభివృధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల పలితాల పట్ల సామాజిక వేత్తలు ఆర్థిక వేత్తలు పాలనావేత్తలు న్యాయ నిపుణులతో అధ్యయన కమిటీ వేసి బిసిల సాధికారిత పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి.

**కులగణన**

బి'సిలకు సబ్ ప్లాన్ బి 'సి ల జనాభా గణన కులాల వారిగా జనాభా గణన చేసి కులాల వారిగా పథకాలు రూపొందించాలి బి 'సి లకు సబ్ ప్లాన్ అమలు చెయ్యాలి . బీ' సీ ల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోకసభ 'రాజ్య సభ 'రాష్ట్ర అసెంబ్లీలో' కౌన్సిల్ ల్లో బి' సి లకు సీట్లు రిజర్వ్ చేస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టాలి. 78ఏళ్ల లొ చట్టసభ ల్లోకి ప్రవేశించని కులాలకు(కుమ్మర' కమ్మరి' ఉప్పర 'సగర లాంటి సంచార జాతి ) రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభా లో బి.సి ల వాటా ఎంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి.

**బిసిలకు శిక్షణ ఇవ్వాలి**

బి 'సి లకు రాజ్యాంగం ప్రాధమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం రిజర్వేషన్స్ కేంద్ర 'రాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు కేంద్ర రాష్ట్ర 'ఉమ్మడి జాబితా' స్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణులచేత శిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగం పట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. పరిపాలన సామర్థ్యం మాకే ఉందిమేము మాత్రమే పాలించగలం అని అంటున్న అగ్రకులాల నాయకులకు బీ' సీ'లు పాలనలో ప్రతిభలో తక్కువ కాదని చాట వలసిన అవసరం ఆసన్నమైంది.

**బి'సీల ఐక్యత.. రాజ్యాధికారం**

పార్టీలకు అతీతంగా బీ'సీలు ఐక్యం కావాలి. ప్రజాస్వామ్య శాంతి యుత పద్ధతిలో బీసీలు రాజ్యాధికార సాధన కొరకు ఉద్యమించాలి. మేము ఎంతో మా వాటా అంత అంటూ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితో మనదేశ భవిష్యత్తును మార్చాలి. రాజ్యాంగ లక్ష్యాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజిక న్యాయ సాధనలో బి'సిలు ముందుకు సాగాలి. దశాబ్దాలుగా రాజ్యాధికారానికి దూరంగా ఉన్న బీ'సీలు ఐక్యం కావడం వల్ల రాజ్యాంగం కల్పించిన సమాన అవకాశాలను అందిపుచ్చుకోవడమే కాని అగ్రవర్ణాలకు వ్యతీ రేకం కాదు. భవిష్యత్తు తరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే బీ'సీల్లో ఐక్యత 'చైతన్యం వెల్లివిరియాలి. బలపడాలి. బి' సి లకుచట్ట సభల్లో 50 శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. కేంద్ర ప్రభుత్వం జనాభాలో 56 శాతం వున్న బి'సి' లకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశ పెట్టాలి .56 శాతం జనాభా వున్న బి 'సి:లకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించటానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్లో బీ' సీ బిల్లు ప్రవేశ పెట్టి బి 'సి ల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బి'సిల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగాప్రభుత్వంకార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయాత్తం కావాలని ఆశిద్దాం.

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక,**
**కరీంనగర్**
**9440245771**

## తెలుగు విశ్వవిద్యాలయం "సాహితీ పురస్కారం" సయ్యద్ నశీర్ అహమ్మద్ ప్రతిభకు తార్కాణం

ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన "ఆజాద్ హింద్ ఫౌజ్ : ముస్లిం పోరాటయోధులు" (484 పుటలు) చరిత్ర గ్రంథానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం "సాహితీ పురస్కారం" ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 20,116 రూపాయల నగదు, పురస్కార జ్ఞాపికను హైదరాబాద్, నాంపల్లి లోని విశ్వవిద్యాలయానికి చెందిన నందమూరి తారక రామారావు కళామందిరంలో నవంబరు 12వ తేదిన జరగనున్న పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో నశీర్ అహమ్మద్ కు అందజేస్తామని విశ్వవిద్యాలయం సహాయ సంచాలకులు శ్రీ రింగు రామమూర్తి మంగళవారంనాడు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాల ప్రధానోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కె.వి. రమణాచారి %ఊూ%, విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయం పూర్వపు ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు హాజరు కానున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రస్తుత ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించనున్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన త్యాగమయ సాహసోపేత మహత్తర పాత్రను వివరిస్తూ నశీర్ అహమ్మద్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రాసి వెలువరించారు. ఆయన రాసిన పలు గ్రంథాలు ఆంగ్లం, హిందీ, ఉర్దూ, కన్నడ, తమిళం, గుజరాతీ భాషలో అనువాదమయ్యాయి. చరిత్ర రచనా రంగంలో సయ్యద్ నశీర్ అహమ్మద్ కృషికి గుర్తింపుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2017లో ఆయనకు " కీర్తి పురస్కారం " అందజేసి సత్కరించింది. ప్రస్తుతం "సాహితీ పురస్కారం" తో నశీర్ అహమ్మద్ ను తెలుగు విశ్వవిద్యాలయం మరోమారు గౌరవించటం పరిశోధనాత్మక చరిత్ర రచనా రంగాన నశీర్ ప్రతిభకు తార్కాణం కాగలదు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

మన దేశ పిల్లల ఆరోగ్యం చాలా దారుణంగా ఉంటున్నది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ పిల్లల వృధా 18.7%, పిల్లల పెరుగుదల 35.5% మరియు పిల్లలలో పోషకాహార లోపం 13.7% ప్రాబల్యం గురించి వివరాలను అందించినది ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన ఒక అధ్యయనం ప్రకారం దేశంలో 6-23 నెలల మధ్య వయస్సు గల 77% మంది శిశు వులు కనీస ఆహార వైవిధ్యాన్ని పొందడం లేదు దీని మిశ్రమం తల్లి పాలు, ధాన్యాలు, మూలాలు మరియు దుంపలు, చిక్కుళ్ళు మరియు గింజలు, పాల ఉత్పత్తులు, మాంసపు ఆహారాలు, గుడ్లు, విటమిన్ 'ఏ' అధికంగా ఉండే పండ్లు లేదా కూరగాయలు మరియు ఇతర పండ్లు మరియు కూరగాయలతో సహా ఎంపిక చేయబడిన ఎనిమిది ఆహార సమూహాలలో కనీసం ఐదు ఆరోగ్యకరమైన పెరుగుదలకు తోడ్పడగలవు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం, 88.5% మంది వయస్సు గల వారు ఆహార వైవిధ్య ప్రమాణాలను అందుకోవడంలో విఫలమవుతున్నారు నాణ్యత లేని ఆహారం పిల్లల మనుగడ, పెరుగుదల మరియు అభివృద్ధికి మాత్రమే కాకుండా వారి అలవాట్లు సామర్థ్యాలకు కూడా అత్యంత ముఖ్యమైన అవరోధాలలో ఒకటి. కనీస ఆహార వైవిధ్యాన్ని నిర్ధారించడానికి అనేక అవరోధాలు ఎదురవుతున్నాయి. వీటిలో అత్యంత భయంకరమైనది ఆహార ద్రవ్యోల్బణం గత 12 నెలల్లో పప్పుల ధర 10% పెరిగినది మెజారిటీ భారతీయులు, మాంసాహారులు కూడా, పప్పు దినుసుల నుండి వృద్ధికి కీలకమైన పోషకాలైన ప్రోటీన్‌ను పొందుతున్నారు. ఐక్యరాజ్యసమితి సంస్థల బృందం నివేదిక ప్రకారం 55.6% మంది భారతీయ జనాభా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోలేకపోతున్నారు. మహిళలను ప్రతికూలంగా ప్రభావితం చేసే లింగ వివక్ష మరొక అడ్డంకి. తల్లులలో కనీస ఆహార వైవిధ్యం లేకపోవడం వల్ల పిల్లలు ఆకలి బాధతో అలమటిస్తున్నారు తల్లుల మధ్య విద్యా స్థాయి పిల్లల ఆహార వైవిధ్యాన్ని ప్రభావితం చేస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలకు ప్యాక్ చేసిన ఆహారం గ్రామీణ ప్రాంతాల్లో ఆహార బడ్జెట్‌లో 21% మరియు పట్టణ ప్రాంతాల్లో 27% వారి ఆహార అవసరాలను తీర్చగలదనే తప్పు నమ్మకం కూడా ఉంది. ఆహార భద్రతకు సంబంధించిన విధానాలు పిల్లలు మరియు వారి ఆహారపుటలవాట్లపై అసంఖ్యాక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించడానికి విస్తృత చర్యలు చేపట్టాలి వారి శక్తి సామర్థ్యాలు పెరుగుదలకు పౌష్టిక ఆహారం అందించుటకు ప్రభుత్వం విస్తృతంగా తగిన ఏర్పాటు చేయాలి.

**దండంరాజు రాంచందర్ రావు, 9849592958**

# స్వాతంత్రోద్యమంలో గ్రంథాలయల పాత్ర కీలకం

- గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా గొల్ల అంజయ్య పదవి స్వీకారం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6 (జనం సాక్షి)**

స్వాతంత్ర ఉద్యమంలో గ్రంథాలయ పాత్ర కీలకమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా గొల్ల అంజయ్య పదవి బాధ్యతల చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం లో చైర్మన్ పదవి బాధ్యతల స్వీకారం అనంతరం పోతిరెడ్డిపల్లి చౌరస్తాలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో నేను, నాది, నా కుటుంబం, నా సంపాదన అనే భావం ఉంటున్నదని ఇది ఆందోళనకరమని పేర్కొన్నారు. గతంలో ప్రజలలో మనం అనే భావన ఉండేదని మనం అనే భావన ఏకతకు బాటలు వేస్తుందన్నారు. పిల్లలకు విద్యతో పాటు సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలన్నారు .సంస్కారం లేని విద్య నిరర్థకం అన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు ఏది మంచి ఏది చెడు అని తెలుసుకునే వివేకం అందించేది పుస్తకాలు మాత్రమేనని అన్నారు. మన దేశ స్వతంత్ర ఉద్యమంలో గ్రంథాలయాలు కీలకంగా పనిచేశాయ న్నారు. గ్రంథాలయాల ద్వారా చదువుకొని ఎంతో మంది ఉన్నత స్థాయికి ఎదిగారు అన్నారు. ప్రతి వ్యక్తిలో ప్రశ్నించే తత్వం ఉండాలన్నారు. ప్రజాస్వామ్యంలో నియంతృత్వం పెరిగితే విప్లవాలు వస్తాయన్నారు .అదే ప్రశ్నించే తత్వం పెరిగితే ప్రజాస్వామ్యం పరిడ విల్లుతుందన్నారు. దీంతో దేశం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందన్నారు. నేడు ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ లకు బానిసలు అవుతూ పుస్తకాలకు దూరమవుతున్నారన్నారు. పత్రికల్లో వచ్చే ప్రాధాన్యమైన వార్తలు సంపాదకీయం చదవడం లేదని వాట్సప్ చూస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మనిషి జీవన విధానాన్ని పుస్తకాలు మారుస్తాయని ఆ తర్వాత కుటుంబమే మారుస్తుందని తెలిపారు. మహనీయులంతా పుస్తకాలతో గడిపి సమాజానికి మార్గదర్శకులుగా మారారన్నారు. రాజకీయాలంటే ఎన్నికలు ఓట్లు కొనుగోలు పదవులు కాదని భవిష్యత్తు గురించి ఆలోచన ఉండాలని సమాజానికి సేవ చేయాలనే తపన ఉండాలన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత ఉందని గత పది సంవత్సరాల నుండి గ్రంథాలయ సెస్ సెస్ ప్రభుత్వం నుండి రావడం లేదన్నారు. సిబ్బంది నియామకాలు లేక గ్రంథాలయాల నిర్వాహనకు ఇబ్బంది ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గ్రంథాలయాల లో సమూల మార్పులు తీసుకొచ్చి రాబోయే రెండేళ్లలో జ్ఞాన సమాజాన్ని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**టేక్మాల్ నవంబర్ 6 (జనంసాక్షి)**

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం ప్రారంభమైన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మొదలగు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా టేక్మాల్ మండలం కోరంపల్లి గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వే తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే ద్వారా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని ,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక ,ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారంలో పూర్తి వివరాలను నింపాలని,ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం టేక్మాల్ తహసిల్దార్ తులసి రామ్, మండల అభివృద్ధి అధికారి విటల్, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కోట్‌పల్లి అభివృద్ధికి కృషి చేయండి

**తాండూర్ ఎమ్మెల్యేను కలిసిన కోట్‌పల్లి నాయకులు**

**కోట్ పల్లి, నవంబర్ 06( జనం సాక్షి):**

కోట్ పల్లి అభివృద్ధికి కృషి చేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డిని కోట్ పల్లి నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోట్‌పల్లి నాయకులు మాట్లాడుతూ..20 గ్రామాల కు కేంద్రంగా ఉన్న కోట్ పల్లి మండల కేంద్రం అభివృద్ధిలో వెనుకబడిందని కోట్ పల్లి అభివృద్ధికి కృషి చేసేందుకు నిధులు కేటాయించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లినారు. దాంతో పాటుగా మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఓసి సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ.... తప్పకుండా నిధులను కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారి లో కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డకింది అంజయ్య, మాజీ మాజీ సర్పంచులు నక్కల విజయలక్ష్మి, శివానందం. ఉప సర్పంచ్ రియాజ్, కోట్ పల్లి మాజీ మత్స్య శాఖ అధ్యక్షులు నక్కల బందేయ్య, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, అభిమానులు తదితరులున్నారు

# రైతును రాజు చేయడమే లక్ష్యం

**ఎమ్మెల్యే యెన్నం**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దివిటిపల్లి రైతు వేదిక వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. బిఆర్ఎస్ నాయకులు రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారు దళారీ వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ప్రయత్నాలు చేస్తూ, రైతును గోసకు గురిచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇక వారి ఆగడాలు సాగవని, ఎవరు కూడా బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మివద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేసి, రైతును రుణ విముక్తి చేసిందని ఆయన స్పష్టం చేశారు. రైతులకు మద్దతు ధరను కల్పిస్తున్నామని, మొట్టమొదటి సారిగా సన్నారకం కు గిట్టుబాటు ధరతో పాటు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని, చివరి గింజ వరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేస్తామని, కొనుగోలు చేసిన 48 గంటల లోపే రైతు అకౌంట్ లోకి డబ్బులు జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దళారులను నమ్మి మోస పోరాదని ఆయన రైతులకు సూచించారు. రైతులకు సేవ చేయాల్సిన సమయం వచ్చిందనీ, కాబట్టి రైతులకు అందరికీ ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, రైతులందరూ మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యం అమ్మే విధంగా రైతులను చైతన్యం చేయాల్సిన బాధ్యత డైరెక్టర్ల మీద ఉందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కౌన్సిలర్లు హన్మంతు, ఖాజా పాషా, చిన్న, నాయకులు శివశంకర్, జె.చంద్రశేఖర్, చెర్ల శ్రీనివాస్, అనుపటి ఆంజనేయులు, శ్రీనివాస్ యాదవ్, శివప్రసాద్ రెడ్డి, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న రైతు సమస్యలపై ధర్నా

**నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**

**కొల్చారం నవంబర్ 06 (జనంసాక్షి)**

కొల్చారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఈనెల తొమ్మిదో తేదీన రైతు సమస్యలపై ధర్నా చేసేందుకు మాజీ మంత్రి హరీష్ రావు రానున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. కొల్చారం బస్టాండ్ నుంచి మండల కాంప్లెక్స్ ఆవరణలో బుధవారం స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన చిన్నగంపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలతో గద్దెనెక్కి రైతులకు రైతుబంధు నిలిపివేయడం, రుణమాఫీ సక్రమంగా చేయకపోవడం, ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు ఈ ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే వెంట కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాంపల్లి గౌడ శంకర్ గుప్తా, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల యువత అధ్యక్షుడు కోనాపూర్ సంతోష్ రావు, సిడిసి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముత్యం గారు సంతోష్ కుమార్, కొరబోయిన కాశీనాథ్, చిట్యాల యాదయ్య, తుక్కాపూర్ ఆంజనేయులు, పాండ్ర వెంకటేశం,ఆరే రవీందర్,సురేష్ గౌడ్,ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగూర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించాలి

**కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్**

**ఎల్బీనగర్, నవంబర్6 (జనం సాక్షి )**

కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరు సహకరించాలని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కోరినారు .హస్తినాపురం డివిజన్ తుల్జా భవాని నగర్‌లో కుల గణనపై జరిగిన సర్వేలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పటేల్, డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్, కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తాము ఇచ్చిన వివరాలను సర్వే కొచ్చిన అధికారులు నమోదు చేసుకుంటారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల కులగణన సర్వేన విజయవంతం చేయాలని ఇంటి యజమాని కిరాయిదారుడు అందరూ తమ తమ వివరాలను ఇవ్వాలని కోరారు.

# మానవ రహితంగా మురుగునీటి సమస్య దూరం

**జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్**

**జవహర్ నగర్, నవంబర్ 6 (జనంసాక్షి)**

మున్సిపల్ కార్పొరేషన్ మ్యాన్ హోల్స్ ను ఇప్పటిదాకా పారిశుద్ధ్య కార్మికులే శుభ్రం చేసేవారని, కాలుష్యంతో కార్మికులు అనారోగ్యం బారిన పడెవారని ఇకపై జెట్టింగ్ యంత్రంతో మానవరహితంగా మురుగునీటి సమస్యను దూరం చేయవచ్చని మేయర్ శాంతి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్‌లో మురుగునీటి కాలువల్లో చెత్త చెదారం నిల్వ ఉండకూడదని జెట్టింగ్ యంత్రాన్ని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షం కురిస్తే ఎక్కడికక్కడే నీరు నిలిచిపోయేదని, దీంతో ప్రజలు అవస్థలు పేడేవారని అన్నారు. జెట్టింగ్ యంత్ర పరికరంతో భవిష్యత్తులో మురుగు సమస్య రాకుండా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, కార్పొరేటర్లు వేణు, పానుగంటి బాబు, నవీన్ కుమార్, రోజా, శారాద, నాగరాణి వెంకటేశ్ గౌడ్, మేనేజర్ నగేష్ పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలపై డాబార్ అవగాహన ప్రచారం

**ఖైరతాబాద్, నవంబర్ 06 (జనం సాక్షి) :**

భారత దేశంలో పెరుగుతున్న ఊబకాయం సమస్యను దృష్టిలో ఉంచుకుని శారీరక ఫిట్‌నస్‌పై అవగాహన పెంచేందుకు డాబర్ హనీ ఒక సరికొత్త టీవీ ప్రచా రాన్ని ప్రారంభించినట్లు డాబర్ ఇండియా మార్కె టింగ్ విభాగాధిపతి వరుణ్ గట్టాని బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ లాన్సెట్ ప్రచురిం చిన ఒక అధ్యయనం ప్రకారం భారతదేశంలో 20 ఏళ్లు దాటినవారిలో 4.4 కోట్ల మంది మహిళలు, 2.6 కోట్ల మంది పురుషులు ఊబకాయంతో బాధ పడుతున్నారని పేర్కొన్నారు. నిశ్చల జీవనశైలి, పేలవమైన ఆహారపు అలవాట్ల కారణంగా పెరుగు తున్న ఊబకాయం రేటుతో భారత దేశంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యల గురించి బాలీవు డ్ నటుడు అక్షయ్ కుమార్ నటించిన ఈ సరికొత్త టీవీ ప్రచారం చెబుతుందని తెలిపారు.

# గృహ నిర్మాణ శాఖపై గుసగుసలు

- గతంలోని సిబ్బంది వెనక్కి రావాలని ఆదేశాలు
- ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై ముసలి కన్నీరు

**వనపర్తి బ్యూరో నవంబర్ 06 (జనంసాక్షి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ పేరుతో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని ఆనాటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకం సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ రాను రాను రాజు గుర్రం గాడిది అయిందన్నట్లు గృహ నిర్మాణ శాఖ నిర్వీర్యమైపోయింది. 2014 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రాష్ట్రాల విభజన జరిగింది, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2023 వరకు ఈ రాష్ట్రాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పరిపాలించారు. గతంలో ఉన్న గృహ నిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పూర్తిగా గృహ నిర్మాణ శాఖలో పనిచేస్తున్న రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులను డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్ తో పాటు, ప్రతి జిల్లాలో ఉన్న జిల్లా మేనేజర్ ఉద్యోగులతో పాటు ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో గృహ నిర్మాణ శాఖలో కీలకంగా పనిచేసిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు వర్క్ ఇన్స్పెక్టర్లు, కాంట్రాక్ట్ ఏఈలు, డేటా ఎంట్రీ ఆపరేటర్, ఉద్యోగులను తొలగిస్తూ ఆనాటి కెసిఆర్ ప్రభుత్వం వెంటనే ఆదేశాలు జారీ చేసి ఈ రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖ లేకుండా ప్రభుత్వమే స్వయంగా కాంట్రాక్టర్లను నియమించి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూములు ఇండ్లు మంజూరు చేస్తామని ఇందిరమ్మ గృహ నిర్మాణ శాఖలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని లక్షల కోట్ల రూపాయల నిధులను దుర్వినియోగం చేసిందని అందుకే గృహ నిర్మాణ శాఖను ఆ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగిస్తున్నామని గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఆనాటి నుంచి పది సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖ గూడు లేక కూడు లేక గోసతో ప్రజలు లబ్ధిదారులు లబోదిబో అంటూ ఇండ్ల నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో 2023 డిసెంబర్ ఎన్నికల్లో తిరిగి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం

ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పేరుతోనా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని తెరపైకి తెచ్చింది. ఇందిరమ్మ గృహ నిర్మాణాల కోసం గ్రామాలలో పట్టణ ప్రాంతాలలో వార్డులలో ఇందిరమ్మ కమిటీల పేర్కొన కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలను కూడా నియమించింది. ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం గతంలో గృహనిర్మాణ శాఖలో పనిచేసిన 242 మంది ప్రభుత్వ ఉద్యోగులను తిరిగి గృహ నిర్మాణ శాఖలోకి డిప్యూటేషన్ పై తీసుకోవడానికి ఆదేశాలు జారీ చేసింది, ఈ ప్రక్రియను వేగంగా చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తుంది, గతంలో గృహ నిర్మాణ శాఖలో పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగులు ఇప్పటికే సగం మంది పదవీ విరమణ పొందారు, మిగిలిన కొంతమంది వివిధ శాఖలలో పనిచేస్తున్నారు. అలాంటి ఉద్యోగులను తిరిగి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో పనిచేసే విధంగా వాళ్ళ సేవలను కొనసాగించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్రంలో నిరుద్యోగులు గతంలో 10 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి గవర్నమెంట్‌లో కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు 700 మంది దాకా వర్క్ ఇన్స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఔట్సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు ఉన్నప్పటికీ ప్రభుత్వం మాత్రం వాళ్ళ పట్ల చిన్నచూపు చూస్తూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గతంలో పనిచేసిన ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకుంటామని చెప్పిన నేటి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇతర శాఖ మంత్రుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయి. ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే గతంలో ఇచ్చిన అనేక పథకాలకు నిధులు లేక నిలిచిపోయిన సంగతి తెలిసినప్పటికీ మళ్ళీ తెరపైకి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వేగవంతంగా అమలు చేస్తామని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిన సంగతి విధితమే కానీ ఈ పథకం అమలు కోసం నిధులు ఏ విధంగా ప్రభుత్వం సమకూరుస్తుందని లబ్ధిదారులు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి, ఉన్న పథకాలకు నిధులు లేవు కానీ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం పేరుతో నా స్థానిక ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మోసం చేయడానికి ఒక కుట్ర చేస్తుందని ప్రజల్లో ఇప్పటికీ బలంగా వినిపిస్తుంది, ప్రభుత్వం చేస్తున్న మోసాల పట్ల రాష్ట్రంలోని బలమైన ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ పార్టీ ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయడానికి కంకణం కట్టుకున్నట్టు తెలుస్తుంది, మొత్తం మీద ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలు కావాలంటే ముఖ్యంగా విధులతో పాటు తగినంత సిబ్బంది ఎంతో అవసరం కానీ ప్రభుత్వం మాత్రం ఏదో ఒకటి చెప్పడం కాలం గడపడం సర్వసాధారణంగా జరుగుతున్న విషయంగా ప్రజలు భావిస్తున్నారు. ఈ పథకం ఏ విధంగా అమలు అవుతుందో తొందరలోనే బయటపడనుంది.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

**మాజీ గృహ నిర్మాణ శాఖ ఉద్యోగి కవిత డిమాండ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పనిచేసిన ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అప్పట్లో పని చేసిన మాజీ డేటా ఎంట్రీ ఆపరేటర్ పలుస కవిత డిమాండ్ చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 2007 సంవత్సరం నుంచి 2014 వరకు తెలంగాణ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కీలకంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పనిచేశారని అందులో వర్క్ ఇన్స్పెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు ఉన్నారని, అన్ని రకాల ఉన్నత విద్య , సాంకేతిక విద్య కలిగిన ఉన్న దాదాపు 700 మంది ఈ రాష్ట్రంలో గృహ నిర్మాణ శాఖలో పనిచేశారని ఆమె తెలిపారు. అలాంటి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విధుల్లోకి తీసుకుంటామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆమె డిమాండ్ చేశారు, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం తెలంగాణలో అమలు కావాలంటే గతంలో పనిచేసిన రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా చాలా ముఖ్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే టిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అమలు చేసిన పథకాన్ని రద్దుచేసి నిరుద్యోగులను రోడ్లపై తిప్పిన సంగతి గుర్తు చేశారు, ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా గృహ నిర్మాణ శాఖలో ఎంతో అనుభవం కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు అవకాశం కల్పించాలని ఆమె కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07 నవంబర్ 2024

## రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్‌కు 6వ స్థానం

### జడ్చర్ల సిఐని ప్రశంసించిన డీజీపీ

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన 459 మొబైల్ ఫోన్లు కనుగొని సంబంధిత వ్యక్తులకు అందించినందున జడ్చర్ల పోలీసు స్టేషన్‌కు రాష్ట్ర స్థాయిలో 6వ స్థానం దక్కింది. ఈ సందర్భంగా జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి ని డీజీపీ జితేందర్ కార్యాలయానికి పిలిపించి అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర స్థాయిలో జడ్చర్ల పోలీస్ స్టేషన్ కి 6వ స్థానం దక్కడంతో జిల్లా ఎస్పీ డి. జానకి జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ మొబైల్ ఫోన్లు కనుగొనడం, వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించడం ద్వారా ప్రజలకు మంచి సేవను అందించారనీ, ఫోన్ మిస్ అయిన పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి ఇది చాలా ఊరట కలిగించే విషయమని ఎస్పీ అన్నారు.

# కులవృత్తులకు పెద్దపీట

- కాటమయ్య కిట్లతో గీత కార్మికులకు భరోసా
- బీసీలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగడం కోసమే కుటుంబ సమగ్ర సర్వే
- శిక్షణతో పాటు ఉచితంగా కాటమయ్యకిట్ల పంపిణీ
- మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ

**సంగారెడ్డిప్రతినిధి, నవంబర్ 6(జనంసాక్షి):**

కుల వృత్తులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలు అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించి, జహీరాబాద్, మెదక్ పార్లమెంట్ పరిధిలో 60 కాటమయ్య కిట్లను లబ్ది దారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి టీఎస్ ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ గీతా కార్మికులు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని అలాంటిది ఇంకా ముందు జరగకుండా ఉండడం కోసం ప్రభుత్వం వెనుక బడిన తరగతుల శాఖ తరపున గీత కార్మికులకు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ కాటమయ్య కిట్లు గీత కార్మికులకు ఆత్మస్థైర్యం ఇస్తాయన్నారు. ప్రమాదాల బారిన పడకుండా కాపాడుతాయి అన్నారు. బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఎదగడం కోసం తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కుటుంబ సర్వే వల్ల రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి ప్రభుత్వానికి తెలుస్తుందని దానికి అనుగుణంగా ప్రభుత్వం వారి సంక్షేమం కోసం బతకాలు చేపట్టి వారి ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయునట్లు తెలిపారు. అత్యంత పురాతన వృత్తి ఆయన గీత కార్మిక వృత్తిని ప్రోత్సహించడం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గీత వృత్తిలో చెట్లపైనుండి పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది శాశ్వత అంగవైకల్యం పొందారని అలాంటి సంఘటనలు ఇక ముందు పునరావృతం కాకుండా ఉండటం కోసం ఎక్సైజ్, బీసీ సంక్షేమ శాఖల తరపున గీత కార్మికులకు శిక్షణ ఇచ్చి కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వివిధ గ్రామాలకు చెందిన గీత కార్మిక సహకార సంఘాలు గీత కార్మిక సంఘాలు ద్వారా ఈత కళ్ళు, నీరా, తాటికల్లు అమ్ముతూ సుమారు 3500 గీత కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వారి కుటుంబాలను వెలుగుల నింపడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో గీత కార్మికులు ప్రమాదాల బారిన పడి సుమారు 750 మంది వరకు చనిపోయినట్లు అలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య కిట్లు ఉపయోగపడతా యన్నారు. అంతరించిపోతున్న కులవృత్తులను ప్రోత్సహించి ఆధునిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీరా విక్రయ కేంద్రాలను ప్రభుత్వం ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నిరా విక్రయం కేంద్రాలను ప్రోత్సహించడం ద్వారా గీత కార్మికుల కుటుంబాలలో వెలుగులు నింపడానికి తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి,జిల్లా వెనకబడిన తరగతుల అధికారి జగదీష్, జిల్లా ఎక్సైజ్ సూపరిన్టెండెంట్ నవీన్ చంద్, జిల్లా కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, కార్యదర్శి రమేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వే తప్పులు లేకుండా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరేటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం నారాయణపేట మండలంలోని జాజాపూర్ తో పాటు ధన్వాడ మండల కేంద్రంలో సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్లు సర్వే చేస్తున్న ప్రక్రియను ఆమె పర్యవేక్షించారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్‌లో రెండు ఇళ్లు, ధన్వాడ మండల కేంద్రంలో మరో రెండు ఇళ్ళల్లో కొనసాగుతున్న సర్వేను క్షుణ్ణంగా ఆమె పరిశీలించి, ఏమైనా అనుమానాలు వ్యక్తం

అవుతున్నాయా? అని ఎన్యుమరేటర్లను అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ఇళ్లకు స్టిక్కర్లు వేయడం పూర్తవుతుందని అడిగారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటలలోపు ప్రజలు ఇళ్ల వద్దే ఉంటారని, ఆ సమయం లో సర్వే సజావుగా కొనసాగే అవకాశం ఉందని అధికా రులు కలెక్టర్ కు విన్నవిం చారు. సమయ అనుకూల తను బట్టి అందుబాటులో ఉన్న ఎన్యుమరేటర్ల సర్వే చేపట్టాలని ఆమె సూచించారు. ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇండ్లను సందర్శించి, స్టిక్కర్లు వేసి ఇండ్ల జాబితా రూపొందించడం జరుగుతుందని అనంతరం ఈనెల 9 నుంచి సర్వేకు ప్రభుత్వం రూపొందించిన 75 కాలాంశా లలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లో సర్వే మొదలు పెట్టాలని, సర్వే గురించి గ్రామాల్లో టామ్ టామ్ వేయించాలన్నారు.ఎన్యూ మరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మొఘలప్ప,నారాయణపేట ఎంపీడీవో వినోద్, ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాష్, తహసిల్దార్ సింధుజ, మండల ప్రత్యేక అధికా రులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం విత్తన చట్టాన్ని సవరించాలి

### తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి

**మెదక్ బ్యూరో, నవంబర్ 6 (జనంసాక్షి):**

కేంద్రం విత్తన చట్టంలో మార్పులు తీసుకురావాలి..ప్రైవేట్ కంపెనీల ఆధిపత్యం తగ్గించడానికి దానికి అనుగుణంగా రాష్ట్రంలో విత్తన చట్టం రావాలని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ సుంకేట అన్వేష్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. విస్తరణ అధికారులతో స్థానికంగా రైతులు వ్యవసాయానికి వాడుతున్న వివిధ రకాల విత్తనాలు దిగుబడులు నష్టపోయిన రైతుల వివరాలు రానున్న కాలంలో సాగులో ఏ విత్తనాలను వినియోగించేందుకు రైతులు సిద్ధం గా ఉన్నారో.. తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రయోజనాలు కాపాడేందుకే విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుందని, రాబోయే ఖరీఫ్ సీజన్ లో సబ్సిడీ విత్తనాలు అందించే చర్యలు చేపడతామని రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల కొత్త కొత్త ఆకర్షణీయ ప్యాకెట్లతో మోసపూరిత మాటలతో మోసపోకుండా తమ ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన విత్తనాలు ఇచ్చేందుకు

ప్రయత్నంచేస్తున్నామన్నారు. విత్తనాభివృద్ధి సంస్థ అందించే విత్తనాలు వాడాలన్నారు.నాణ్యతలేని విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు చేపడుతాం సొసైటీలు, ఆగ్రోస్‌ల ద్వారా విత్తనాలు విక్రయిస్తాం, మారుతున్నా కాలానికి అనుగుణంగా విత్తనాలను తయారు చేస్తాం అని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకంటే ముందు ఏపీ సీడ్ ఉంటే గత ప్రభుత్వం విత్తనాభివృద్ధి సంస్థను విస్మరించిందని, రైతులకు సేవ చేసేందుకు ప్రభుత్వం ముందుంది ప్రయివేట్ కంపెనీలకు రైతు ప్రయోజనం ఉండదని.. కేవలం లాభాల కోసమే పనిచేస్తారని చెప్పారు విత్తన చట్టం మార్పు తెస్తామని ప్రస్తుతం ఉన్న చట్టం రైతంగానికి వ్యతిరేకంగా ఉంది కేంద్రం రైతుకు ఉపయోగ పడే చట్టం తేవాలి రైతుకు పంట నష్టం జరిగినప్పుడు సాయం చేసే చట్టం తేవాలి అన్నారు. గతంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంతో పాటు ఆ ప్రభుత్వంలోని సీడ్స్ కార్పొరేషన్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలియజేశారు. మంచి దిగుబడి ఇచ్చే అన్ని రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను తమ కార్పొరేషన్ ద్వారానే అందించడానికి శతవిధాల కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఇందుకు గాను సహకార సంఘాల చైర్మన్‌లు, అధికారులు విశేష కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు మెదక్ గోవింద్, సంగారెడ్డి శివప్రసాద్, సిద్దిపేట రాధిక డిసివోలు, మెదక్ కరుణ, సంగారెడ్డి కిరణ్ కుమార్, సిద్దిపేట నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్లు హనుమంత్ రెడ్డి అనంతరెడ్డి తెలంగాణ విత్తన అభివృద్ధి కార్పొరేషన్ మేనేజర్లు సంధ్య, రాజు కోటిలింగం, రైతు సంఘ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ఏడీఏలు పిఎసిఎస్ చైర్మన్లు, ఆగ్రో రైతు సేవ కేంద్రం డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలకు బస్సులు

- విద్యార్థులకు రవాణ సౌకర్యం మెరుగు
- మంత్రులు కొండా, దామోదర

**సంగారెడ్డిప్రతినిది, నవంబర్ 6(జనంసాక్షి):**

సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాలకు సిఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన బస్సును బుధవారం రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ బస్సు అందుబాటులోకి రావడం వల్ల మెడికల్ విద్యార్థుల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, ఇది విద్యార్థుల ప్రయాణ సౌలభ్యానికి తోడ్పడుతుందని మంత్రులు తెలిపారు. సిఎస్ఆర్ నిధులు వినియోగించడం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెడికల్ కళాశాల సేవలు విస్తరించడానికి ఒక గొప్ప అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ గీతామాధురి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిధులున్న..నిర్లక్ష్యం ఎవరిది

**గుంతలుగా మారిన రోడ్డు**
**మున్సిపల్ పాలకవర్గం మండిపాటు**

**పెబ్బేరు నవంబర్ 6 (జనంసాక్షి)**

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని చందంగా పెబ్బేరు మున్సిపాలిటీ అభివృద్ధి మారిందని ఎద్దేవా చేశారు. బుధవారం పెబ్బేరు పురపాలక కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ , వైస్ చైర్మన్ ఎం.కర్రెస్వామి, కౌన్సిలర్లు పార్వతి మేకల సునీత, విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెబ్బేరు అభివృద్ధి అదో గతిగా మారిందని విమర్శించారు. వనపర్తి రోడ్డు నిర్మాణానికి సహకరించడం లేదని, ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం తగదన్నారు. ఇల్లు కోల్పోయిన బాధితులకు వారు కోరుకున్నచోటే ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని చెప్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు బాధితులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ సహకరించుకోవాలని, ఇప్పటికే టఫ్ ఐడిసిలో నిధులు ఉన్న నిర్లక్ష్యం ఎవరిది అన్నట్లుగా పట్టణ ప్రజలు పాలకవర్గాన్ని విమర్శిస్తున్నారని, ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ నాయకులు ఇల్లు కోల్పోతున్నప్పుడు అడ్డుకున్నది వారే అని, నేడు మరోరకంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. సుభాష్ చౌరస్తా నుండి పెజెపి కెనాల్ వరకు రోడ్డు అవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ఇదే రోడ్డుపై ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నారని, వారికి కనపడలేదా పరిస్థితి అని విమర్శించారు. రాజకీయాలకతీతంగా అభివృద్ధికి సహకరించుకోవాలని, ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని హితవు పలికారు. సెంట్రల్ లైటింగ్, కంచిరావుపల్లి నుండి పిజెపి కార్యాలయం వరకు రోడ్డు అభివృద్ధికి ఏడు కోట్లు మంజూరయ్యాయని, వీటి నిర్మాణానికి నిధులు విడుదల చేశారు. టెండర్, అగ్రిమెంట్ కాంట్రాక్టర్ కప్పగించిన పనులు చేయడం లేదని, విమర్శించారు. ఇప్పటికైనా అభివృద్ధి విషయంలో రాజకీయాలు పక్కన పెట్టాలని, కోరారు పెబ్బేరు అభివృద్ధి దిశగా తక్షణమే నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

## కుటుంబ సర్వే ఇండ్ల జాబితా తయారీ ప్రారంభం

### యెనుగొండలో హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లాలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) అన్ని గ్రామాల్లో ప్రారంభమైంది. బుధవారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోనీ యెనుగొండ(5 వ వార్డ్)లో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బాగంగా ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో బాగంగా ఈ నెల 6,7,8 తేదీల్లో ఎన్యూమరేటర్‌లు ఇండ్ల జాబితా తయారీ, ప్రతి ఇంటికి స్టికర్ అంటించడం జరుగుతుందని అన్నారు. ఈ సర్వేలో వివిధ శాఖల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొంటారని, ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు హాజరై మధ్యాహ్నం నుండి సర్వేలో పాల్గొంటారని తెలిపారు. సర్వేకు వచ్చిన ఎన్యూమరేటర్ లకు ఇంటి యజమానులు, కుటుంబ సభ్యులు పూర్తి సమాచారం అందించి సహకరించాలని తెలిపారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు దగ్గర ఉంచుకోవాలని సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. అనంతరం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ప్రయోజనాలు కల్పించేందుకే "సోషియో ఎకనామికల్ సర్వే" చేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సర్వే ద్వారా అర్హులైన పేదలను

గుర్తించి ప్రభుత్వ పథకాలను అందించేందుకు ఈ సర్వే ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి కుటుంబానికి చెందిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి అసలైన పేదలకు ప్రభుత్వం నుంచి ఇచ్చే సంక్షేమ పథకాలు ఇంకా సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు వనజ, ఖాజా పాషా, శాంతయ్య, తిరుమల వెంకటేష్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన సర్వే సమగ్రంగా నిర్వహించాలి

### జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న

**హత్నూర, నవంబర్ 6 (జనం సాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, కుల గణన ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈఓ స్వప్న సర్వే సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో గురువారం ప్రారంభమైన కుల గణన సర్వే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ప్రతీ ఇంటికి తిరుగుతూ కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, సభ్యుల వివరాలు సవివరంగా తెలుసుకుని నమోదు చేయాలని సర్వే బృందానికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, మాజీ సర్పంచి కొన్యాల వెంకటేశం, నాయకులు కొన్యాల సతీష్, ఇబ్రాహీం, సాయి, మహేష్ తదితరులు ఉన్నారు.

## అధికారులు మారిన అవస్థలు తప్పడం లేదు

- సమస్యల కేంద్రంగా పాలమూరు విశ్వవిద్యాలయం
- ఏబీవీపీ పాలమూరు యూనివర్సిటీ శాఖ అధ్యక్షులు కృష్ణకుమార్ డిమాండ్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పాలమూరు యూనివర్సిటీ రోజురోజుకీ సమస్యల సుడిగుండంల మారుతుందని, యూనివర్సిటీలోని విద్యార్థుల సమస్యలను ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం మాత్రం శూన్యం మని ఏబీవీపీ పాలమూరు యూనివర్సిటీ అధ్యక్షులు కృష్ణకుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యూనివర్సిటీ రిజిస్టర్ మధుసూదన్ రెడ్డికి, హాస్టల్ వార్డెన్ సంధ్యారాణిలకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలోని సమస్యలతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని, బాలికల వసతి గృహం పూర్తయి సంవత్సరం దాటిన అందుబాటులోకి రాకపోవడంతో ఒక్కో రూములో ఎనిమిది నుంచి పదిమంది విద్యార్థినిలు ఉంటూ తీవ్ర అవస్థలకు గురవుతున్నారన్నారు. దీనికి తోడు వసతి గృహాలలో త్రాగునీటి సమస్యతో పాటు ఆహార సమస్యలు అధికమవుతున్నాయన్నారు. ఉడికి ఉడకని అన్నం, నీళ్ల సాంబారుతో మెనూ అందిస్తూ ఫిజులు మాత్రం

ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీలో అడ్మిషన్ పొందాలంటే స్పెషల్ ఫీజు కింద 1800 రూపాయలు వసూలు చేస్తున్నారని, 1800 చెల్లించనీ అభ్యర్థిని అడ్మిషన్ తీసుకోవడంలేదని, ఇదేమిటని ప్రశ్నిస్తే ఏ ఒక్క అధికారి సరైన సమాధానం చెప్పడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు స్పందించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ శాఖ ఏబీవీపీ సెక్రటరీ శివకుమార్, జాయింట్ సెక్రెటరీ నాగేష్, అకాడమిక్ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్, ఆదిత్య, విష్ణువర్ధన్ , సాయికృష్ణ, కేశవులు, సింధు ప్రియ, అనిత, పూజ, ప్రియాంక, కవిత, యామిని, తదితర నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హన్వాడ మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతులను రుణవిముక్తులను చేశామని గుర్తు చేశారు. దళారులను నమ్మి మోసపోరాదని రైతులకు ఆయన హితవుపలికారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు పండించిన పంటను అమ్ముకోవాలని, వారికి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో డబ్బు జమ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డిఆర్డీఏ పిడి నర్సింహులు, తాహసిల్దార్ కిష్టానాయక్, ఎంపిడిఓ యశోద, ఎవో కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సొసైటీ చైర్మన్ వెంకటయ్య, నాయకులు నవనీత, యాదిరెడ్డి, వెంకటయ్య, కేశవులు, గంగపురి, యండి కలీం, రాములు, ఆంజనేయులు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే దేవాలయాల అభివృద్ధి

**హైదరాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదాయశాఖ చేపట్టిన అభివృద్ధి పనులు సామాన్య భక్తులకు ఎంతో ఊరటనిచ్చా యని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటి (వైటిడిఎ) ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఖర్చు వివరాలను కచ్చిత త్వంతో సమర్పించాలని మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని దేవాదాయ మంత్రిత్వశాఖ కార్యాల యంలోని కాన్ఫరెన్స్ హాలులో వైటిడిఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఆలయ అభివృద్ధి పనులపై మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించా రు. వైటిడిఏ ఏర్పాటు, చేపట్టిన పనులు, భూసేకరణ, గత ప్రభుత్వ హయాంలో అర్థాంతరంగా అభివృద్ధి పనులను నిలిపివేయడానికి గల కారణాలను మంత్రి సురేఖ వైటిడిఏ వైస్ ఛైర్మన్ కిషన్ రావును అడిగి తెలుసుకున్నారు. అసమగ్ర సమాచారంపై మంత్రి సురేఖ అసంతృప్తిని వ్యక్తం చేశారు. చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధిం చిన పరిపాలన అనుమతులు, డిపిఆర్‌ల సమర్పణ, బిల్లుల చెల్లింపు, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని గురువారంలోగా సమర్పించా లని మంత్రి వైటిడిఏ వైస్ ఛైర్మన్‌ను ఆదేశించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి పనులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా యాదగిరి గుట్ట ఆలయ ఈవో భాస్కర్ రావు మంత్రికి వివరించారు. దాదాపు 1000 మంది భక్తులు కొండ పై నిద్రించేందుకు వీలుగా డార్మెటరీ హాలు నిర్మాణం, గత ప్రభుత్వ హయాంలో ఆలయ పునర్నిర్మాణం తర్వాత కొండపైకి వెళ్ళకుండా నిషేధించిన ఆటోలను తిరిగి కొండపైకి రవాణా సేవలు అందించేందుకు అనుమతించడంతో దాదాపు 300 మంది ఆటో కార్మికులకు జీవనభృతి కలిగినట్లు ఈవో మంత్రి సురేఖకు తెలిపారు. నిత్యం వేలాదిమంది స్వామివారిని దర్శించుకుంటున్న నేపథ్యంలో ప్రసాదం కౌంటర్ల పెంపు, ప్రత్యేక దర్శనం క్యూలైన్ వద్ద నీడ కోసం షెడ్డు ఏర్పాటు, పాలిచ్చే తల్లుల కోసం ఆలయ ప్రాంగణంలో, వ్రత మండపం వద్ద ప్రత్యేకంగా లాక్టేషన్ గదుల ఏర్పాటు, కొండ పైన ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటు, ప్రతినిత్యం ఆలయంలో నిర్వహించే శ్రీస్వామి వారి విశేష సేవలు భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్ సిడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు ఈవో భాస్కర్ రావు మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం హంగు, ఆర్భాటాలకు పోయిందే తప్ప, సామాన్య భక్తులు దైవదర్శన సమయంలో ఎదుర్కొంటున్న కష్టాలను అసలు పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఓ వైపు యాదగిరి గుట్ట క్షేత్ర ప్రాశస్త్యం ఇనుమడించేలా, స్వామివారి మహాత్మ్యాన్ని చాటేలా చర్యలు చేపడుతూనే, మరోవైపు సామాన్య భక్తులకు కనీస సౌకర్యాల కల్పనకు ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. యాదగిరి గుట్టను వైభవోపేతంగా తీర్చిదిద్దేందుకు సమర్థవంతమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్) కెఎస్ శ్రీనివాస రాజు, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత్ కొండిబా, అడిషనల్ సెక్రటరీ కృష్ణవేణి, ఆర్జేసి రామకృష్ణారావు, వైటిడిఏ వైస్ ఛైర్మన్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కిషన్ రావు, యాదగిరి గుట్ట ఈవో భాస్కర్ రావు, వైటిడిఏ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## నార్సింగిలో కుటుంబ సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,నవంబర్ 6 (జనం సాక్షి) :** నార్సింగి మున్సిపాలిటీ, కోకాపేట కమ్యూనిటీ హాల్లో జరిగిన సమగ్ర కుటుంబ సర్వే సమావేశం ను మున్సిపాలిటీ చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న ప్రతి కుటుంబం సర్వేతో సహకరించి వారికి కావాల్సిన వివరాలు అందించాలని ఈ సర్వేపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, పూర్తి సమాచారాన్ని అందించే వారికి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల విజయబాబు, మండల అధ్యక్షులు ఆర్ నరసింహ, మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు జి.శివారెడ్డి, ప్రత్తి శ్రీకాంత్ రావు, ప్రత్తి ప్రవీణ్, దుర్గేష్ యాదవ్, అమరేందర్ రెడ్డి, యాదమ్మ లక్ష్మీ ప్రవళిక, నాయకులు వినోద్ గౌడ్, పొన్న శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, సర్వే వివరాలు సేకరించే ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నేరస్థులకు శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు ఇన్వెస్టిగేషన్ చేయాలి

- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉండి న్యాయం అందించాలి
- మల్టీ జోన్ -2 ఐజి వి సత్యనారాయణ

**నవాబుపేట నవంబర్ 6 (జనం సాక్షి) :** పోలీస్‌స్టేషన్‌లో ఎటువంటి ఫైల్ పెండింగ్‌లో ఉండొద్దని ప్రతి కేసులో నేరస్థునికి శిక్ష పడేవిదంగా చర్యలు తీసుకోవాలని, ఇన్వెస్టిగేషన్ అధికారి క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చేసి నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకూడ చూడాలని మల్టీ జోన్-2 ఐజి వి సత్యనారాయణ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లాలోని నవాబు పేట్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఐజికి జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, పోలీస్ అధికారులతో గౌరవందనంచేవారు. అనంతరం నవాబుపేట పోలీస్ స్టేషన్ పరిసరాలను, పోలీస్ స్టేషన్ ఫైల్స్‌ను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్‌లోని కేసుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. కేసుల ఛేదనలో మంచి ప్రతిభ కనబరుస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకోరావాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే న్యాయం అందించి, జిల్లాలో ప్రజలకు పోలీస్ వ్యవస్థ పట్ల నమ్మకం కలిగించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటువంటి నేరాలు జరగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని దానికి అనుగుణంగా పెట్రోలింగ్ నిర్వహిస్తూ విజిబుల్ పోలీసింగ్ చేయాలని, ఎవరైనా అనుమానాస్పదంగా ఉంటే తనిఖీలు చేయాలని సూచించారు. అక్రమ వ్యాపారాలు, సమస్యలు సృష్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి ,మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ నవాబ్ పేట్ ఎస్ఐ , సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## విగ్రహాల ధ్వంసంనికి స్వచ్ఛందంగా బంద్ నిర్వహించిన వ్యాపారస్తులు

**శంషాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) :** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలోని హనుమాన్ దేవాలయంలో మంగళవారం జరిగిన విగ్రహాల ధ్వంసంనికి నిరసనగా బజరంగ్దళ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. బజరంగ్ దళ్, బీజేవైఎం, బిజెపి నాయకులతో కలిసి శంషాబాద్ మున్సిపాలిటీలో భారీ ర్యాలీ నిర్వహించారు. విగ్రహాల ధ్వంసానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ర్యాలీ నిర్వహించారు. హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసన వ్యక్తం చేస్తూ విచారణను త్వరగా పూర్తి చేసి నిందితులను గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, బుక్క వేణుగోపాల్, నందకిషోర్, కౌన్సిలర్ అమృత సుధాకర్ రెడ్డి,కోన్నెమొల్ల శ్రీనివాస్, బాత్కు శ్రీనివాస్ యాదవ్, నాన్న వాళ్ళ కుమార్ యాదవ్, దేవేందర్, రాజు రెడ్డి, రాహుల్, జిత్తు, మహిపాల్ రెడ్డి, మొండే కుమార్ యాదవ్, బల్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వేను ప్రారంభించిన బిజెఎంసి మేయర్ లతా ప్రేమ్ గౌడ్

**రాజేంద్రనగర్, నవంబర్ 6 (జనం సాక్షి) :** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల సహకరించాలని బీజేఎంసీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. బుధవారం ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మేయర్, కమిషనర్ శరత్ చంద్ర ఇంకేంటి సర్వే చేసి స్టిక్కింగ్ ప్రక్రియను 5 , 6వ డివిజన్లలో ఎన్విరేటర్ల తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కుటుంబ సర్వే ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, అదేవిధంగా కులగణనతో రిజర్వేషన్లు కేటాయించే ప్రక్రియలో ప్రధాన భూమిక పోషిస్తుందని ఈ సర్వే నేటి నుంచి నవంబర్ 30వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సర్వేలో కార్పొరేషన్ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు పూర్ణ, ఇమ్రాన్, సైదులు, అస్లాం , మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిపిఆర్ కాలనీలో 12 లక్షల వ్యయంతో పార్క్ అభివృద్ధి

**అల్వాల్, నవంబర్ 6(జనం సాక్షి):** మచ్చ బొల్లారం జిపిఆర్ (గుమ్మడి పాండు రంగారెడ్డి) కాలనీలో 12 లక్షల రూపాయల వ్యయంతో పార్కు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, ఆర్టికల్చర్ అధికారి నవీన్‌తో కలసి శంకుస్థాపన చేశారు పార్క్ లో పిల్లలకు ఉపయోగపడే ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్, మొక్కలు నాటే పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో నిర్వాసి తుల సంక్షేమ సంఘం సభ్యులు కృపాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆనంద్, జలందర్‌రెండ్డి, కిరణ్, ప్రమీలారెడ్డి, రమేష్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సురేందర్, వెంకటేష్, విష్ణు, దేవా, వెంకటేష్ గౌడ్, నర్సింగ్, వెంకట్, మరియు శ్రీనివాసరెడ్డి, భాగ్యశ్రీ, జి. సుమిత్ర దేవి పాల్గొన్నారు

## పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేత రమారెడ్డి

**ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా కార్యాలయం ప్రారంభోత్సవానికి రావలసిందిగా ఆహ్వానించిన రామారెడ్డి**

**కూకట్ పల్లి నవంబర్ 06(జనంసాక్షి):** పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీని శేరిలింగంపల్లి నియోజక వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రమారెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలియ జేస్తూ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం రమారెడ్డి శుక్రవారం ప్రారంభం కానున్న తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత నూతన కార్యాలయ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రాన్ని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీకి ఆమె అందజేశారు.

## ఏర్పుమళ్ళలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన పిఎసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ

**బొంరాస్ పేట, నవంబర్6 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం పిఎసిఎస్ అధ్యక్షులు జయకృష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యము విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకన్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,ఇన్చార్జి ఏపిఎం సత్యయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు,కార్యదర్శి, కోశాధికారి సంతోష, వసంత, అంజమ్మ, వివోఏ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లప్ప గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమేష్ రాథోడ్, ఏఈఓ శైలజ, కారోబార్ సుభాన్, రైతులు కృష్ణయ్య,రమేశ్, వెంకటయ్య, అంజిలయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కలను తొలగించాలి

**కడ్తాల్ మండల ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించిన పోతుగంటి అశోక్**

**కడ్తాల్ నవంబర్ 6 (జనంసాక్షి):** కడ్తాల్ మండల కేంద్రంతోపాటు,పలు గ్రామాలలో కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని మండల తహసిల్దార్ ముంతాజ్,కు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కడ్తాల్ మండల కేంద్రంలో నేషనల్ హైవే (డివైడర్) పై,అన్మాస్ పల్లి రోడ్డుకు,తలకొండపల్లి రోడ్డు,కు ఇరువైపుల మరియు మండల కేంద్రంతో పాటు ప్రతి వెంచర్లో కొనో కర్పస్ మొక్కలను తొలగించేందుకు సంబంధిత శాఖ అధికారులకు మరియు 24,గ్రామపంచాయతీల కార్యదర్శులు యుద్ధ ప్రాతిపదికన ఆదేశాలను జారీ చేయాలని విన్నవించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనో కార్పస్ మొక్కల వల్ల ప్రజలకు శ్వాసకోస వ్యాధులు, చర్మ వ్యాధులు, ఎలర్జీస్ వ్యాధులు సంభవిస్తున్నాయని తెలిపారు. అంతే కాకుండా కనీసం పక్షులు కూడా వాటిపై వాలని పరిస్థితి నెలకొంది అని ఉన్నారు. భూగర్భ జలాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు మేధావులు సూచించారు.కొనో కార్పస్ మొక్కలు వెంటనే తొలగించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కడ్తాల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్,తుమ్మలూరు పురుషోత్తం,బీసీ సెల్ మండల అధ్యక్షులు యాదయ్య,రాజేందర్ గౌడ్,లక్పతి నాయక్,నరేష్ నాయక్,మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే కాంగ్రెస్ సర్కార్‌తో యుద్ధమే

- ఎస్సి వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలి
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (జనంసాక్షి):** ఎస్సి వర్గీకరణను అమలు చేయకపోతే కాంగ్రెస్ సర్కార్ తో యుద్ధమే కొనసాగుతుందని, సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే అసెంబ్లీ సాక్షిగా దేశంలో మేమే మొదట వర్గీకరణ అమలు చేస్తామని, అన్ని నోటిఫికేషన్లకు వర్తించేలా ఆర్డినెన్సు తెస్తామని మోసపు మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ నమ్మకద్రోహం చేస్తున్నాడని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు.ఎస్సి వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావడానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగల ధర్మయుద్ధ మహాసభను బుదవారం తుక్కుగూడ లో కళ శ్రీ గార్డెన్ లో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సభకు ఎంఆర్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ అధ్యక్షత వహించగా మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి నమ్మితే ఎంత మోసం చేస్తాడో టీచర్ల ఉద్యోగాల నియామకాలతో తేలిపోయిందని, 11 వేయిలకు పైగా ఉద్యోగాల్లో ఎస్సి వర్గీకరణ లేకపోవడం వలన మాదిగ, మాదిగ ఉప కులాలు తీవ్రంగా నష్టపోయాయని, మరల గ్రూపు 1,2,3,4 ఉద్యోగాలు, వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగాలను కూడా మనకు దక్కకుండా రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.ఎస్సి వర్గీకరణను అమలు చేయడానికి నిర్లక్ష్యం ఎందుకని, పక్క రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాలు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ అమలు చేస్తుంటే దేశంలో నేనే మొదట అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి కాలయాపన చేస్తున్నాడని విమర్శించారు.కాంగ్రెస్ మాటలకు, చేతలకు చాలా వ్యత్యాసం ఉంటుందని మాటలను నమ్మి మోసపోవడం కాదు, తను ఆడే కమిషన్ నాటకాలు, మాటలతో మభ్యపెట్టడం కాదు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలుపరచు అని హితవు పలికారు. ఎస్సి వర్గీకరణ లేకుండానే ఉద్యోగాలను భర్తీ చేయడమంటే మాజాతుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడమేనని ఆలస్యం చేయకుండా తక్షణమే ఎస్సి వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ, జాతీయ కళమండలి అధ్యక్షులు, సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, కేశపగా రాంచందర్ మాదిగ ఏం ఎస్ ఎఫ్ స్టేట్ సెక్రటరీ భైరపోగు శివకుమార్ మాదిగ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు భాను, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజి, మహేష్, మహిళా నాయకురాలు సలోని, సౌజన్య, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు..

## ఉద్యోగులు సమయ పాలన పాటించాలి

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**హైదరాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్‌లోని మేయర్ టౌన్ ప్లానింగ్, హెల్త్, వెటర్నరీ విభాగాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులు సకాలంలో హాజరు కాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బందిని ఏ సమయానికి వస్తున్నారు. సమయపాలన పాటిస్తున్నారా అంటూ ప్రశ్నించారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి ఆలస్యం వచ్చిన వారికి ఏ చర్యలు తీసుకున్నారో నివేదిక పంపాలని అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి అన్ని విభాగాలకు సర్క్యులర్ పంపించడం జరిగిందని, ఇప్పటి వరకు కొన్ని విభాగాల నుండి ఎలాంటి నివేదిక పంపలేదని, మేయర్‌కు అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి వివరించారు.

ఇంఛార్జి సిఎం అండ్ హెచ్ఓఏ సమయానికి వస్తున్నారు అని సిబ్బందిని అడగడంతో జేసి శానిటేషన్ జోక్యం చేసుకొని ముషీరాబాద్ సర్కిల్ లో ఏఎం అండ్ హెచ్ఓగా పని చేస్తున్నందున అక్కడ పని పూర్తి చేసుకొని మధ్యాహ్నం వరకు ఇక్కడకు వస్తున్నారని మేయర్ కు తెలిపారు. రావడానికి ఒక సమయం అంటూ లేదా అని ప్రశ్నించడంతో మధ్యాహ్నం 2 గంటల వరకు హెడ్ ఆఫీసుకు వస్తారని జేసి వేణుగోపాల్ రెడ్డి వివరణ ఇచ్చారు.

ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారు? ఎంత మంది పనిచేస్తున్నారని ఇంఛార్జి అసిస్టెంట్ కంట్రోల్ ముత్యం రాజును మేయర్ అడగడంతో 23 మంది మాత్రమే పని చేస్తున్నారని,కొందరికి ఇతర సర్కిళ్లకు కూడా ఇంఛార్జి బాధ్యతలు ఉన్నట్లు తెలిపారు. అందరూ తమ తమ పరిధిలో పలు ఆకస్మిక తనిఖీ చేయాలని రోజు వారి తనిఖీలు చేయని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం వెటర్నరీ విభాగంలో పరిశీలించారు. కార్యాలయానికి సిబ్బంది సకాలంలో హాజరు అవుతున్నారా అంటూ ప్రశ్నించడంతో సిబ్బంది కార్యాలయానికి తొందరగానే వస్తున్నామంటూ చెప్పడం అందరూ సకాలంలో హాజరు కావలెనని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ఇంతకు ముందు కూడా రెండు సార్లు అన్ని విభాగాల్లో ఆకస్మిక తనిఖీలు చేయడం జరిగిందని, ఆయా విభాగాల సిబ్బంది ఉదయం 10:30 వరకు రావాలని, గ్రేస్ టైం మరో 10 నిమిషాలు ఉంటుందని, 10:40 నిమిషాల వరకు ఆఫీస్ కు రాని సిబ్బందికిఒక మాసంలో మూడు రోజులు ఆలస్యంగా హాజరుకు ఒక క్యాజువల్ లీవ్ కట్ చేయడం జరుగుతుందని, క్యాజువల్ లీవ్ లేనట్లైతే ఈ.ఎల్ కట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెల నివేదిక అందజేయాలని జీహెచ్ఎంసిలోని అన్ని విభాగాలకు మేయర్ ఆదేశాలు జారీచేసినట్లు మేయర్ తెలిపారు. మేయర్ వెంట అడ్మిన్ అడిషనల్ కమిషనర్ నళిని పద్మావతి ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07 నవంబర్ 2024
తెలంగాణ

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**నలగొండ బ్యూరో,నవంబర్ 5,(జనం సాక్షి)**
ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా గోదాం వద్ద ఏర్పాటుచేసిన సెక్యూరిటీని, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు విజయ్,కృష్ణమూర్తి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## టు వీలర్ వాహనాల బహిరంగ వేలం

### ప్రొహిబిషన్, ఎక్సైజ్ నాంపల్లి స్టేషన్ నందు

### ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడిన వాహనాలు

మర్రిగూడ, నవంబర్ 6,( జనం సాక్షి)
టూవీలర్ వాహనాల బహిరంగ వేలం, ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడిన వాహనాలు, నల్లగొండ జిల్లా నాంపల్లి మండలం ఎక్సైజ్ నాంపల్లి స్టేషన్ నందు ఎక్సైజ్ కేసులో సీజ్ చేయబడిన వాహనాలను గురువారం నవంబర్ 7 ఉదయం 11 గంటలకు వేలం పాట జరుగుతుందని ఆసక్తి గలవారు 3000 డిపాజిట్ చేసి వేలం పాట లో పాల్గొనవచ్చని , వేలంపాట ముగిసిన తర్వాత 3000 రూపాయలను తిరిగి ఇచ్చేస్తామని నాంపల్లి ఎక్సైజ్ సీఐ సైదులు ఒక ప్రకటనలో తెలిపారు.

### సర్వేకై ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు

## ప్రజలు సహకరించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ నవంబర్ 06 (జనంసాక్షి) :**
సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.బుధవారం ప్రారంభమైన సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని బి టి ఎస్ కాలనీలో ఆమె తనిఖీ చేశారు. మీడియా ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ,ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని,అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చిసహకరించాల్సిందిగా కోరారు.రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని,తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని,ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని,అనంతరం సర్వేకు ప్రభుత్వం రూపొందించిన సుమారు 75 కాలంలలో వివరాల సేకరణ చేపట్టడం జరుగుతుందని చెప్పారు.ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు,ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమరేటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని పునరుద్ఘాటించారు.సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని,ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు.సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని,ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను అన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోని అందరు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సమగ్ర సర్వే విషయంపై విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని ఆదేశాలు జారీ చేశారు.సమగ్ర సర్వేకు వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు,మండల ప్రత్యేక అధికారి లేదా మున్సిపల్ కమిషనర్,జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ అధికారిగా నియమించడం జరిగిందని, అంతేకాక ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్, ఆకస్మిక తనిఖీల ద్వారా కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నట్లు ఆమె తెలిపారు.నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యుమరేటర్లు తదితరులు ఉన్నారు.

## లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి..

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్..

### 3 ఫేజ్, విద్యుత్ ఏర్పాట్ల పనుల కోసం హెడ్ మాస్టర్ కు 50 వేల రూపాయల చెక్కు అందజేత..



**ఖమ్మం రూరల్, నవంబర్ 06(జనంసాక్షి) :**
జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆరవ తరగతి క్లాస్ రూం లోకి వెళ్లి ఉపాధ్యాయురాలు గణితం బోధిస్తున్న తీరును పరిశీలించి బోర్డుపై గణిత పాఠాన్ని పిల్లలకు సులువుగా అర్థమయ్యే విధంగా కలెక్టర్ బోధించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం, సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు, పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు, జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల విద్యార్థులు తాము నిర్దేశించుకున్న గమ్యాలను ప్రతి రోజూ ఉదయం లేవగానే ఒకసారి డైరీలో రాసుకొవాలని అన్నారు. గమ్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటినుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు, ఆటలలో ముందు ఉండాలని అన్నారు. ప్రతిరోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం, ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులు వారి ఆరోగ్యం, ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఎనిమిది లక్షల రూపాయలతో చేపట్టిన టాయిలెట్ మరమ్మత్తు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ మొదలగు పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో తరగతి గదులలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసి అవసరమైన ఎలక్ట్రికల్ పనులు, 2 ఫేజ్ ను 3 ఫేజ్ విద్యుత్ సరఫరా కన్వర్షన్ పనులు వెంటనే చేపట్టేందుకు కలెక్టర్ 50 వేల రూపాయలు చెక్కును ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిల వివరాలు సమర్పించాలన్నారు. పాఠశాలలో అవసరమైన ఫర్నిచర్, ఇతర వసతుల ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంసన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ జితేష్

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, (నవంబర్ 6) జనంసాక్షి :**
జిల్లా గ్రంథాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తనిఖి చేశారు. ఈ సందర్భంగా అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల కు కల్పిస్తున్న సౌకర్యాలు, పుస్తకాలు చదువుకోవటానికి శాశ్వత సభ్యత్వం ఎంత వసూలు చేస్తున్నారు, వారికీ ఇచ్చే పుస్తకాలను రిజిస్టర్ మైంటైన్ చేస్తున్నారా లేదా తదితర వివరాలను గ్రంథాలయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. తరువాత స్టోర్ రూమ్ లో కలియ తిరిగారు. వర్షం కురుస్తుందా, మరుగుదొడ్లు, ఫ్యాన్లు లైట్లు ఇతర సౌకర్యాలు ఉన్నాయా అనీ అక్కడి వారినీ అరా తీశారు పుస్తకాలకు ఇన్ వర్డ్ నెంబర్ ఉన్నదా లేదా అని ప్రశ్నించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో ఎంతో విలువైన , పురాతనమైన పుస్తకాలు ఉన్నాయని, వాటిని సరైన పద్ధతిలో భద్రపరచాలని సూచించారు. వాటినీ భద్రపరచడానికి గాను గోడకి అలమారాలు ఏర్పాటు చేయాలని, పుస్తకాలు శుభ్రపరచడానికి వ్యాక్యూమ్ క్లీనర్ లను ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.అనంతరం కొత్తగూడెం తెలంగాణ భవన్ ప్రక్కన నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, జిల్లా గ్రంథాలయ అధికారి ఏం నవీన్ కుమార్, లైబ్రేరియన్ శ్రీమతి. జి. మృదులామణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని, తప్పుడు సమాచారం ఇవ్వద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం సూర్యాపేటలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా హౌస్ లిస్టింగ్ సర్వే ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఏ ఒక్క కుటుంబాన్ని కూడా విడిచిపెట్టవద్దని, అన్ని కుటుంబాలను సమగ్రంగా వివరాలు సేకరణ చేయాలని సూచించారు. ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావద్దని, వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. సర్వే నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఒక్క ఇంటిని కూడా వదలకుండా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని తెలిపారు. 16 వార్డు నందు 7 బ్లాకులు 1130 గృహాలు, 8 మంది ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్, స్పెషల్ అధికారులు నియమించడం జరిగిందన్నారు. ఈ నెల 6 నుండి 7 వరకు హౌస్ లిస్టింగ్ సర్వే చేస్తారని, 8 నుండి చేపట్టనున్న సమగ్ర ఇంటిని కుటుంబ సర్వేకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పకడ్బందీగా ఇంటింటి సర్వే నిర్వహించాలని, ఇందుకు సంబంధించి ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులను, జిల్లా నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. 8 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు.ఈ సర్వేలో ప్రతి కుటుంబం బుక్ లెట్ లో పొందుపరిచిన కుటుంబ వివరాలను నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఫారంలో అడిగిన అంశాల ఆధారంగా అన్ని అంశాలకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని, సమాచారంలో తప్పులు లేకుండా ఇవ్వాలన్నారు.పూర్తిస్థాయి సమాచారం సర్వేలో ఉంటే అన్నిటికీ ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో 23 మండలాలు , మున్సిపాలిటీలు కలిపి మొత్తం 357071 ఇండ్లు ఉన్నాయని, వీటి సర్వే నిమిత్తం 2601 మంది ఎన్యుమరెటర్స్, 263 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. సర్వే ప్రక్రియకు నియమించిన మండల, నియోజకవర్గ, జిల్లా, ప్రత్యేక అధికారులు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. సర్వే వివరాలను ఏ రోజుకారోజు డేటా ఎంట్రి చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి డేటా ఎంట్రీ సిబ్బందిని, కంప్యూటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డేటా ఎంట్రి జరిగినప్పుడు ఎన్యుమరెటర్స్ తప్పక ఉండాలని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే తీరును పరిశీలిస్తారని,ఎలాంటి సమస్య ఉత్పన్నమైన జిల్లా అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు.సర్వేకు ప్రజలు సహకరించాలని,సర్వేలో ఎలాంటి అపోహలకు గురి కావద్దని ప్రజలకు సూచించారు.సర్వే అంతా గోప్యంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు ,మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఆర్ఐ శ్రీధర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, సూపర్వైజర్ ప్రసిద్ధు, ఎన్యుమరెటర్ నాగమణి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ 2024 కు ఎంపికైన ప్రోగ్రాం అధికారిని అభినందించిన ఉపకులపతి

**నల్గొండ, నవంబర్ 06(జనంసాక్షి)**
భారత ప్రభుత్వ క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో నిర్వహించే వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ 2024, కంటింజెంట్ లీడర్ గా ఎంపికైన, కే ఎల్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల నడిగూడెం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎస్ కే జానీ పాషా ను మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు. రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనే తెలంగాణ ఎన్ ఎస్ స్ వాలంటీర్లకు నాయకత్వం వహించే కంటిన్జెంట్ లీడర్ గా వ్యవహరించనున్నట్లు డాక్టర్ మద్దిలేటి పసుల తెలిపారు. ఎస్.కె జానీ భాషను ఉపకులపతి మరియు రిజిస్ట్రార్ ఆచార్య అలవాల రవి అభినందనలు తెలుపుతూ తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్, కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ హరి పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు సవరణ పారదర్శకంగా ఉండాలి

### జిల్లా ఎన్నికల జాబితా పరిశీలకులు,ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 6 (జనంసాక్షి):** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం పారదర్శకంగా ఉండాలని జిల్లా ఎన్నికల జాబితా పరిశీలకులు, ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ తెలిపారు. బుధవారం మిని మీటింగ్ హాలులో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం పై యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఎన్నికల జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ కు జిల్లా గురించి వివరించారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రతి ఇంటిని సర్వే చేయాలనిఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వారా ప్రతి ఇల్లు సర్వే చేయాలని, ఓటరు జాబితా సవరణపై, యాప్ వినియోగంపై బూత్ లెవెల్ ఆఫీసర్లకు పూర్తిస్థాయి అవగాహన ఉండాలని, ఫామ్ 6, 7, 8 దరఖాస్తులు పెండింగ్ ఉండకుండా చూడాలని తెలిపారు. ఎ.ఆర్.ఓ లు, ఎ.ఇ.ఆర్.ఓ లు ప్రతి పోలింగ్ స్టేషన్ ను నిర్ణీత సమయంలో తనిఖీ చేయాలని సూచించారు. సర్వేలో కుటుంబాల వివరాలు, అడ్రస్ లు సరిగా పరిశీలించాలని, ఫోటోలు, అడ్రసులను, కొత్త పోలింగ్ కేంద్రాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించేలా రాజకీయ పార్టీలకు తెలుపాలని, డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితాలను రాజకీయ పార్టీలకు అందించాలని తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే పోలింగ్ స్టేషన్లను విజిట్ చేసి వివరాలు తెలుపాలని అన్నారు. తేదీ. 01-01-2025 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరిని ముందస్తుగానే గుర్తించి ఓటరు నమోదు చేపట్టాలని తెలిపారు.ప్రతి పోలింగ్ స్టేషన్ లో బూత్ లెవెల్ ఎజెంట్ నియమించి ప్రక్రియ ఎలా జరుగుతుందో చూడాలన్నారు. ఈ నెల 9, 10 వ తేదీలలో స్పెషల్ క్యాంపెనింగ్ డే ఉన్నందున ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కువగా ఓటరు నమోదు నమోదు అయిందని తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 2,21,589 మంది ఓటర్లుగా నమోదు చేసుకున్నారని, ఆలేరు లో 2,36,837 మొత్తం కలిపి జిల్లాలో 4,58,426 మంది ఓటర్లుగా నమోదు కావడం జరిగింది. సర్వీస్ ఓటర్లుగా భువనగిరి నియోజకవర్గంలో 56, ఆలేరు నియోజకవర్గంలో 106 మొత్తం 162 మంది సర్వీస్ ఓటర్లుగా నమోదు కావడం జరిగిందన్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలలో మహిళా ఓటర్ల శాతం ఘననీయంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు.29.10.2024 నుండి 28.11.2024 వరకు ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటర్ల తుది జాబితా 06.01.2025 రోజున తుది ఓటర్ల జాబితా విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డిఓ కృష్ణారెడ్డి, మండల తహసిల్దార్ లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది ,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేఓసిలో వెలువడే కలుషిత నీరు తాగి మూగ జీవాలు మృతి

### క్షణాలలో మృతి చెందిన 16 మేకలు

### మనుషుల ప్రాణాలు పోయిన ఇంతేనా అని ప్రశ్నిస్తున్న లచ్చగూడెం గ్రామస్తులు

### గతంలో కూడా ఆవులు మృతి చెందాయి

### మాకు ఎటువంటి సంబంధం లేదు అంటున్న సింగరేణి అధికారులు

**టేకులపల్లి, నవంబర్ 6 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని నుంచి బయటకు పంపే కలుషిత నీరు తాగి బుధవారం 16 మేకలు మృతి చెందాయి. నెల క్రితం ఇదే నీరు తాగి నాలుగు పశువులు మృతి చెందాయి. ఇంత దారుణమైన సంఘటనలు జరుగుతున్న సింగరేణి అధికారులు నమ్మకు నేర్తుతూ తమకు సంబంధం లేనట్లుగా తెలపడం పట్ల బాధిత ఏజెన్సీ గిరిజనులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయని ప్రాణాలు ఎప్పుడు గాల్లో కలిసి పోతాయో అర్థం కావడం లేదని లచ్చగూడెం గ్రామస్తులు తెలిపారు. బొగ్గ రవాణా జరిగే రహదారిపై చనిపోయిన మేకలతో ధర్నాకు దిగారు. సింగరేణి అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండి పడుతున్నారు. జబ్బ వెంకటేశ్వర్లు కు చెందిన మేకలు, కాపరి ముసలయ్య సుమారు 30 మేకలతో ఓసిసి పరిసర ప్రాంతంలో మేతకు తీసుకెళ్లాడు. మధ్యాహ్న సమయంలో ఆ మేకల్లో 16 మేకలు కనిపించలేదు. వాటిని వెతుక్కుంటూ ఉండగా ఓసి పరిసర ప్రాంతంలో అక్కడక్కడ మృతి చెందిన మేకలు పడి ఉన్నాయి. వాటిని సేకరించి రోడ్డుపై పెట్టి లారీలను నిలుపుదల చేసి ఆందోళనకు దిగారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ సింగరేణి అధికారులతో చర్చించారు. బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు మేకల రైతుకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, బోడు ఎస్సై పీ.శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని బాధిత రైతులు అధికారులతో చర్చిస్తున్నారు.

# ఉద్యోగులను రోడ్డున పడేసిన ఐటీ కంపెనీ



**హైదరాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) :** సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అవ్వాలి అనే కల ఉన్న ప్రతి ఒక్కరు తమ చదువు పూర్తయ్యాక వచ్చేది హైదరాబాద్ నగరానికి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇది సర్వ సాధారణం. ముందుగా మార్కెట్లో అవసరమైన టెక్ స్కిల్స్ నేర్చుకోవటానికి అమీర్ పేట్ వచ్చి నేర్చుకుంటుంటారు. ఐటీ ఉద్యోగం అనగానే హైదరాబాద్ లేదా బెంగళూరు ఈ రెండింటిలోనే తెలుగువారు ఎక్కువగా ఉంటుంటారు. అయితే ఇటీవలి కాలంలో హైదరాబాదులో వరుసగా అనేక చిన్న మధ్య స్థాయి ఐటీ కంపెనీలు వరుసగా బోర్డు తిప్పేస్తున్న వార్తలు చాలా మందిని కలవరానికి గురిచేస్తున్నాయి. కలల ఉద్యోగం సంపాదించాం అని సంతోషపడేలోగా కంపెనీ మూసివేయటం వంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. గతనెల మాదాపూర్ కావూరీ హిల్స్ ఏరియాలో ఇలాంటి సంఘటనే జరగగా తాజాగా మరోటి వెలుగులోకి వచ్చింది. ఈసారి మాదాపూర్ లోని ఏ అండ్ ఏ లేక్ ఫ్రంట్ భవనంలోని మొదటి అంతస్థులో కెరియర్ పీడీయా ఎడ్యుటెక్ లిమిటెడ్ అనే కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు కంపెనీ తమకు ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి కెరియర్ పీడీయా ఎడ్యుటెక్ లిమిటెడ్ ఐటీ ఉద్యోగాలు ఇప్పిచటంతో పాటు సొంతంగా ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీని కూడా కలిగి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఉద్యోగానికి అవసరమైన స్కిల్ శిక్షణ ఇప్పించేందుకు ఆశావహుల నుంచి గరిష్ఠంగా రూ.లక్షన్నర వరకు దండినట్లు తేలింది. ప్రస్తుతం కంపెనీ బోర్డు తిప్పేయటంతో చాలా మంది బాధితులు దీనిపై మాదాపూర్ పోలీస్టేషన్లో ఫిర్యాదు కూడా చేసినట్లు వెల్లడైంది. దీనికోసం అప్పులు కూడా చేసినట్లు కొందరు అభ్యర్థులు చెబుతున్నారు. మూడు నెలల ట్రైనింగ్ తర్వాత ప్లేస్మెంట్ ఇస్తామని తమకు తొలుత సంస్థ హామీ ఇచ్చిందని అయితే ప్రస్తుతం తాము దిక్కుతోచని పరిస్థితుల్లో మిగిలిపోయినట్లు వారు చెబుతున్నారు. అయితే కంపెనీ మాత్రం ఇది అసత్య ప్రచారంగా పేర్కొంటోంది.

రోజురోజుకూ ఇలాంటి ఘటనలు పెరగటానికి అసలు కారణం ఐటీ ఉద్యోగాలే కావాలని యువత వెంపర్లాటలో నకిలీ సంస్థలను ఆశ్రయించటమే. అవును ఈ నకిలీ సంస్థలు ఇప్పుడు పెద్ద పరిశ్రమ స్థాయికి చేరుకున్నాయి. వీటిలో ఇచ్చే అనుభవం నుంచి ఇంటర్వ్యూల వరకు అంతా పచ్చి మోసమే. ఉద్యోగం కావాలని సంప్రదిస్తే చాలు ట్రైనింగ్ నుంచి ప్లేస్మెంట్ వరకు అన్నీ తామే చూసుకుంటాం అంటూ లక్షల్లో దోచుకుంటున్నారు. కరోనా తర్వాత కాలంలో ఐటీ ఉద్యోగులకు ఒక్కసారిగా డిమాండ్ పెరగటంతో చాలా టెక్ కంపెనీలు సైతం అభ్యర్థులు ఫేక్ ఎక్స్‌పీరియన్స్ కలిగి ఉన్నట్లు తెలిసినప్పటికీ చూసీచూడనట్లు వదిలేశాయి. మరోపక్క పోలీసులు సైతం ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టడానికి ఫిర్యాదులు ముఖ్యమని అంటున్నారు. మ్నెత్తానికి బెంగళూరు తర్వాత అత్యధికంగా ఐటీ కంపెనీలను ఆకర్షిస్తున్న హైదరాబాద్ నగరం పేరును ఈ ఫేక్ కంపెనీలు మసకబారుస్తున్నాయి.

# దేవుడికే పన్ను నోటీసులు

- ధనిక దేవాలయం జీఎస్టీ బకాయిలు..!!

**న్యూఢిల్లీ, నవంబర్ 6 (జనంసాక్షి) :** పన్ను నోటీసులు సాధారణంగా వ్యాపారవేత్తలకు రావటం లేదా వ్యాపార సంస్థలకు రావటం వార్తల్లో వినిపిస్తూనే ఉంటుంది. అయితే ప్రస్తుతం దేశంలోని ఒక ప్రసిద్ధ ఆలయానికి జీఎస్టీ అధికారుల నుంచి నోటీసులు అందుకోవటంపై భక్తులు ఔరా అంటున్నారు. కేరళ తిరువనంతపురంలోని శ్రీపద్మనాభ ఆలయం పన్ను అధికారుల కన్ను పడింది. ఈ క్రమంలో ఆలయ నిర్వహణ కమిటీ నుంచి రూ.1.5 కోట్ల బకాయి జీఎస్టీని డిమాండ్ చేస్తూ సెంట్రల్ జీఎస్టీ నుంచి నోటీసులు వచ్చాయి. అయితే ఈ బకాయి ఇప్పటిది కాదని, దాదాపు 7 ఏళ్లుగా పెండింగ్ జీఎస్టీ మ్నెత్తం రూ.1.57 కోట్ల విషయంలో తాజాగా నోటీసులు ఇచ్చినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో ఆలయ అధికారులు ఇస్తున్న వివరణను పన్ను శాఖ తిరస్కరించటంతో సమస్య పరిష్కారం కాలేదు. వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయంపై ఆలయ నిర్వహణ కమిటీ జీఎస్టీని చెల్లించడం లేదని నోటీసుల జారీ ద్వారా వెల్లడైంది.

జీఎస్టీ పెండింగ్ వివాదంలో ఆలయానికి అద్దె నుంచి వచ్చిన ఆదాయం. భక్తులకు ఇచ్చే దుస్తులు, పద్మనాభస్వామి ఫొటోలు, ఊరేగింపులకు ఏనుగులను అద్దెకు తీసుకోవడం వంటి అంశాలున్నాయి. దీనిపై మీడియా ముఖంగా క్లారిటీ ఇస్తూ తాము సెంట్రల్ జీఎస్టీ అధికారులకు నోటీసులపై తమ వాదనను తెలియజేస్తామని బోర్డ్ ప్రకటించింది. మథిలకం కార్యాలయంలో తనిఖీల్లో ఆలయ కమిటీ వివిధ సేవలపై భక్తుల నుంచి పన్ను వసూలు చేసిందని అయితే దానిని తమ వద్ద డిపాజిట్ చేయలేదని తేలినట్లు జీఎస్టీ డిపార్ట్మెంట్ వెల్లడించింది. కానీ.. పద్మనాభస్వామి ఆలయ కమిటీ మాత్రం తాము రూ.1.5 కోట్లు చెల్లించక్కర్లేదని.. చట్టపరంగా వచ్చే వివిధ రాయితీల అనంతరం రూ.16 లక్షలు మాత్రమే మిగిలాయని చెబుతోంది.

జీఎస్టీ అధికారులు మాత్రం ఆలయ కమిటీ చెల్లింపు నిరాకరణపై కఠినంగా వ్యవహరించాలని నిర్ణయించింది. తాము నోటీసుల్లో పేర్కొన్న రూ.1.57 కోట్ల బకాయి చెల్లించకపోతే దీనిపై చట్టపరంగా తాము 100 శాతం పెనాల్టీతో పాటు అదనంగా 18 శాతం వడ్డీ చెల్లించాలని తాజా నోటీసుల్లో పేర్కొంది. దీనికి ముందు సైతం కేరళలోని అనంతపద్మనాభ స్వామి దేవాలయం అనేక మార్లు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం మ్నెదటి స్థానంలో ఉండగా.. పద్మనాభస్వామి దేవాలయం రెండవ ధనిక ఆలయంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆలయం కింద ఉన్న 6 సొరంగాల్లో దాదాపు 20 బిలియన్ డాలర్లుగా ఉందని తెలింది.




# వాట్సాప్‌లో మరో సౌకర్యం

- రివర్స్ ఇమేజ్ సెర్చ్ ఆప్షన్

**న్యూఢిల్లీ, నవంబర్ 6 (జనంసాక్షి) :** వాట్సాప్ యూజర్ల భద్రతను దృష్టిలోఉంచుకొని ఎప్పటికప్పుడు వారికి మెరుగైన ఫీచర్లు అందించడం జరుగుతోంది. అలాగే భద్రత పరంగా అనేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకొస్తూనే ఉంది. స్పామ్ కాల్స్‌కు చెక్ పెట్టేందుకు పలు సదుపాయాల్ని తీసుకొచ్చిన ప్లాట్‌ఫామ్ తాజాగా ఇమేజ్‌ల మూలాలను గుర్తించే పనిలో పడింది. దీనికోసం రివర్స్ ఇమేజ్ సెర్చ్ సదుపాయాన్ని ప్రవేశపెట్టింది. వాట్సప్‌లోని చిత్రాల కోసం మెసేజింగ్ యాప్ ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీని సాయంతో వాట్సప్‌లోనే నేరుగా ఇమేజ్ గురించి సెర్చ్ చేయొచ్చు. ప్లాట్‌ఫామ్‌లో నేరుగా ఈ ఆప్షన్ అందుబాటులో ఉంటుంది కాబట్టి.. ఇతర యాప్ లేదా బ్రౌజర్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. వాట్సప్ ద్వారా షేర్ చేసే కంటెంట్‌కు పారదర్శకతను మెరుగుపరచడమే ఈ ఫీచర్ లక్ష్యం. వాట్సప్ చాట్‌లో ఇమేజ్‌ని ఓపెన్ చేయగానే పైన కుడివైపున త్రీ డాట్స్ మెనూ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే పలు ఆప్షన్లు దర్శనమిస్తాయి. దాన్ని క్లిక్ చేయగానే ఒక పాపప్ ఓపెన్ అవుతుంది. అందులో క్లిక్ చేసి రివర్స్ ఇమేజ్ సెర్చ్‌ను మొదలుపెట్టొచ్చు. అయితే ఇలా వెబ్ సెర్చ్ కోసం గూగుల్‌కు పంపే ఫొటోలు గోప్యంగా ఉంటాయని, మెటాతో షేర్ అవ్వవంటూ వాబీటా ఇన్ఫో స్పష్టం చేసింది. ఇక ఇమేజ్ గురించి సెర్చ్ చేయగానే దానికి సంబంధించిన మూలం, ఆ ఫొటో ఎక్కడినుంచి వచ్చింది, ఆన్‌లైన్‌లో ఈ ఫొటో వినియోగించిన ఇతర సందర్భాలు.. ఇలా అన్నీ కనిపిస్తాయి. అంతేకాదు ఆ ఫొటోను ఎడిట్ చేశారా, తప్పుదారి పట్టించేలా మార్చాలా అనే విషయాన్ని కూడా తెలుసుకోవచ్చు. కచ్చితత్వాన్ని అంచనావేయడం సులభతరం కానుంది. మొదటి బీటా యూజర్లకు ఈ ఫీచర్ అందుబాటులోకి రానుందని వాబీటా ఇన్ఫో తన బ్లాగ్‌లో పంచుకుంది. సంబంధిత ఫొటోను పోస్ట్ చేసింది. రానున్న వారాల్లో ఇది అందరికీ అందుబాటులోకి రానుందని వెల్లడించింది.

# జాతీయం అంతర్జాతీయం

## మహిళలకు కలిసిరాని అధ్యక్ష పీఠం

- రెండున్నర శతాబ్దాల్లో అందని ద్రాక్ష
- హిల్లరీ క్లింటన్, కమలా హారిస్‌లకు దక్కని ఊరట

**వాషింగ్టన్, నవంబర్6 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్ష పదవికి మహిళా అధినేతను ఎన్నుకోవాలన్న ప్రయత్నం ఫలించడం లేదు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో మహిళలు పోటీ చేసేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. కొందరు అభ్యర్థిత్వానికి పోటీ పడి ఓడిపోగా.. మరికొందరు మాత్రం అధ్యక్ష బరిలో నిలిచి పరాజయం పొందారు. 248 ఏళ్ల ఆ దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇప్పటి వరకూ 'వుమెన్ ప్రెసిడెంట్' పాలన లేదు. ఈ అగ్ర పీఠం కోసం కొందరు మహిళలు పోటీ పడినప్పటికీ.. విజయ తీరాలకు చేరుకోలేక పోయారు. తాజాగా భారత సంతతి వ్యక్తి కమలా హారిస్ కూడా డొనాల్డ్ ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చినప్పటికీ అధ్యక్షపీఠానికి దూరంగానే ఉండిపోయారు. సర్వేలన్నీ కమలవైపు మొగ్గుచూపినా ట్రంప్ విజయం సాధించారు. సింగపూర్, ఫిన్లాండ్ సహా అనేక దేశాల్లో మహిళలే సారథులు ఉండి దేశాన్ని నడిపిస్తున్నారు. కానీ, అమెరికాలో మాత్రం మహిళలు ఓటు హక్కు పొందేందుకే అనేక ఏళ్లు వేచిచూడాల్సి వచ్చింది. 1920లో అమెరికా మహిళలకు ఓటు హక్కు లభించినప్పటికీ.. అది కొందరికే పరిమితమైంది. ఏళ్ల పోరాటం అనంతరం చివరకు 1960ల్లో అన్ని వర్గాల మహిళలకు అమెరికాలో ఓటు హక్కు దక్కింది. ఈ క్రమంలో రాజకీయ చైతన్యం పొందిన వారు.. చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ అధ్యక్ష పీఠానికి మాత్రం దగ్గర కాలేకపోతున్నారు. గతంలో మార్గరేట్ చేస్ స్మిత్, షెల్లీ చిసమ్ అధ్యక్ష అభ్యర్థిత్వాని కి పోటీ పడ్డారు. ఇక హిల్లరీ క్లింటన్, కమలా హారిస్ ఎన్నికల వరకూ చేరుకొని ఓటమి చవిచూశారు. 2016లో హిల్లరీ క్లింటన్ అధ్యక్ష పీఠానికి దరిదాపుల్లోకి వచ్చినట్లే వచ్చి ఓడిపోయారు. అప్పటి ఎన్నికల్లో ట్రంప్ కంటే 30 లక్షల ఎక్కువ ఓట్లు సంపాదించారు. కానీ కీలకమైన ఎలక్టోరల్ కాలేజీలో మాత్రం ఆయన కంటే వెనుకబడిపోయారు. తాజాగా కమలా హారిస్‌కు ట్రంప్‌నకు గట్టి పోటీ ఇచ్చారు. అయినప్పటికీ పాపులర్, ఎలక్టోరల్ ఓట్లలో వెనుకబడిపోయిన కమల.. అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేక పోయారు. ఈ క్రమంలో గతంలో అధ్యక్ష పీఠం కోసం ప్రయత్నించిన మహిళా నేతలను పరిశీలిస్తే.. 1964లో తొలిసారి మార్గరేట్ చేస్ స్మిత్ అనే మహిళ రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడ్డారు. కానీ అభ్యర్థిత్వమే దక్కలేదు. ఆమే అధ్యక్ష పీఠానికి తొలి పోటీదారుగా నిలిచారు. 1968లో... షెల్లీ చిసమ్ తొలి నల్లజాతి మహిళా సెనెటర్‌గా ఎన్నికయ్యారు. 1972లో ఆమె డెమోక్రాటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీలో ఉన్నట్లు ప్రకటించారు. కానీ ఆమెకూ చుక్కెదురే అయింది. 1980లనాటికి అమెరికాలో ఫెమినిజం ఊపందుకుంది. ఫలితంగా 1984లో తొలిసారిగా... డెమోక్రాటిక్ పార్టీ తరఫున గెరాల్డిన్ ఫెరారో... అధ్యక్ష అభ్యర్థిగా నిలిచారు. కానీ ఓడిపోయారు. కానీ మహిళల తరఫున అడుగైతే ముందుకు పడింది. 2008లో.. హిల్లరీ క్లింటన్ డెమోక్రాటిక్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కానీ పార్టీ అభ్యర్థిత్వం సంపాదించుకో లేకపోయారు. 2016లో పోటీ చేసి ఓటమి చవిచూశారు. తాజాగా అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసిన కమలా హారిస్.. చివరకు పరాజయం పాలవడంతో అధ్యక్ష పీఠాన్ని చేరుకోలేకపోయారు. మొత్తంగా ఇన్నేళ్లచరిత్రలో ఒక్కసారి కూఆ మహిళలు అధ్యక్షుఉగా ఎన్నిక కలేదు. శ్రీలంక,భారత్, పాక్, బంగ్లాలో మహిళలుఉన్నత పదవుల్లో రాణించారు.

# ట్రంప్ తెంపరితనమే విజయానికి బాట

- ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోని వైనం
- అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షపీఠం కైవసం

**న్యూయార్క్, నవంబర్ 6 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయ దుందుభి మోగించడంతో అభిమానుల సంబరాలు మిన్నంటాయి. పలు సర్వేలు ఆయనకు వ్యతిరేకంగానే ఫలితాలు వస్తాయని అంచనా వేసినా ఎలాంటి నిరుత్సాహానికి గురికాకుండా తనదైన తెంపరితనంతో ప్రచారం చేసిన ట్రంప్.. రెండోసారి అధ్యక్ష పీఠం దక్కించుకొని తన సత్తా చాటారు. పలు సంచలనాలు, వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా ఉండే ట్రంప్ అమెరికా ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించి మరోసారి అధ్యక్ష పీఠం అధిరోహించబోతున్నారు. తొలి నుంచీ ఏటికి ఎదురీదే స్వభావంతో తన మనసులో భావాలను విస్పష్టంగా పైకిచెబుతూ ఒంటిచేత్తో అధ్యక్ష పోరులో నెగ్గారు. కోట్లకు పడగలెత్తిన దిగ్గజ వ్యాపారవేత్తగానే కాదు.. తెంపరితనం కలిగిన అధ్యక్షుడిగానూ ట్రంప్ అందరికీ సుపరిచితులు. రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచన 1970లలోనే ట్రంప్ బుర్రను తొలిచింది. రిపబ్లికన్ నేత, మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్‌కు ఆయన గట్టిమద్దతుదారు. 1987లో తాను రిపబ్లికన్ నేతగా ట్రంపే స్వయంగా ప్రకటించుకున్నారు. అయితే 1999లో ఆయన రిఫార్మ్ పార్టీకి మారారు. అందులోనే దాదాపు మూడేళ్లు కొనసాగారు. అప్పుడే ఆయన అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో నిలబడతారని ప్రచారం జరిగింది. అయితే అంతర్గత విభేదాల వల్ల ఆయన పార్టీ వీడిపోయారు. అనంతరం డెమోక్రటిక్ పార్టీలో చేరారు. కానీ అక్కడ కూడా ఆయన్ను కీలక పదవులేమీ వరించలేదు. తండ్రి ఫ్రెడ్రిక్ క్రీస్ట్ ఫ్రెడ్ ట్రంప్‌నకు జర్మనీ మూలాలు ఉన్నాయి. తల్లి మేరీ ట్రంప్ స్కాట్లాండ్ వాసి. న్యూయార్క్ నగరం పరిసరాల్లోని క్వీన్స్‌లో 1946, జూన్ 14న ట్రంప్ జన్మించారు. బాల్యంలో ఆయన చాలా చురుకుగా ఉండేవారు. దీంతో 13ఏళ్ల వయసులోనే ఆయన్ను న్యూయార్క్ సైనిక అకాడమీలో చేర్పించారు. అక్కడే చక్కని క్రమశిక్షణను అలవరుచుకున్నారు. దీంతో ఆయనలో ఆత్మవిశ్వాస స్థాయిలు కూడా పెరిగాయి. సైనిక అకాడమీ నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన ఫోర్డామ్ వర్సిటీలో రెండేళ్లపాటు చదువుకున్నారు. అనంతరం పెన్సిల్వేనియా వర్సిటీలోని వార్టన్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్ నుంచి ఆర్థిక శాస్త్రంలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. అదే సమయంలో ఆయన తన తాతగారి సంస్థ ఎలిజబెత్ ట్రంప్ అండ్ సన్స్‌లో వ్యాపార మెలకువలు నేర్చుకున్నారు. ఇవానా (1977-92), మార్లా మాప్లెస్ (1993-99)లను ఆయన వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం మూడోభార్య మెలానియాతో జీవిస్తున్నారు. మొత్తం ఆయనకు ఐదుగురు పిల్లలు. 2009లో రిపబ్లికన్ అభ్యర్థి జాన్ మెక్ కెయిన్‌కు ఆయన బహిరంగంగా మద్దతు ప్రకటించారు. అప్పుడే, ఆయన రిపబ్లికన్ పార్టీలోకి మళ్లీ అడుగుపెట్టినట్లు స్పష్టమైంది. అయితే డిసెంబరు 2011 డిసెంబరులో తాను స్వతంత్ర అభ్యర్థినని ఆయన ప్రకటించారు. ఐదు నెలల తర్వాత మళ్లీ రిపబ్లికన్ పార్టీ తలుపుతట్టారు. అటు రిపబ్లికన్, ఇటు డెమోక్రటిక్ రెండు పార్టీలకూ ఆయన భూరి విరాళాలు ఇచ్చేవారు. గతంలో పలుసార్లు వివిధ పార్టీల తరపున అధ్యక్ష రేసులో ట్రంప్ దిగుదామనుకున్నారు. 2006, 2014ల్లో న్యూయార్క్ గవర్నర్‌గానూ పోటీ చేద్దామనుకున్నారు. 1988లో రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష పోటీదారుగా ట్రంప్‌కు మంచి అవకాశాలున్నాయని పత్రికలు కూడా విశ్లేషించాయి. అయితే, కొన్ని అంతర్గ విభేదాలు, మనస్పర్ధలతో ఆయన అప్పుడు పోటీకి దిగలేదు. 2016 అధ్యక్ష ఎన్నికల్లో అధ్యక్ష బరిలోకి దిగిన ట్రంప్‌ను ప్రతికూల పవనాలు ఉక్కిరిబిక్కిరి చేసినా తట్టుకొని నిలబడి విజయం సాధించారు. ఈసారి కూడా పలు డిబేట్‌లలో ప్రత్యర్థి కమలా హారిస్ ఆయన్ను ఇరకాటంలో పెట్టినా.. ట్రంప్ మాత్రం తనదైన తెంపరి మాటలతో, వ్యక్తిగత వ్యాఖ్యలతో ఆమెను టార్గెట్ చేస్తూ ప్రచారంలో దూసుకెళ్లారు. అమెరికాను తిరిగి గొప్ప దేశంగా మార్చడం, అక్రమ వలసలను నియంత్రించడం, ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడం, యుద్ధాలకు దూరంగా ఉండాలనడం, ఆర్థిక వ్యవస్థ పునర్ నిర్మాణం.. ఇలా అనేక అంశాలపై ప్రజలకు హామీలు ఇచ్చి వారిని ఆకట్టుకొనే ప్రయత్నం చేశారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమిపాలైన తర్వాత ట్రంప్ అరెస్టు కావడంతో పాటు పలు అభియోగాలు, కేసులు సైతం ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈసారి గెలవాలన్న భారీ లక్ష్యంతో అవిశ్రాంతంగా శ్రమించిన ట్రంప్‌ను విజయం పలకరించింది.

# కస్తూరిపై చర్యలు తీసుకోవాలి

- మాజీ మంత్రి డిమాండ్

**చెన్నై, నవంబర్ 6 (జనంసాక్షి) :** తెలుగు ప్రజలను ఉద్దేశించి సినీ నటి కస్తూరి చేసిన వివాదాస్పద వ్యాఖ్యల వేడి ఇప్పట్లో చల్లారేలా కనిపించడం లేదు. రెండు కోట్ల మందికి పైగా తెలుగు ప్రజలను కించపరుస్తూ, అవమానించేలా మాట్లాడి, వారి మనోభావాలను దెబ్బతీసిన నటి కస్తూరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజాతో పాటు పలు తెలుగు సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. అదేసమయంలో నటి కస్తూరిపై చెన్నై, మదురై పోలీస్ కమిషనరేట్ కార్యాలయాల్లో ఫిర్యాదులు కూడా చేశారు. ఇటీవల నగరంలో జరిగిన బీజేపీ రాష్ట్ర సీనియర్ నేతలు అర్జున్ సంపత్, గురుమూర్తి కలిసి సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న నటి కస్తూరి ప్రసంగిస్తూ రాజుల వద్ద అంతఃపుర మహిళలకు సేవ చేసేందుకు తెలుగు ప్రజలు వచ్చారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. వీటిపై పెను దుమారం రేగడంతో ఆమె వివరణ కూడా ఇచ్చారు. అయినప్పటికీ.. నిరసనజ్వాల చల్లారలేదు. ఈ విషయంపై తమిళగ నాయుడు మహాజన సంఘం ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి శృతి రమేష్, బోస్, రామమోహన రావు పాసరై తరపున ప్రభు కలిసి మదురై పోలీస్ కమిషనర్ లోకనాథన్‌కు వినతి పత్రం సమర్పించి, కస్తూరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, సేలంలో దేశీయ తెలుంగార్ మైనార్టీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నాగ అరవిందన్ కూడా సినీ నటిపై చర్య తీసుకోవాలని చెన్నై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు వెల్లడించారు. నగరానికి చెందిన సంఘ సేవకురాలు వీరలక్ష్మి కూడా చెన్నై పోలీస్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశారు. తెలుగు ప్రజల మనోభావాలను కించపరిచేలా మాట్లాడటమే కాకుండా ఎన్నో దశాబ్దాలుగా సోదరభావంతో మెలుగుతున్న తమిళ, తెలుగు ప్రజల మధ్య చిచ్చుపెట్టేలా నటి కస్తూరి వ్యాఖ్యలు చేశారన్నారు.రెండు భాషలకు చెందిన ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడినందుకు కస్తూరిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీఎంకే ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఎ.రాజా మాట్లాడుతూ.. నటి కస్తూరి కేవలం తెలుగు ప్రజలను మాత్రమే కాకుండా, మహళలను కూడా కించపరిచేలా మాట్లాడారని, ఈ తరహా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అణగారిన వర్గాలకు చెందిన ప్రజలను నేరస్థులుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బాలికను కారులో తీసుకెళ్లి

# మర్చిపోయిన జవాన్

- ఊపిరాడక బాలిక మృతి

**లక్నో, నవంబర్ 6 (జనంసాక్షి) :** బాలికను కారులో తీసుకెళ్లిన ఆర్మీ వ్యక్తి అందులో మరిచిపోయాడు. కారు డోర్ లాక్ చేసి ఫ్రెండ్స్‌తో వెళ్లిపోయాడు. దీంతో ఊపిరాక ఆ చిన్నారి మరణించింది. ఆర్మీ అధికారి అయిన బాలిక తండ్రి ఫిర్యాదుతో ఆ ఆర్మీ వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని జింద్ జిల్లా నిదానీ గ్రామానికి చెందిన సోంబీర్ పూనియా గత నాలుగేళ్లుగా మీరట్‌లోని ఆర్డినెన్స్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఫజల్‌పూర్‌లోని ఆర్మీ కాలనీలో కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. మూడేళ్ల వర్తిక, మూడు నెలల భవి అతడి కుమార్తెలు. కాగా, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన లాన్స్ నాయక్ నరేష్ అదే ఆర్మీ క్వార్టర్స్‌లో నివసిస్తున్నాడు. సోంబీర్ కుటుంబానికి పరిచయం ఉన్న అతడు అక్టోబర్ 30న ఇంటి బయట ఆడుకుంటున్న వర్తికను చూశాడు. ఆ చిన్నారిని తన కారులో బయటకు తీసుకెళ్తానని సోంబీర్ భార్య రీతూకు చెప్పాడు. తొలుత నిరాకరించిన ఆమె ఆ తర్వాత అంగీకరించింది. మరోవైపు నరేష్ ఆ బాలికను తన కారులో తీసుకెళ్లాడు. కంకేర్‌ఖేడాలో రోహటా రోడ్డు వద్ద కారు ఆపాడు. పాపను కారులో మరిచి డోర్ లాక్ చేశాడు. ఫ్రెండ్స్‌ను కలిసి పార్టీలో బిజీ అయ్యాడు. ఆ తర్వాత డ్యూటీకి వెళ్లిపోయాడు. అయితే తమ పాప ఇంటికి చేరకపోవడంతో ఆర్మీ అధికారి సోంబీర్ కుటుంబం ఆందోళన చెందింది. నరేష్‌కు ఫోన్ చేయగా తాను డ్యూటీలో ఉన్నానని చెప్పాడు. దీంతో కుమార్తె మిస్సింగ్‌పై ఆ ప్రాంత పోలీసులకు సోంబీర్ ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఆ కారు వద్దకు చేరుకుని పరిశీలించారు. ఊపిరాడక చనిపోయిన చిన్నారిని కారు లోపల గుర్తించారు. పోస్ట్‌మార్టం కోసం పాప మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్మీకి చెందిన నరేష్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### మద్నూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్

**జుక్కల్/మద్నూర్ నవంబరు 6(జనంసాక్షి):** మద్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఇట్టి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే తమ దృష్టి కి తప్పక తీసుకు రావాలని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా మార్కెట్ అధికారి రమ్య, సీసీఐ అధికారులు పూజ, ఓబుల్ రెడ్డి, తహశీల్దార్ ముజీబ్, ఏవో రాజు, మార్కెట్ కార్యదర్శి రామ్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**ఎస్సై మోహన్ రెడ్డి**

**జుక్కల్/బిచ్కుంద నవంబరు 6 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో గల బిచ్కుంద మండలంలోని హాస్టల్ గ్రామ వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 6 ట్రాక్టర్లను బిచ్కుంద పోలీసులు పట్టుకున్నారు. ఇట్టి ఆరు ట్రాక్టర్లను సీజ్ చేసి ఇసుకను తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగిందని ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

### రాష్ట్ర స్థాయి పోటీల్లో 'గాయత్రి' విద్యార్థినికి కాంస్య పతకం

**పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :** తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 వ తేది నుండి 4 వ తేది వరకు ఆసిఫాబాద్ లో నిర్వహించిన 38 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ చాంపియన్షిప్ - 2024 లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9వ తరగతి విద్యార్థిని ఆకుల అక్షిత పాల్గొని అత్యుత్తమ ఆట తీరుతో రాష్ట్ర స్థాయి లో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్ పాల్గొని అభినందించారు.

# నాడు పనిష్మెంట్‌తో.. నేడు ప్రమోషన్‌తో

## బదిలీ



- ఎమ్మెల్యే ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించిన డీఈవో
- మండిపడుతున్న తోటి ఉద్యోగులు

**రాజన్న సిరిసిల్ల జిల్లాప్రతినిధి (జనంసాక్షి):** నాడు పనిష్మెంట్లో బదిలీ చేసిన ఉద్యోగిని నేడు ప్రమోషన్తో బదిలి చేయాలని చొప్పదండి ఎమ్మె ల్యే ఆదేశాలను తూచా తప్పకుండా పాటించా డు రాజన్న సిరిసిల్ల జిల్లా డిఇఓ.. వివరా ల్లోకి వెళితే విధుల్లో నిర్లక్ష్యం వహిం చిందంటూ గత కొద్ది రోజుల క్రితం ఉద్యోగినిని పనిష్మెంట్ కింద బదిలీ చెసిన ఆ ఉద్యోగిని మళ్లీ పదోన్నతి కల్పిస్తూ అదే హోదా లోకి బదిలీ చేసిన తీరు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి కార్యాలయంలో జరి గింది.వీర్నపల్లి మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో స్పెషలాఫీసర్గా పనిచేసే ఉద్యోగి విధుల్లో నిర్లక్ష్యం వహించిందని జిల్లా విద్యాధికారి గత కొద్ది రోజుల క్రితం ఆమెను డిమోషన్ చేస్తూ రుద్రంగి కేజీబీవీలో సీఆర్టీ గా వి ధులు నిర్వర్తించాలని గత నెలలో బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీచేశా రు.వారం రోజులు గడవక ముందే తిరిగి ఆమెను బోయినిపల్లి మండలం లోని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్గా నియమిస్తూ గత నెల 29 న జిల్లా విద్యాధి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. బోయినపల్లి స్పెషల్ ఆ ఫీసర్ గా పని చేస్తున్న ఉద్యోగిని వీర్నపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్గా బదిలీ చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వీర్నపల్లిలో పనిష్మెంట్కు గురైన ఆమెను బోయినిపల్లి ఎస్వో గా తీసుకు న్నట్లు ఈనెల 1 న జిల్లా విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొనడము గమనార్హం.ప్రజా ప్రతినిధులు చెప్పారని పోస్టింగ్ ఇవ్వడంపై తోటి ఉద్యోగులు డిఈఓ పై మండి పడుతున్నారు.గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించి ఆ పార్టీ ప్రధాన నాయకుని చొరవతో ప్రస్తుత అధికార పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అధికారులపై ఒత్తిడి చేసి వారికి అవసరమైన వారికి బదిలీలు చేసినట్లు జిల్లాలో చర్చ జరుగుతుంది. ప్రభుత్వాలు మారిన పాలకులందరూ ఒకటేనని ఓటు వేసిన ప్రజలు మాత్రమే విభిన్న ఆలోచనతో కలిగి ఉన్నారని ఈ ఉత్తర్వులతో తేటతలమైందని పలువురు చర్చించుకుంటున్నా రు.విద్యాశాఖలో రాజకీయ జోక్యం పెరుగుతుం దని తోటి ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER & EX-OFFICIO DIST PROJECT OFFICER, SAMAGRA SHIKSHA , RAJANNA SIRCILLA
Present: A. Ramesh Kumar, M.A., B.Ed.
Date: 01.11.2024
Rc. No.94/SS/KGBV/81/2024
Sub: Samagra Shiksha /KGBV - Negligence to the higher authority Orders Sri: B. Padma, Special Officer KGBV Boinpally - action taken - Reg.
Ref: 1. Rc. No. Spl./DEO/2024 This Office Letter, Dated: 29.10.2024.
2. Requested Letter SO KGBV Boinpally, Date: 30.10.2024.
...oOOo...
The Special Officer KGBV Boinpally is invited to reference 1st read above, where in Orders were issued to Smt. B. Padma, Special Officer KGBV Boinpally to join as Special Officer at KGBV Veernapalli.
In this connection, in reference 2nd read above, Smt. B. Padma, Special Officer KGBV Boinpally requested for cancellation of her Posting at KGBV Veernapalli, due to her health problems and long distance journey.
In view of the above, Smt. B. Padma, Special Officer KGBV Boinpally is instructed to join at KGBV Veernapalli before on 04.11.2024 immediately, otherwise action will be initiated against her as per the rules in force of Samagra Shiksha.
Dist. Educational Officer
Ex-Officio Dist. Project Officer
Rajanna Sircilla
To,
The Special Officer KGBV Boinpally.
The Mandal Educational Officer Veernapalli.

వీర్నపల్లి నుండి బదిలీ చేసిన ఉత్తర్వులు



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER RAJANNA SIRCILLA
Rc.No.Spl./DEO/2024, Dt.29.10.2024.
Sub:- Certain allegations levelled against Special Officer, KGBV, Veernapally - One student jumped from the building of the KGBV - scumbled to injuries - Reg.
Ref:- 1.Representation of the individual.
2. Oral instructions of the hon'ble MLA Choppadandi.
The attention of the Special Officer, is invited to the reference read above, wherein one student jumped from the building of the KGBV, Veernapalli and scumbled to injuries. The incident has occurred due to the negligence of the Special Officer. As such the individual was posted as CRT at KGBV, Rudrangi.
In view of the circumstances explained by the individual and reference 2nd read above, Smt.Lingavva, is posted as Special Officer at KGBV, Boinpally and Smt.Padma, Special Officer, KGBV Boinpally posted to KGBV, Veernapalli vice versa and a severe warning is issued to Smt.Lingavva that the same will not be repeated in future.

మళ్లీ అదే ఉద్యోగినిని ఎమ్మెల్యే ఆదేశాలతో పమోషన్ ఇస్తూ బదిలీ చేసిన ఉత్తర్వులు

## రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ నేరాలు

- అరికట్టాలంటే అప్రమ్తతంగా ఉండాల్సిందే..
- సైబర్ క్రైమ్ ఏసీపీ నర్సింహా రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 06 (జనంసాక్షి)** సైబర్ జాగృతి దివస్ సందర్భంగా కరీంనగర్ భగత్ నగర్ లోని బృందావన్ గార్డెన్ లో బుధవారం రోజు సిటిజెన్ రిటైర్డ్ ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగహన కార్యక్రమం నిర్వహించామని కరీంనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ఏసీపీ నర్సింహా రెడ్డి తెలిపారు. పలు శాఖల నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొన్నారన్నారు. ఏసీపీ మాట్లడుతూ... ఇటీవల కాలంలో రోజు రోజుకీ పెరిగిపోతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు జరిగే తీరుపట్ల అవగాహనా కలిగివుండాలని అన్నారు. చాలా వరకు ప్రజలు అవగాహనారాహిత్యం వల్లే అపరిచితుల ఫోన్ కాల్స్ , మెసేజ్ లకు స్పందించి వారి ఖాతాల్లో గల డబ్బును కోల్పోతున్నారన్నారు. ఈ

కార్యక్రమంలో ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ , ఆన్లైన్ నందు జరిగే మోసాలు, వాయిస్ క్లోనింగ్ ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలను ఏమార్చి ఖాతాల్లో గల డబ్బును దొంగిలించే విధానాలపై అవగాహనా కల్పించామన్నారు. వీటిని అడ్డుకోవాలంటే సైబర్ నేరగాళ్లు నిత్యం మారుస్తున్న పంథాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ ఎం ఎల్ ఏ మోహన్ రెడ్డి, రిటైర్డ్ మాజీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హరిప్రసాద్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నుండి మోహన్ రెడ్డి , కేశవ రెడ్డి, రిటైర్డ్ డిఫెన్స్ అధికారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు,సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శన

**బోయినిపల్లి,నవంబర్ 06 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలం లోని వెంకట్రావుపల్లి గ్రామంలో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన నిర్వించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్న టువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయతి సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని , తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య,పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత శిరీష గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తల్లిదండ్రుల పేరిట సేవలు హర్షణీయం

**చిగురు విద్యాసాగర్‌రావు ఆలోచన స్ఫూర్తిదాయకం: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**

**ముత్తారం(జనంసాక్షి)** కానీ పెట్టి పోషించిన తల్లిదండ్రుల మరణానంతరం వారి పేరున పేద వారికి సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో స్వర్గీయ చిగురు మధుసుధన్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు చిగురు విద్యాసాగర్ స్వగ్రామంలో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్, పశువుల దాహర్తీ తీర్చేలా నిర్మించిన ట్యాంకును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక మంది తమ తల్లిదండ్రుల పేరిట సామాజిక,స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. అయితే కొంతమంది తల్లిదండ్రులను పట్టించు కోకుండా వదిలివేస్తున్న సంఘటనలు అక్కడక్కడా జరుగుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులను ప్రేమించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుంద ్నారు. అడవిశ్రీరాంపూర్ వాసులకు తాగునీటి సమస్య తీర్చడంతో పాటు అనేక విధాలుగా ఉపయోగపడే

విధంగా తన తండ్రి స్మారకంగా విద్యాసాగర్‌రావు వాటర్ ట్యాంకు నిర్మించడం చాలా గొప్పవిషయమని, ఆయన ఆలోచన స్ఫూర్తిదాయమకమన్నారు. ప్రతి ఒక్కరు కన్నవారి పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు అత్తే చంద్రమౌళి ముత్తయ్య, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి,ఏ ఎం సి మాజీ వైస్ చైర్మన్ నాంసాని సమ్మయ్య ,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ లు, గట్టు రమేష్ ,రమణారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్, మాజీ ఉపసర్పంచ్ దివాకర్, గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మతి రమేష్, నారెడ్ల రామేష్, రమేష్, నాయకులుశేరుస్వామికార్యకర్తలు పాల్గొన్నారు

## గవర్నర్‌తో సీఎం రేవంత్ భేటి

**హైదరాబాద్(జనంసాక్షి):** రాజ్ భవన్ లో గవర్నర్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు గవర్నర్ తో భేటీ అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, గుత్తా అమిత్ రెడ్డిలు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇవాల్టి నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వే తీరును గవర్నర్ కు వివరించిన సీఎం.ఈ ప్రక్రియకు సంబంధించి పూర్తి స్థాయి వివరాలను గవర్నర్ కు వివరించిన సీఎం.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వే విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలవనుందని తెలిపిన సీఎం, ఇతర నేతలు.2025 చేపట్టే దేశవ్యాప్త జనగణలో తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కులసర్వేను పరిగణలోకి తీసుకునే అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరిన సీఎం.ఈ సందర్భంగా తన సోదరుడి కూతురు వివాహానికి గవర్నర్ ను ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి

## ఫోటోగ్రాఫర్లు కుటుంబ భరోసాను సద్వినియోగం చేసుకోవాలి

**తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**

**పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటో,వీడియోగ్రాఫర్స్ అందరూ కుటుంబ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ పిలుపునిచ్చారు.ఈరోజు స్థానిక పంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా మొదటి కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరయ్యారు. జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామానికి చెందిన కన్నం వెంకటకృష్ణ ఆకస్మిక మరణం చేందటంతో కుటుంబ భరోసా పథకం ద్వారా వారి కుటుంబం సభ్యులకు 1,60,000/-చెక్కును అందించారు. ప్రమాదవశాత్తు గాయపడిన ఫోటోగ్రాఫర్ వైద్య రాజేందర్ కు రూ.10వేల చెక్కును అందించారు. ఎస్.కె హుస్సేన్ మాట్లాడుతూ కుటుంబ భరోసా పథకం నుండి నూతనంగా 100/-పథకాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఫోటోగ్రాఫర్ ల భార్యలకు కుటుంబ భరోసా పథకాన్ని వర్తింపచేసున్నట్లు తెలిపారు.మారుతున్న టెక్నాలజీ కి అను గుణంగా ఫోటో, వీడియోగ్రాఫర్స్ కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలన్నారు. ఫోటోగ్రఫీ బిజినెస్ ను అభివృద్ధి చేసుకోవడానికి మేలుకువలను వివరించారు.జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఫోటోగ్రాఫర్లు

అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. కాలపరిమితి ముగిసిన పట్టణ, మండల అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని అన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కొరకు సంఘ అభివృద్ధి కొరకు పలు తీర్మాలను ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా శాశ్వత సభ్యత్వాలలో మహిళా ఫోటోగ్రాఫర్లకు,వికలాంగ ఫోటోగ్రాఫర్లకు 50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యలను ఘనంగా సన్మానించారు. నూతనంగా నియామకమైన జిల్లా కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇర్ఫాన్, జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్, న్యాయ సలహాదారులు కుడిక్యాల శ్రీధర్,జిల్లా గౌరవ సలహాదారులు లగిశెట్టి చంద్రమౌళి, కుర్మ రమేష్ బాబు, తూర్పాటి సత్యనా రాయణ,మోదుంపల్లి రామస్వామి, మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ తో పాటు వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులతోపాటు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లకు సహకరించాలి

**ప్రజలకు కలెక్టర్ పమేలా సత్పతి విజ్ఞప్తి**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 06 (జనంసాక్షి) :** సమగ్ర కుటుంబ సర్వేకై ఇండ్లకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. బుధవారం జిలాలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు), ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామపంచాయతీలోని ఆరో వార్డులో చిగురుమామిడి మండలం రేగొండ పంచాయతీ పరిధిలోని పెద్దమ్మపల్లి గ్రామంలోని 13వ వార్డులో చిగురుమామిడి మండల కేంద్రంలోని పదోవార్డులో ఇళ్లకు స్టిక్కరింగ్ అంటించే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎవరికీ సమాచారాన్ని వెల్లడి చేయడం జరగదని అందువల్ల ప్రజలు వివరాలు ఇచ్చే విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పట్టాదారు పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకుని ఎన్యుమ్ంటర్లకు అందుబాటులో ఉండి సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు. సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్లు, లేదా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. తిమ్మాపూర్ ఎంపీడీవో టి. విజయ్ కుమార్, తహసీల్దార్ కె. విజయ్ కుమార్, కార్యదర్శి శ్రీవాణి, చిగురుమామిడి ఎంపీడీవో మధుసూదన్, ఆర్ఐ సంతోష్ , కార్యదర్శులు అజయ్ కుమార్, రమేష్ , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం తర్వాత బోధన్‌కు దక్కిన గౌరవం

**నిజామాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల, యాజమాన్యాల విద్యాసంస్థల అధ్యక్షుడిగా కొడాలి కిషోర్ నియామకం**

**బోధన్, నవంబర్ 6 (జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల, యాజమాన్యాల విద్యాసంస్థల అధ్యక్షులుగా బోధన్ పట్టణం ఆచన్ పల్లి ఇందూర్ మోడల్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం బోధన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రస్మా జిల్లా ముఖ్య సలహాదారులు మాతృశ్రీ దిగంబర్, జిల్లా కోశాధికారి సత్యనారాయణ, బోధన్ అధ్యక్షులు ముస్త్యాల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మంతె సురేష్, గౌరవ అధ్యక్షులు విద్యా వికస్ శ్రీనివాస్ రావ్, బోధన్ డివిజన్ ప్రైవేటు పాంశాలల, కళాశాలల డివిజన్ అధ్యక్షులు మిద్దె రాజులు ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ తో కలిసి మాట్లాడుతూ, నిజామాబాద్ జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల విద్యాసంస్థల అధ్యక్షులుగా బోధన్ కు చెందిన కొడాలి కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల పరిస్థితి దారుణంగా మారిందని అయితే వాటి అభివృద్ధితో పాటు సమస్యల పరిష్కారంకు నూతనంగా ఎన్నికైన కమిటీ రాష్ట్ర బాధ్యులకు నివేదిక అందించి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ మేరకు ఈనెల 8వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వంశీ ఇంటర్నేషనల్ హోటల్లో నిర్వహించే నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారంకు ప్రతీ ఒక్కరు హజరుకావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

**సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి :** ఈ సందర్భంగా డ్రైస్ మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల, యాజమాన్యాల విద్యాసంస్థల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన స్పష్టం చేశారు. నూతన కమిటీ సభ్యుల సహకారంతో పాటు జిల్లాలోని పాఠశాలల ప్రతినిధుల సమన్వయంతో ముందుకు సాగుతానని ఆయన వివరించారు. ఈ పదవి వచ్చేందుకు కృషి చేసిన మాతృశ్రీ దిగంబర్ తో పాటు బోధన్ డివిజన్ పాఠశాలల కళాశాలల యాజమాన్య ప్రతినిధులు బోధన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పకడ్బందీగా కులగణన సర్వే

- ప్రక్రియకు ప్రతి ఒక్కరు సహకరించాలి
- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి)** సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోపాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ, బుధవారం నుండి 8 వ తేది వరకు మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేయడం జరుగుతున్నదని, ఎన్యూమ రెటర్స్ తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లో పర్యటించి గృహాలను సందర్శించి కుటుంబాల జాబితా రాసి ప్రతీ గృహంపై స్టిక్కర్స్ అంటించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ఎన్యుమారేషన్ కోసం 2366 మందిని ఇన్యుమ రేటర్ గా నియమించామని, 237 మందిని సూపర్వైజర్ లుగా నియమించామని తెలిపారు. ఎన్యుమా రెటర్లకు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఈ నెల 5 న ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో సర్వే మానిటరింగ్ కోసం మండల ప్రత్యేక అధికారులను నోడల్ అధికారులుగా, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జిల్లా పౌర సంబంధాల అధికారిభీమ్ కుమార్ పాల్గొన్నారు.

## తల తెగినా.. దళితులకు అండగా ఉంటా

- దళితబంధు ఇవ్వకుంటే అధికారపార్టీ
- నాయకులను నియోజకవర్గంలో తిరగనివ్వం
- రైతు పండించిన ప్రతి గింజ కొనాలి, బోనస్ ఇవ్వాలి
- ప్రభుత్వంపై నమ్మకం లేకే ప్రైవేటు వ్యక్తులకు అమ్మకం
- హుజురాబాద్ ఎమ్మెల్య

# లంక కెప్టెన్‌గా మళ్లీ అతడే

స్వదేశంలో న్యూజిలాండ్‌ను వైట్‌వాష్ చేసిన శ్రీలంక జట్టు ఇప్పుడు వన్డే, టీ20 సిరీస్‌కు సిద్ధమవు తోంది. కివీస్‌తో జరుగనున్న ఈ రెండు సిరీస్‌లకు లంక బోర్డు స్క్వాడ్‌లను ప్రకటించింది. 2022లో ఆసియా కప్ అందించిన దసున్ శనకకు షాకిస్తూ సెలెక్టర్లు చరిత అసలంకను మళ్లీ సారథిగా ఎంపిక చేశారు. ఇక లెఫ్ట్ హ్యాండర్ కేశాల్ పెరీరా వన్డే స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అనారోగ్యంతో బాధ పడుతున్న పేసర్ దుష్మంత్ చమీర సిరీస్‌లో ఆడడం లేదు. శ్రీలంక, న్యూజిలాండ్‌ల మధ్య తొలుత పొట్టి సిరీస్ జరుగనుంది. దంబుల్లా స్టేడియం వేదికగా నవంబర్ 9న తొలి టీ20లో ఇరుజట్లు పోటీ పడనున్నాయి. అదే మైదనాంలో 10న రెండో మ్యాచ్‌తో టీ20 సిరీస్ ముగియ నుంది. అనంతరం నవంబర్ 13న తొలి వన్డే.. 17, 19వ తేదీల్లో చివరి రెండు వన్డేలు నిర్వహించనున్నారు.

**వన్డే స్క్వాడ్ :** చరిత అసలంక(కెప్టెన్), అవిష్క ఫెర్నాండో, పథుమ్ నిశాంక, కుశాల్ పెరీరా, కుశాల్ మెండిస్, కమిందు మెండిస్, జనిత్ లియనగే, సదీర సమరవిక్రమ, నిశాన్ మధుష్క, దునిత్ వెల్లలాగే, వనిందు హసరంగ, మహీశ్ థీక్షణ, జెఫ్రే వాండర్సే, చమిందు విక్రమసింఘే, అసితా ఫెర్నాండో, దిల్షాన్ మధుశనక, మహ్మద్ షిరాజ్.

**టీ20 స్క్వాడ్ :** చరిత అసలంక(కెప్టెన్), పథుమ్ నిశాంక, అవిష్క ఫెర్నాండో, కుశాల్ పెరీరా, కుశాల్ మెండిస్, కమిందు మెండిస్, దినేశ్ చండీమల్, అవిష్క ఫెర్నాండో, భానుక రాజపక్సే, వనిందు హసరంగ, థీక్షణ, వెల్లలాగే, వాండర్సే, చమిందు విక్రమసింఘే, నువాన్ తుషార, పథిరన. బినుర ఫెర్నాండో, అసితా ఫెర్నాండో.

టీ20 వరల్డ్ కప్ అనంతరం కొత్త కెప్టెన్‌గా పగ్గాలు అందుకున్న అసలంక తన ముద్ర వేశాడు. సొంతగడ్డపై జరిగిన వన్డే సిరీస్‌లో భారత జట్టుపై ఆల్‌రౌండ్ షోతో లంకను గెలిపించాడు. దాంతో, కివీస్‌తో సిరీస్‌కు కూడా సెలెక్టర్లు, కోచ్ సనత్ జయసూర్యలు అతడిపైనే నమ్మకం ఉంచారు. ఈ సిరీస్‌లో లంక న్యూజిలాండ్‌ను చిత్తు చేస్తే.. అలసంక మరికొన్నాళ్లు సారథిగా కొనసాగే అవకాశముంది.

# సిడ్నీ థండర్ జట్టుకు కెప్టెన్‌గా వార్నర్

ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ మళ్లీ కెప్టెన్ అయ్యాడు. సుదీర్ఘ కెరీర్‌లో మాయని మచ్చలా నిలిచిన సాండ్ పేపర్ వివాదం నుంచి ఎట్టకేలకు డేవిడ్ భాయ్ బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్ జట్టుకు సారథిగా ఎంపికయ్యాడు. క్రికెట్ ఆస్ట్రేలియా వార్నర్‌పై నిషేధాన్ని ఎత్తేసిన రెండు వారాల్లోనే సిడ్నీ యాజమాన్యం అతడిని మళ్లీ నాయకుడిగా చేసింది. దాంతో, వచ్చే సీజన్‌లో ఈ డాషింగ్ బ్యాటర్ క్రిస్ గ్రీన్ స్థానంలో జట్టును నడిపించనున్నాడు. 'వచ్చే సీజన్‌లో థండర్స్‌కు కెప్టెన్సీ వహించడం నాకు ఎంతో గొప్ప ఫీలింగ్. బీబీఎల్ సీజన్ ఆరంభంలో నేను థండర్స్‌కు ఆడాను. ఇప్పుడు కెప్టెన్‌గా మళ్లీ ఆ జట్టుకు ఆడబోతున్నందుకు సంతోషంగా ఉంది. జట్టును ముందుండి నడిపించడంతో పాటు నా అనుభవాలను యువ ఆటగాళ్లతో పంచుకుంటాను. అంతేకాదు డ్రెస్సింగ్ రూమ్‌లో మంచి వాతావరణం ఉండేలా చూస్తాను. ఇక.. కెప్టెన్ క్రిస్ గ్రీన్ నిజంగా గొప్ప ప్రతిభావంతుడు. అతడి నాయకత్వ లక్షణాలు అద్భుతం అని వార్నర్ వెల్లడించాడు.

బిగ్‌బాష్ లీగ్ 13వ సీజన్‌లో సిడ్నీ థండర్ చెత్త ఆటతో అట్టడుగున నిలిచింది. ఈ నేపథ్యంలో కెప్టెన్‌గా వార్నర్ వస్తుండడం ఆ జట్టుకు వెయ్యి రెట్ల బలాన్ని ఇవ్వనుంది. 14వ సీజన్ డిసెంబర్ 15వ తేదీన మొదలు కానుంది. అడిలైడ్ స్ట్రయికర్స్ జట్టుతో డిసెంబర్ 17న థండర్ ఢీకొననుంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చాంపియన్‌గా నిలిపిన వార్నర్.. ఈసారి సిడ్నీ జట్టుకు ట్రోఫీ అందించే పనిలో నిమగ్నమయ్యాడు.

# అమెరికా అధ్యక్షుడితో ధోనీ గోల్ఫ్

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. అమెరికన్ల హక్కులకే నా తొలి ప్రాధాన్యమంటూ బరిలోకి దిగిన రిపబ్లికన్ పార్టీ డొనాల్డ్ ట్రంప్ జయకేతనం ఎగురవేశాడు. ఈ సమయంలో ట్రంప్ ప్రచారపర్వం.. అతడి విజయోత్సవ సభతో పాటు ట్రంప్‌కు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. వీటిలో ఓ వీడియో మాత్రం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇంతకూ అందులో ఉన్నది ఎవరంటే..? భారత జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. ట్రంప్‌తో కలిసి ధోనీ గోల్ఫ్ ఆడుతున్న వీడియో అది. నేషనల్ గోల్ఫ్ క్లబ్‌లో తీసిన ఈ వీడియో ఎప్పటిదో తెలుసా..? టీమిండియా మాజీ కెప్టెన్ ధోనీ 2023లో యూఎస్ ఓపెన్ టోర్నీ చూసేందుకు అమెరికా వెళ్లాడు. కార్లోస్ అల్కరాజ్, అలెగ్జాండర్ జ్వెరెవ్‌ల మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించిన మహీభాయ్ అనంతరం సరదాగా ట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడాడు. ఆ తర్వాత ఆయనతో కలిసి ఫొటోలు కూడా దిగాడు.

# సారథిగా వైదొలిగిన కమిన్స్

ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టును వీడాడు. స్వదేశంలో పాకిస్థాన్‌తో జరుగుతున్న మూడో వన్డేకు కమిన్స్ అందుబాటులో ఉండడం లేదు. బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీ సన్నద్ధతపై అతడు దృష్టి పెట్టనున్నాడు. దాంతో, పాక్‌తో జరగాల్సిన ఆఖరి వన్డేకు వికెట్ కీప ర్ జోష్ ఇంగ్లిస్‌ను కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. టీ20 సిరీస్‌కు కూడా ఇంగ్లిస్ సారథిగా ఎంపికయ్యాడని బుధవారం ఆసీస్ బోర్డు వెల్లడించింది.

కెప్టెన్ లేకుండానే టీ20 స్క్వాడ్‌ను ప్రకటించిన ఆస్ట్రేలియా బోర్డు ఇంగ్లిస్‌కే పగ్గాలు అప్పగించింది. రెగ్యులర్ సారథి మిచెల్ మార్ష్, ఓపెనర్ ట్రావిస్ హెడ్‌లు అందుబాటులో లేకపోవడంతో ఆసీస్ సెలెక్టర్లు టీ20 స్పెషలిస్ట్ అయిన ఇంగ్లిస్‌ను నాయకుడిగా ఎంపిక చేశారు. ఆస్ట్రేలియా వన్డే, టీ20 స్క్వాడ్‌లో ఇంగ్లిస్ అంతర్భాగం. మైదానం లోపలా, బయటా అతడికి మంచి మర్యాద ఉంది. గతంలో ఆస్ట్రేలియా ఏ జట్టుకు ఇంగ్లిస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అతడు జట్టులో సానుకూల వాతావరణం తేగలడు. అంతేకాదు సీనియర్లు మాట్ షార్ట్, ఆడం జంపా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టోయినిస్‌ల నుంచి అతడికి పూర్తి సహకారం లభిస్తోంది' అని చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ ఓ ప్రకటనలో తెలిపాడు.

# మూల్యం చెల్లించుకుంటున్న స్టార్ ఆటగాళ్ళు

**యశస్వీ, పంత్ ముందుకు.. 8 స్థానాలు కోల్పోయిన కోహ్లీ**

స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో వైఫల్యానికి భారత స్టార్ ఆటగాళ్లు మూల్యం చెల్లించుకున్నారు. మూడు టెస్టుల సిరీస్‌లో ఒకే ఒక అర్ధ శతకంతో నిరాశపరిచిన కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ సారథి విరాట్ కోహ్లీలు ర్యాంకింగ్స్ వెనకబడ్డారు. ఐసీసీ బుధవారం ప్రకటించిన పురుషుల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో విరాట్ ఏకంగా 8 స్థానాలు కోల్పోయాడు. ఒకప్పుడు నంబర్ 1 ర్యాంకలో నిలిచిన రన్ మెషిన్ ఇప్పుడు 22వ ర్యాంకులో ఉన్నాడు. ఇక హిట్‌మ్యాన్ సైతం పలు స్థానాలు దిగజారి 26వ స్థానంలో నిలిచాడు. సొంతగడ్డపై ముగిసిన టెస్టు సిరిస్‌లో కివీస్ బౌలర్లను ఉతికేసిన ఓపెనర్ యశస్వీ జైస్వాల్, వికెట్ కీపర్ రిషభ్ పంత్ మాత్రం తన ర్యాంకు మెరుగుపరుచుకున్నారు.

విధ్వంసక ఆటగాడైన యశస్వీ 804 పాయింట్లతో 4వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. వాంఖడేలో న్యూజిలాండ్ బౌలర్లను ఎదిరిస్తూ సూపర్ ఫిఫ్టీ బాదిన పంత్ 750 పాయింట్లతో ఆరో ర్యాంక్ సాధించాడు. టీమిండియా నుంచి యశస్వీ, పంత్ ఇద్దరే టాప్ -10లో చోటు దక్కించుకున్నారు.

ట్రిపుల్ సెంచరీతో మూడు కు ఐసీసీ ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ మాజీ సారథి జో రూట్ 903 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. కేన్ విలియమ్సన్ 804 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా.. పాకిస్థాన్‌పై ట్రిపుల్ సెంచరీతో రికార్డులు బద్ధలు కొట్టిన ఇంగ్లీష్ జట్టు చిచ్చరపిడుగు హ్యారీ బ్రూక్ 3వ ర్యాంక్ కొల్లగొట్టాడు. భారత పర్యటనలో విశేషంగా రాణించి న న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ డారిల్ మిచెల్ 7 స్థానం సాధించ గా.. స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌లో శతకాలతో చెలరేగిన పాకిస్థాన్ స్టార్ సాద్ షకీల్ 9వ ర్యాంక్ కైవసం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా ఆటగాళ్లలో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 8 వ ర్యాంక్, మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లబూషేన్ 10వ ర్యాంక్ సొంతం చేసుకున్నారు.

# వేలంలో స్టార్ క్రికెటర్లు..

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. గత సీజన్‌లో కెప్టెన్లుగా ఉన్న రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ సహా పలువురు స్టార్ ఆటగాళ్లు ఈసారి వేలంలోకి రావడమే అందుకు కారణం. దాంతో, ఈసారి అత్యధిక ధర పలికేది ఎవరు? ఎవరెవరు ఏ కనీస ధరకు పేర్లు నమోదు చేసుకున్నారు? అనేది తెలుసుకునేందుకు అభిమానులు ఆసక్తిగా చూపుతున్నారు. అయితే.. ఐపీఎల్ నిర్వాహకులు అధికారికంగా జాబితా విడుదల చేయలేదు. కానీ, ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో వెబ్‌సైట్ ఐపీఎల్ వేలంలో పేర్లు నమోదు చేసుకున్న వారి వివరాలను వెల్లడించింది.

మూడేండ్లకు ఓసారి జరిగే మెగా వేలం ప్రతి ఫ్రాంచైజీకి స్క్వాడ్‌ను పూర్తిగా మార్చుకునే అవకాశాన్ని ఇస్తుంది. అందుకని వేలంలో ప్రతిభావంతులను, అనుభవజ్ఞులను కొనేందుకు 10 జట్ల యజమానులు సిద్ధమవుతున్నారు. నవంబర్ 24, 25వ తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో వేలం జరుగనుంది. ఈసారి 1,574 మంది క్రికెటర్లు పేర్లు నమోదు చేసుకున్నారు. ఆనవాయితీ ప్రకారం మొదట అత్యధిక ధర అయిన రూ. 2 కోట్ల నుంచి వేలం మొదలు పెడుతారు. కాబట్టి ఈ బేస్ ప్రైజ్‌లో ఎవరెవరు ఉన్నారో చూద్దాం.

అందరూ ఊహించినట్టుగానే పంత్, రాహుల్, అయ్యర్‌లు రూ.2 కోట్ల కనీస ధరకు తమ పేర్లు రిజిస్టర్ చేసుకున్నారు. వీళ్లతో పాటు భారత పేసర్ మహ్మద్ షమీ, స్పిన్నర్లు అశ్విన్, యజ్వేంద్ర చాహల్‌లు సైతం ఇదే ధరకు వేలానికి రానున్నారు. విదేశీ క్రికెటర్ల విషయానికొస్తే.. 17వ సీజన్ మినీ వేలంలో రూ.24.75 కోట్లతో చరిత్ర సృష్టించిన మిచెల్ స్టార్క్ కూడా రూ.2 కోట్ల కనీస ధరకు వేలంలో పాల్గొంటున్నాడు. ఇంగ్లండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ సైతం ఇదే కనీస ధరకు వేలానికి వస్తున్నాడు.

కనీస ధర రూ. 2 కోట్లు : రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, అశ్విన్, చాహల్, మిచెల్ స్టార్క్, జోఫ్రా ఆర్చర్, ఇషాన్ కిషన్, వెంకటేశ్ అయ్యర్, దేవ్‌దత్ పడిక్కల్, ఖలీల్ అహ్మద్, దీపక్ చాహర్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిధ్ కృష్ణ, టి.నటరాజన్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, సిరాజ్, ఉమేశ్ యాదవ్.

# చరవాణిలో డాక్టర్.. రోగి ప్రాణాలకు లేదు గ్యారంటీ

- ఫోన్ ఒక చేత... వైద్యం ఇంకో చేతుతో
- మర్పల్లి మండల ప్రభుత్వ వైద్యుడి నిర్వాకం

**మర్పల్లి నవంబర్ 06 (జనంసాక్షి) :**

ఆపదలో వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు చేదు అనుభవం ఎదురవుతుంది. దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు వైద్యం అందించాల్సిన ఓ వైద్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రోగుల సహనాన్ని పరీక్షిస్తున్నారు. పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులలో కనీస నాణ్యమైన వైద్యం అందుతుందేమోనని వస్తూ ఉంటే... వైద్యుల నిర్లక్ష్యం కారణంగా వారు పెట్టుకున్న ఆశలన్నీ వమ్ముపుతున్నాయి. మర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ బుధవారం రాత్రి సమయంలో వచ్చిన పేషెంట్లను పక్కన పెట్టుకొని ఫోన్‌లో ఏవో తన పిచపాటి కబుర్లు చెప్పుకుంటూ నిమగ్నమైన సదరు వైద్యుడు రోగి సహనాన్ని పరిక్షిస్తూ ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుంటూ గాల్లో దీపంలా వైద్యం చేస్తున్న సంఘటన మర్పల్లి మండలంలో జరిగింది. పేద ప్రజలు ఏమనరనే పొగరుతో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ప్రభుత్వ వైద్య ఉన్నతాధికారులు స్పందించి రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి వీడి ఇకనైన వచ్చిన వారికి సరైన వైద్యం చేయాలని ఆసుపత్రికి వస్తున్న రోగులు కోరుతున్నారు.

# కంసన్ హైజెన్ కేర్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్

- భారీగా ఎగిసి పడుతున్న మంటలు. నేల మట్టమైన పరిశ్రమ
- మంటలను అదుపు చేసేందుకు శ్రమిస్తున్న ఫైర్ అధికారులు
- ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదంటున్న స్థానికులు!

**నందిగామ, నవంబర్ 6, జనంసాక్షి :**

కంసన్ హైజెన్ కేర్ పరిశ్రమలో షార్ట్ సర్క్యూట్ చోటు చేసుకోవడంతో భారీ అగ్నిప్రమాదం జరిగింది. బుధవారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలోని కంసన్ హైజెనిక్ పరిశ్రమలో అర్ధరాత్రి ఒకసారిగా మంటలు చెలరేగాయి. ఎగిసిపడుతున్న మంటలను చూసి చేస్తున్న కార్మికులు పరుగులు తీశారు. పరిశ్రమలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక షెడ్డులో భారీ మంటలు ఎగిసిపడుతూ అందరూ చూస్తుండగానే క్షణాల్లో పూర్తిగా నేల మట్టం అయిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలపడంతో కార్మిక వర్గాలు, పరిశ్రమ యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమై ఉంటుందని భావిస్తున్నారు. సమాచారం అందుకున్న షాద్ నగర్ ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించారు. ఐదు ఫైర్ ఇంజన్‌లతో మంటలను అదుపు చేసే తి ప్రయత్నం చేసినా మంటలు ఎంతోసేపటికి అదుపులోకి రాలేదు. దాంతో పరిశ్రమ పూర్తిగా అగ్నికి ఆహతి అయ్యింది. పరిశ్రమ యాజమాన్యం తెలిపిన వివరాల ప్రకారం సుమారు 30 నుండి 35 కోట్ల వరకు భారీ ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ ఇంత పెద్ద భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నప్పటికీ ప్రాణ నష్టం జరగకపోవడం సంతోషకర విషయం అని యజమాన్యం పేర్కొన్నారు. ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారని వివరించారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**బషీరాబాద్,నవంబర్ 06 (జనం సాక్షి) :**

బషీరాబాద్ మండల పరిధిలో బుదవారం రోజున మధ్యాహ్న సమయంలో ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్న పోలీసులు పూర్తి వివరాల్లోకి వెళితే ఏ.ఎస్.ఐ జీ.నారాయణ తెలిపిన వివరాల ప్రకారం దామర్ చేడ్ గ్రామానికి చెందిన కొనింటి మోహన్ కుమార్ తండ్రి మొగులప్ప అను వ్యక్తి నవాంధ్గి గ్రామ శివారులోనీ కాగ్న నది నుండి ట్రాక్టర్ నెంబర్ టిఎస్ 34 ఏ 3133 గల ట్రాక్టర్ తో ఎలాంటి అనుమతులు లేకుండా పట్టా పగలు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని విచారించగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు చూపించకపోవడంతో కేసు నమోదు చేశామని ఏఎస్ఐ జీ.నారాయణ తెలిపారు.

# బలహీనవర్గాల సంక్షేమానికే ఇంటింటి కుటుంబ సర్వే

- చరిత్రలో నిలిచిపోయేదే సమగ్ర కుటుంబ సర్వే
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై ఎలాంటి అపోహలు వద్దు
- సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
- రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (జనంసాక్షి):**

బలహీనవర్గాల వారికి మేలు జరిగేందుకు ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టినదని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణంలో రాష్ట్ర ఐటీ శాఖ, పరిశ్రమల శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య,జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఏలుగంటి మధుసూదన్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకునే విధంగా ఒక ఆలోచన దృక్పథంతో ప్రణాళికలు సిద్ధం చేసుకుని సర్వేను ప్రారంభించిందని అన్నారు. ఈ సర్వే పై ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని, ఎవరి రేషన్ కార్డులు తీయరని, ఇంకా వారి స్థితిగతుల వివరాలు సేకరించి అన్ని విధాల సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ మినహా 5344 మంది ఎన్యూమినేటర్లను నియమించడం జరిగిందని, ఒక్కో ఎన్యూమినేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబాన్ని సామాజిక, ఆర్థికంగా మెరుగుపరచడమే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అందరు ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని మంత్రి కోరారు.ఈ సమావేశమునకు అధ్యక్షత వహించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైందని అన్నారు. ఒక్కో ఎన్యూమినేటర్ కి 150 గృహాలను కేటాయించామన్నారు. రానున్న మూడు రోజులు ఇంటి గుర్తింపు కార్యక్రమం చేపడతామని, గుర్తింపు చేసిన గృహాలకు స్టిక్కర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. సర్వేలో భాగంగా ప్రజలు ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయాలని, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ అవకాశాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దీనిలో భాగంగా ప్రతి ఎమ్యునరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎంతమంది ఉంటారు,వారి యొక్క ఆదాయ వివరాలు,ఎవరైనా విదేశాలలో ఉన్నారా, ప్రజా ప్రతినిధులుగా ఎవరైనా ఉన్నారా, వారి యొక్క ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు వివరాలు వంటి 75 ప్రశ్నలకు వివరాలు సేకరిస్తున్నారన్నారు. ప్రజలు అందరూ ఇంటింటి సర్వేలో పాల్గొనాలని సూచించారు. సర్వేలో భాగంగా ఫారం నింపే సమయంలో ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ వంటి పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా ఇంటిని సందర్శించి నట్లుగా స్టిక్కర్ ను అతికించాలని తెలిపారు. అనంతరం మంత్రి ఇండ్లకు జాబితాను సేకరించి సమాచారం సేకరించినట్లు స్టిక్కర్లను అతికించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, సీపీఓ సౌమ్య, డీపీఓ సురేష్ మోహన్, ఆర్డీవో చంద్రకల, డీపీఆర్ఓ వెంకటేశ్వరరావు, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్లు చంద్రమౌళి, శ్రీనాథ్, వాణి, ప్రకాష్ గుప్తా, రాములు, ఎంపీడీవో వెంకయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేందర్, డివిజన్ అండ్ జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**వివరాలు వెల్లడించిన సిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై రావుఫ్**

**బొంరాస్ పేట, నవంబర్ 6(జనం సాక్షి) :** తన ప్రియురాలని వేదిస్తున్నాడని తోటి హెల్పర్ ను హత్యాచేసిన ఘటన వికారాబాద్ జిల్లా బొంరాస్ పేట్ మండలంలో చోటు చేసుకుంది. స్థానిక సిఐ శ్రీధర్ రెడ్డి తెల్పిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అనూప్ శుక్ల డ్రైవర్ గా మరియు అమన్ యాదవ్ ను (హెల్పర్ )గా పెట్టుకొని తానే నెలకు రూ. 5000 చెల్లించనున్నట్లు పనిచేస్తామని చేవెళ్ల పార్కింగ్ ఆఫీస్ కు అక్టోబర్ 10 నాడు వచ్చి ఒప్పందం ప్రకారం డ్యూటీలో చేరారు.

కాగా గత నెల 31న అమన్ యాదవ్ తనకు డబ్బులు ఇస్తే స్వగ్రామానికి వెళ్ళిపోతానని అనూప్ శుక్లపై ఒత్తిడి తెచ్చాడు. దీంతో ఇద్దరి మధ్య ఫ్యాక్టరీ పార్కింగ్‌లో గొడవ జరగడంతో అక్కడ ఉన్న గుమస్తాతో పాటు మరికొందరు విడిపించారు. అదే రోజు ఇద్దరూ లోడ్ నింపుకొని అక్కడి నుండి షాద్ నగర్ బయలుదేరారు. ఇదిలా ఉండగా అనూప్ శుక్లాకు స్వరాష్ట్రంలోనే పూనం అనే ఓ ప్రియురాలు ఉన్నందున తను రోజు ఫోన్లో మాట్లాడేవాడు. హెల్పర్‌గా పని చేసే అమన్ యాదవ్ చాకచక్యంగా అనూప్ శుక్ల ఫోన్ నుండి ఆమె ఫోన్ నెంబర్‌ను తీసుకొని రోజు వేధించేవాడు. ఈ క్రమంలో పూనమ్ తన ప్రియుడు అనూప్ శుక్లాకు హెల్పర్ అమన్ యాదవ్ వేధిస్తున్నాడని తెలియజేయడంతో, ఇదే అదునుగా భావించిన అనూప్ శుక్ల ఎలాగైనా మట్టుబెట్టాలని భావించి, లారీలో పడుకున్న అమన్ యాదవ్ నెత్తిపై రాడ్డుతో మోదాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన అమన్ యాదవ్‌ను బొంరాస్ పెట్ మండలం తుంకిమెట్ల శివారులో గల కల్వర్టు వద్దకు రాగానే కిందికి దింపి అదే రాడ్డుతో తలపై మోది చంపి వేశాడు. చనిపోయాడని నిర్ధారించుకున్న నిందితుడు కల్వర్టు పక్కన పడవేసి వెళ్లిపోయాడు.ఈనెల 2,వ తేదీన కల్వర్టు ప్రక్కన గుర్తుతెలియని శవాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితుడు శుక్ల షాద్ నగర్ లో లోడ్ దింపి తిరిగి చెట్టినాడు ఫ్యాక్టరీ కి వెళ్లి లారీని పెట్టి అక్కడి నుండి పరారయ్యాడు.కాగా నేడు తన స్వరాష్ట్రానికి వెళ్లడానికి వికారాబాద్ జిల్లా తాండూర్ రైల్వే స్టేషన్ లో ఉండగా పోలీసులు పట్టుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. దీంతో అనూప్ శుక్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
07 నవంబర్ 2024

# సిర్పూర్ పేపర్ మిల్లు నుండి విచ్చలవిడిగా కాలుష్య ఉద్గారాలు

- కలుషితం అవుతున్న గాలి, పెద్దవాగు నీరు
- కంటి, శ్వాసకోశ వ్యాధులతో ప్రజల ఇబ్బందులు
- కలుషిత పెద్దవాగు నీరు తాగి రోగాల బారిన మూగజీవాలు

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) : పరిశ్రమల స్థాపనతో ఆ ప్రాంత ప్రజానీకానికి మేలు కలుగుతుంది. స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనతో పాటు, స్థానికంగా సంక్షేమ కార్యక్రమాలు జరుగుతాయి. కానీ ఇవేమీ పట్టించుకోకుండా స్థానిక సిర్పూర్ పేపర్ మిల్లు ( జెకె పేపర్ మిల్లు) యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. శతాబ్ద కాలం పైన చరిత్ర కలిగి ఉన్న సిర్పూర్ పేపర్ మిల్లు ఇప్పుడు స్థానికంగా ప్రజలకు మేలు చేసే దానికంటే నష్టమే ఎక్కువగా చేస్తుందని మెజారిటీ ప్రజల భావన. 2014 లో నష్టాల పేరిట పేపర్ మిల్లును అప్పటి బిర్లా యాజమాన్యం మూసివేసింది. 4 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత అప్పటి ప్రభుత్వం( టిఆర్ఎస్) లోని పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చొరవతో పేపర్ మిల్లు తిరిగి 2018 మార్చి నెలలో పునః ప్రారంభమైంది. ఈ సందర్భంగా పేపర్ మిల్లు నిర్వహణ ను అప్పటి ప్రభుత్వం జెకె పేపర్ మిల్లు యాజమాన్యానికి అప్పగించింది. కానీ అనంతరం పేపర్ మిల్లులో యాజమాన్యం స్థానికులకు ఉద్యోగాలు అంతంత మాత్రమే కల్పించి , స్థానికతరులకు పెద్దపీట వేసిందని పలు సందర్భాల్లో కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు విమర్శలు గుప్పించారు. అయినప్పటికీ పేపర్ మిల్లు యాజమాన్యం విధానాల్లో మార్పు కనబడలేదు.

దీనికి తోడు ప్రజల ఆరోగ్యంతో సంబంధం లేకుండా విచ్చలవిడిగా రసాయన, దుమ్ము ధూళి కాలుష్య ఉద్గారాలను విడుదల చేసి ఈ ప్రాంత ప్రజానికం ఆరోగ్యం కు నష్టం కలిగిస్తుంది. గత శాసనసభ ఎన్నికల అనంతరం గత ఏప్రిల్ 14న తొలిసారిగా సిర్పూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు సిర్పూర్ పేపర్ మిల్లు కాలుష్యం పై హైదరాబాదులో కార్మిక శాఖ కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్యను కలిసి వినతి పత్రం అందజేశారు. పేపర్ మిల్లు కాలుష్య ఉద్గారాల వల్ల ఈ ప్రాంతంలో ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పేపర్ మిల్లు నుండి రసాయన ఉద్గారాల వల్ల పెద్దవాగు జలాలు కలుషితం అవుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబుకు కార్మిక శాఖ కమిషనర్ కాలుష్య ఉద్గారాల నివారణపై హామీ ఇచ్చారు. కానీ పేపర్ మిల్లు యాజమాన్యం విచ్చలవిడిగా రసాయన, బొగ్గు, కాస్టిక్ ఇతరత్రా దుమ్ము దులిపదార్థాలను గాలిలోకి, పెద్దవాగు జలాల్లోకి వదిలి ఈ ప్రాంతంలో ప్రజల ఆరోగ్యం, పశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. దీంతో కాగజ్ నగర్ పట్టణ ప్రజల తో పాటు సిర్పూర్ నియోజకవర్గం లోని ప్రజలు శ్వాసకోశ, కంటి సమస్యలతో రోగాల బారిన పడుతున్నారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత కార్మిక శాఖ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టి, ఈ ప్రాంతంలో కాలుష్యాన్ని నివారించి, స్థానికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రాజకీయ ప్రవేశం కోసం డీఎస్పీ ఉద్యోగానికి రాజీనామా

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి మధనం గంగాధర్

ఆదిలాబాద్ నవంబర్ 06(జనంసాక్షి) : ఆదిలాబాద్ ఇచ్చోడ రాజకీయాల్లోకి మరో పోలీస్ బాస్ ఢీఎస్పి ఉద్యోగం స్వచ్ఛందంగా వదిలి రాజకీయ ప్రవేశం చేస్తున్నట్లు బుధవారం ఆదిలాబాద్ లో పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. మధనం గంగాధర్ నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ కు చెందిన గంగాధర్ సైబరాబాద్ పరిధిలో ఢీఎస్పీగా పనిచేశానని సోమవారం తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశానని వారు తెలిపారు. స్వచ్ఛంద పదవి విరమణ పోంది రాజకీయాల్లోకి అడుగుపెడుతన్నట్లు ప్రకటించారు రానున్న శాసన మండలి ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు బేడ బుడగజంగం జాతికి చెందిన తాను కష్టపడి ప్రభుత్వ విద్యనబ్యాసించనని మొదటి ప్రయత్నంలోనే 1998 బ్యాచ్ లో ఎస్సైగా ఉద్యోగం పొందినట్లు తెలిపారు ఇప్పటి వరకు శాఖపరంగా ఎలాంటి మేమే తీసుకోకుండా తాను అందించిన సేవలు రాష్ట్రస్థాయిలో కఠిన సేవ పతకం ఉత్తమ సేవ పతకం ముఖ్యమంత్రి సర్వోన్నత పతకంతో పాటు సుమారు 200 రివార్డులు పొందినట్లు వివరించారు ప్రజలతో మరింత మమేకం కావాలని తోటి సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించేదుకు రాజకీయం లోకి అడుగు పెడుతున్నట్లు పేర్కొన్నారు బుధవారం ఆదిలాబాద్ జిల్లా కు చేరుకున్న మధనం గంగాధర్ కు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు ప్రజలు అనంతరం జిల్లా స్థానిక ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ ఇచ్చారు హృదయాన్ని కదిలించే డీఎస్పీ మధనం గంగాధర్ బిక్షాటన చేసే కుటుంబంలో పుట్టి డీఎస్పీ వరకు వచ్చారు సమాజ మార్పు కోసమే రాజకీయంలోకి ఇంత చేసిన అంత బాగానే ఉంది కానీ ఎదో మూలాన అసంతృప్తి తన ఉద్యోగం బాగానే ఉంది కానీ సమాజం మీద పెట్టుకున్న కలలే కేవలం కలలుగానే మిగిలి పోతున్నాయానే నిరాశ సమాజ మార్పు కోసం పరితపించె తన కలలను నిజం చెయ్యాలంటే కలలు కనడం కంటే ప్రత్యేక్ష ప్రయత్నమే భావించి తన ఉద్యగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చానని అధికారిక ప్రకటన చేశారు మధనం గంగాధర్ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి సమాజ మార్పు కోసం ప్రయత్నం చేస్తానని తెలియజేశారు ఆదిలాబాద్ జిల్లా లో ఘన స్వాగతం పలికారు ప్రజలు ఈ కార్యక్రమంలో పసుపుల రాజు కడమంచి నగేష్ పసుపుల స్వామి పసుపుల రాజేష్ తదితరులు ఉన్నారు

## ఎమ్మెల్యే ఎదుట కార్యకర్తల వాగ్వివాదం

- అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వివేక్

మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 6 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని ఇందారం గ్రామపంచాయతిలో పలు అభివృద్ధి పనులకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇందారం గ్రామంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఫయాజ్ ఒంటెద్దు పోకడ మూలంగా పార్టీ నష్టం జరుగుతుందని ఏ కార్యక్రమం కూడా కార్యకర్తలకు చెప్పడం లేదని కొంతమంది కార్యకర్తలు ఎమ్మెల్యేకు తెలిపారు. బుధవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న విషయాన్ని కూడా తెలపలేదని ఎమ్మెల్యేకు కొంతమంది కార్యకర్తలు చెప్పుకొచ్చారు. . ఫయాజ్ కు వ్యతిరేకంగా ఎమ్మెల్యే కు చెప్పడంతో ఎమ్మెల్యే ముందే ఆ కార్యకర్తలతో ఫయాజ్ వాగ్వివాదానికి దిగారు. ఈ నేపథ్యంలో ఇందారం లో ఫయాజ్ కు వ్యతిరేకంగా కొందరు కార్యకర్తలు ,అనుకూలంగా కొందరు కార్యకర్తలు, రెండు వర్గాలు వీడి ఎమ్మెల్యే ముందు వాగ్వివాదానికి దిగడంతో అక్కడే ఉన్న పోలీసులు ఇరు వర్గాలను సముదాయించి అక్కడి నుండి పంపించడంతో సమస్య సద్దుమణిగింది. కార్యకర్తల వ్యవహార తీరు పై ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేశారు.

## సోయా పంటను కొనుగోలు చేయండి

- ఆందోళనకు దిగిన రైతులు

ఆదిలాబాద్, నవంబర్6 (జనంసాక్షి) : సోయా పంటను కొనుగోలు చేయాలని రైతులు ధర్నా నిర్వహించారు. బేల సబ్ మార్కెట్ యార్డుకు రైతులు సోయాను తీసుకురాగా.. అధికారులు కొనుగోళ్లను నిరాకరించడంతో ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని అంతర్రాష్ట్ర రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వారం రోజులుగా మార్క్ఫెడ్ అధికారులు కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. బుధవారం కొనుగోళ్లను ప్రారంభించగా తేమ పేరిట మళ్లీ కొనుగోళ్లను నిలిపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు అండగా ఉండాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. ఎలాంటి తేమ శాతం లెక్కించకుండా బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రఘునాథ్‌రావ్, ఎస్సై రాధిక రైతుల సమస్యలను తెలుసుకుని సంబంధిత మార్కెట్ అధికారులు పిలిపించి వారి సమస్యలు పరిష్కరించారు. దీంతో రైతులు ధర్నాను విరమించగా.. మార్కెట్ యార్డులో సోయా కొనుగోళ్లు యథావిధిగా కొనసాగాయి. ఈ ధర్నాలో రైతులు ఆడె శంకర్, సతీష్ పవార్, ప్రమోద్ రెడ్డి, జక్కుల మధుకర్, గుమ్ముల దశరథ్, వినోద్ పాల్గొన్నారు.

## వివక్ష నిర్మూలనకే కులగణన

- మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, నవంబర్ 6 (జనంసాక్షి) : రాష్ట్రంలో కుల వివక్షను పోగొట్టడానికే కుల గణన సర్వే చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తెలిపారు. సర్వే ద్వారా నష్టపోయిన కులాలలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఆయా వర్గాలను ఆదుకునేందుకు పనికి వస్తుందని అన్నారు. కొంతకాలంగా కొన్ని కులాలు తీవ్ర వివక్షకు గురవుతున్నాయని చెప్పారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన 'మంత్రులతో ప్రజల ముఖాముఖి' కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. ఈ సర్వేతో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండి.. కుల పత్రంతో ఆయన ఇంటికి వెళ్తే చెబుతారని ఎద్దేవా చేశారు. భాజపా కొన్ని వర్గాలకే న్యాయం చేస్తుందని మంత్రి మండిపడ్డారు.

## కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధికి నిధులు

- రూ. 25 కోట్లతో అమృత్ పథకంలో కోటగుళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు
- సరస్సు కట్టను సుందరంగా తీర్చిదిద్దుతాం
- త్వరలో గణపురంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం,నవంబర్ 06( జనం సాక్షి): గణపేశ్వరాలయం కోటగుళ్లు గణపసముద్రం సరస్సు కట్టను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 72 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని,ఎన్ని ఇబ్బందులు ఉన్నా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిరాటంకంగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు 6 గ్యారంటీలు అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని అందులో భాగంగా గణపురం కోటగుళ్లు గణపసముద్రం సరస్సు కట్టను సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే కోట్ల రూపాయల నిధులు కేటాయించామని కోటగుళ్ల అభివృద్ధికి అమృత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వానికి 25 కోట్లతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. సరస్సు కట్టపై ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం నుండి సిసి రోడ్డు నిర్మాణానికి అనుమతులు తేవడం జరిగిందన్నారు. కట్టపై హనుమాన్ దేవాలయాన్ని రెండు కోట్లతో అభివృద్ధి చేస్తామన్నారు. అదేవిధంగా గణపురం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్ పనులు త్వరలో ప్రారంభిస్తామని గణపురం నుండి ధర్మారావుపేట వైపు డబుల్ సిసి రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మధుర కవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో ఎల్ భాస్కర్,మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, చెల్పూర్ మాజీ సర్పంచ్ కొత్త పద్మ వెంకన్న, పొనగంటి మలహలరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, కట్కూరి శ్రీనివాస్ వోరుగంటి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పోశాల మహేష్, రాజపురోహితు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి చెరువు పూడికతీయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ బ్యూరో , నవంబర్ 06 (జనం సాక్షి) : భద్రకాళి చెరువు పూడికతీత పనులకు అధికారులు సమన్వయంతో అన్ని చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధిలో వివిధ అభివృద్ధి, వాటి పురోగతికి సంబంధించిన అంశాలపై రెవెన్యూ, సాగునీటిపారుదల, కుడా, మున్సిపల్, జిల్లా పంచాయతీ, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు లో పూడిక తీత పనులను చేపట్టేందుకు అధికారులు సమన్వయంతో అన్నీ చర్యలు తీసుకోవా లని అన్నారు. చెరువులో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసిన అనం తరం పూడికతీత పనులు చేపట్టాలన్నారు. చెరువు నీరు బయటకు తీసేటప్పుడు నగరం నుండి వెళ్తున్న మురుగునీటి కాల్వలలో చెత్తచెదారం, ఇతరత్రా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో కల్వర్టు లు ఉన్నచోట్లా ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని తొలగిస్తే ఎక్కడ ఆగకుండా నీరు సాఫీగా వెళ్తుందన్నారు. నగరంలో 382 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న భద్రకాళి చెరు వులో పూడికతీత చేయకపోవడం వల్ల నీటి సామర్థ్యం తగ్గిందని, వర్షాకాలంలో బొంది వాగు వరద నీరు భద్రకాళి చెరు వులో నిలవ ఉండడంతోపాటుగా భూగర్భ జలాలు పెరిగే విధంగా వెంటనే భద్రకాళి చెరువును పూడిక తీయవల సిందిగా నిర్ణయించ మేరకు నీటిపారుదల శాఖ అధికారులు చెరువులో ఉన్న నీటిని తొలగించుటకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవా లన్నారు. కాపువాడ వద్ద నుండి ప్రతిరోజు 500 క్యూసెక్కుల నీటిని వదిలే విధంగా చర్యలు తీసుకుంటూ కాపువాడ నుండి నాగారం వరకు నాలాల వెంబడి ఉన్న గృహాలకు ఎలాంటి హాని కలుగకుండా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని, బల్దియా, పంచాయతీ శాఖల ఆధ్వర్యం లో అధికారుల ద్వారా బృందాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా ఆదేశించారు. స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ వరంగల్ నగరం నుండి ఇన్ ఫ్లో ఉందని, హనుమకొండ నగరం నుండి అవుట్ ఫ్లో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో భద్ర కాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, డీపీవో లక్ష్మీ రమాకాంత్, పలువురు తహసీల్దార్లు, ఐబీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

- విద్యార్థులకు అస్వస్థత
- ఆస్పత్రికి తరలింపు

మంచిర్యాల ప్రతినిధి (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయికుంట సమీపంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయింది. విద్యార్థులు కిచిడి తిన్న వెంటనే వాంతులు విరోచనాలు చేసుకున్నారు. 13 మంది విద్యార్థులు అస్వస్థకు గురి కావడంతో వెంటనే వారిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు వారికి చికిత్స చేశారు. చికిత్స అనంతరం విద్యార్థులు కోరుకుంటున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అస్వస్థతకు గురైన విద్యార్థులను ఎలా జరిగిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు నాసిరకమైన ఆహారం అందించడం మూలంగానే విద్యార్థినిలు అస్వస్థకు గురయ్యారని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు.

## ఫ్యాక్టరీ నిర్మాణం ఆపే వరకు ప్రాణత్యాగానికైనా సిద్ధం

- మహమ్మారి నిర్మాణ అనుమతులను రద్దు చేయాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి

రాజోలి, నవంబర్ 06 (జనంసాక్షి) : ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణ అనుమతులను ప్రభుత్వం బేషరతుగా రద్దు చేయాలని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఇథనాల్ పరిశ్రమ నిర్మాణంలో గ్రామ రైతులతో కలిసి రామచంద్ర రెడ్డి, పార్టీ నాయకులతో ధర్నా చేపట్టారు. ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పరిశ్రమ నిర్మాణం ప్రభుత్వం వ్యవహరిస్తే బీజేపీ పార్టీ అధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విషవాయువుల వ్యర్థాలు తుంగభద్ర నదిలో కలిస్తే 12 గ్రామాల ప్రజలకు భవిష్యత్‌లో తాగునీరు కూడా పూర్తిగా కలుషితమయ్యే అవకాశం ఉందని, ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న కంపెనీ నిర్మాణాన్ని అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ధన్వాడ మాజీ సర్పంచ్ జయరాం రెడ్డి, చిన్న ధన్వాడ మాజీ సర్పంచ్ నారాయణ, బీజేపీ రాజోలి మండల అధ్యక్షులు సంజీవరెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉప అధ్యక్షులు రాజశేఖర్ శర్మ, అయిజ మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ, కంపాటి భగత్ రెడ్డి, భీమన్న, మహేష్, తిరుపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370